



19 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

శనివారం 27-12-2025 పేజీలు : 24


# బంగ్లాదేశ్ జైలులో విశాఖ మత్స్యకారులు...!

మూడు నెలలైనా వీరిని పట్టించుకోని ప్రభుత్వం



6వ పేజీలో

# పోటెత్తిన గంగమ్మ జాతర

⇨ 21 ఏళ్ల క్రితం సునామీ బీభత్సం..

విశాఖ ను కాపాడిన గంగమ్మ



2వ పేజీలో

# దొంగ డాక్టర్ అరెస్ట్..

2 లో

➤ కిడ్నీ మార్పిడి పేరుతో మోసగించిన నిందితుడు

➤ బాధితుల నుంచి లక్ష రూపాయల వసూలు



# యారాడ ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా

⇨ అదుపు తప్పడం తో ప్రమాదం ⇨ ఇద్దరు కి గాయాలు ⇨ 10 మందికి స్వల్ప గాయాలు ⇨ సంఘట స్థలాన్ని పరిశీలించిన న్యూ పోర్టు ట్రాఫిక్ పోలీసులు (వార్త 2వ పేజీలో )





# కమ్యూనిస్టు పార్టీ ఐక్యత కు 100 ఏళ్ళు..

• విశాఖ లో ఘనంగా సిపిఐ శత వార్షికోత్సవాలు • ప్రజా పోరాట చరిత్ర గల పార్టీ సిపిఐ • సిపిఐ జాతీయ సభ్యులు జెవి సత్యనారాయణ మూర్తి

2 లో



# బిగ్‌బాస్ 9 తెలుగు విజేత కళ్యాణ్ పడాల



3వ పేజీలో

# మాజీ సాఫ్ట్ వేర్ ఉద్యోగే గంజాయి డాన్

7వ పేజీలో

# పోటెత్తిన గంగమ్మ జాతర

- భక్తి శ్రద్ధలతో తీరంలో మహిళలు ప్రత్యేక పూజలు
- అంగరంగ వైభవంగాగంగమ్మ తల్లి జాతర నిర్వహణ

**పెద వాల్తేర్, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** నాటి సునామీ సృష్టించిన బీభత్సానికి నేటితో 21ఏళ్లు.ఈ సునామీ బీభత్సం కు రాష్ట్రంలో మొత్తం 105 మంది ప్రాణాలు కోల్పోయారు.కానీ విశాఖ తీరం మాత్రం ఎక్కడ చెక్కుచెదరలేదు. సహజసిద్ధంగా ఏర్పడిన డాల్ఫిన్ నోస్, సముద్రంలోకి చొచ్చుకొచ్చినట్లుండే కొండల కారణంగా విశాఖ నగరానికి నష్టం తప్పింది మత్స్యకారులు నమ్ముతారు.ఎక్కడా ప్రాణనష్టం కూడా జరగలేదు. దీనికి గంగమ్మ తల్లి దీవెనలే కారణమని విశాఖప మత్స్యకారులు అమేఘమైన నమ్మకం. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం డిసెంబరు 26వ తేదీన పెదజాలారిపేటలో గంగమ్మ తల్లి జాతరను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 26న రోజు పెద్దఎత్తున మత్స్యకారులు తీరం వద్దకు చేరుకుని అమ్మవారి ని దర్శించుకొని తీరానికి పెద్ద ఎత్తున మహిళలు పూజలు నిర్వహిస్తారు. గంగమ్మకు పూజలలో గంగ పుత్రులుసునామీ వచ్చి 21 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా విశాఖ పెద్దజాలరిపేట వద్ద సముద్ర తీరంలో మత్స్యకారులు గంగమ్మకు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సముద్రంలో



పాలు, పసుపు నీళ్లు పోసి గంగమ్మకు దండాలు పెట్టిన మొక్కులు చెల్లించుకుంటున్నారు. సునామీ వచ్చి పోయినప్పటి నుంచి సముద్ర తీరంలో పూజలు చేస్తున్నట్లు మహిళలు తెలిపారు. చేపల వేటకు వెళ్లిన వారికి ఎలాంటి ప్రమాదాలు జరగకూడదని మంచిగా వేట జరగాలని గంగమ్మకు పూజలు చేస్తామని తెలిపారు.శుక్రవారం పెద్ద జాలరిపేటలో గంగమ్మ జాతర ఒక కోలాహలంగా జరిగింది.

## యారాడ ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా

**గాజువాక, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** విశాఖ యారాడ ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా కొట్టింది.ఆటో ఉన్న పన్నెండు మంది వెస్ట్ బెంగాల్ పర్యాటకుల కు మందికి గాయాలయ్యాయి. మల్కాపురం నుండి ఓ ఆటోలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన 12 మంది ఓ ఆటోలో యారాడ బయలుదేరారు. ఈ క్రమంలో ఘాట్ రోడ్డులో నాలుగో మలుపు వద్దకు వచ్చేసరికి ఆటో అదుపు తప్పి రహదారి పక్కనే ఉన్న రక్షణ గోడను ఢీకొని అవతల వైపునకు బోల్తా పడింది.ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్,అందులో ఉన్న వెస్ట్ బెంగాల్ వైద్యుడు కి తీవ్ర



గాయాలయ్యాయి. మరో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి.స్థానికులు సహాయం తో 108 వాహనం ద్వారా.. వీరందరినీ చికిత్స నిమిత్తం ఐఎన్ఎస్ కల్యాణి ఆస్పత్రికి తరలించారు.దీని పై న్యూ పోర్టు ట్రాఫిక్ పోలీసులు జరిగిన ప్రమాదం పై దర్యాప్తు చేస్తున్నారు.

# దొంగ డాక్టర్ అరెస్ట్..

- మోసపోయినట్లు గ్రహించి బాధితులు పోలీసులకు ఫిర్యాదు
- ఎట్టకేలకు నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిసిపి మణికంఠ

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

కిడ్నీ మార్పిడి పేరుతో మోసానికి పాల్పడిన ఫేక్ డాక్టర్ ను విశాఖ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎన్నో మోసాలు చేస్తూ ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తూ పోలీసులను తప్పించుకు తిరుగుతున్న ఆ నిందితుడిని ఎట్టకేలకు పోలీసులు పట్టుకోవడం జరిగింది.ఈ ఏడాది ఫిబ్రవరిలో ఒక వ్యక్తి తన కుమారుడికి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ సంబంధించి దాతల కోసం ఇచ్చిన ప్రకటన చూసి ఆ దొంగ డాక్టర్ వారిని మోసగించి వారి నుంచి లక్ష రూపాయలు కాజేశాడు. అనంతరం బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అప్పటినుంచి పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్న నిందితుడిని ఎట్టకేలకు అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగింది.శుక్రవారం డిసిపి చందోలు మణికంఠ మీడియాతో మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించిన వివరాలు తెలియజేశారు.శ్రీకాకుళం జిల్లాకు చెందిన దూసి రామ్ జిఐదేళ్ల క్రితం తన కొడుకు పుట్టినప్పుడు అతనికి కిడ్నీ సమస్య ఉందని వైద్యులు చెప్పడంతో హైదరాబాద్ అలాగే విశాఖ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స చేస్తూ వస్తున్నారని పేర్కొన్నారు.గత ఏడాది బాబు పరిస్థితి విషమించడంతో తప్పకుండా బాబుకి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారని చెప్పారు.దీంతో బాబు తండ్రి తన కుమారుడు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం న్యూస్ పేపర్లో ప్రకటన ఇవ్వడం జరిగిందన్నారు.ఆ ప్రకటనలో తన భార్య ఫోన్ నెంబర్ కూడా ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఆ ప్రకటన చూసిన ఓ వ్యక్తి తన పేరు డాక్టర్ నరసింహగా పరిచయం చేసుకొని మీ వివరాలు తెలుసుకుని ప్రభుత్వం మిమ్మల్ని కాంటాక్ట్ చేయమని చెప్పిందని తెలియజేశారన్నారు. విశాఖ కేజీహెచ్ కు వస్తే బాబుకు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేస్తామని పేర్కొనడం జరిగింది. అది నమ్మిన బాబు తండ్రి విశాఖ కేజీహెచ్ కు రావడం జరిగింది.అతని ఓ వ్యక్తి కలిసి తన పేరు డాక్టర్ ప్రవీణ్ గా పరిచయం చేసుకున్నాడని చెప్పారు.బాబు రిపోర్టులు అన్ని పరిశీలించి



సాయంత్రం లోగా లక్ష రూపాయలు ఏర్పాటు చేసుకొని ఆపరేషన్ త్వరగా చేయాలని తెలియజేయడం జరిగింది అన్నారు.బాబు తండ్రి అలాగే సాయంత్రం లక్ష రూపాయలు వారికి ఇవ్వడం జరిగిందన్నారు.వాళ్ల నగదు తీసుకున్న తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత తాము మోసపోయినట్లు గ్రహించిన బాధితులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారన్నారు.కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారన్నారు.నిందితుల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారని తెలిపారు.ఫిబ్రవరిలో ఈ ఘటన జరిగిందని అప్పట్నుంచి నిందితుడు పోలీసులు నుంచి తప్పించుకుంటూ తిరుగుతున్నాడని పేర్కొన్నారు.అయితే ఎట్టకేలకు అతనిని విశాఖ పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు.

నిందితుడు విజయవాడ కరకట్ట ప్రాంతానికి చెందినఈమండి జ్యోతి శివశ్రీ గా గుర్తించినట్లు చెప్పారు.నిందితుడు పై పలు పోలీస్ స్టేషన్ లలో 33 కేసులు ఉన్నట్లు వెల్లడించారు.2004 నుండి బైక్ దొంగతనాలు, మొబైల్ దొంగతనాలు, కార్లు అమ్మడంలో మధ్యవర్తిత్వం వంటి పలు నేరాలు చేయడంలో నిందితుడు ఆరితేరాడని తెలిపారు.

# కమ్యూనిస్టు పార్టీ ఐక్యత కు 100 ఏళ్లు..

- దున్నేవాడికే భూమి అనే నినాదంతో లక్షల ఎకరాల భూమిని పేదవాడికి పంచిన పార్టీ సిపిఐ

**విశాఖ సిటీ, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** మన దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పుట్టి 100 సంవత్సరాలు నిండిన సందర్భంగా శుక్రవారం 100 ఎర్రజెండాలతో సరస్వతి పార్కు నుండి డాబా గార్డెన్, ఎల్ఐసి భవనం,ఆర్టిసి కాంప్లెక్స్ , ఆసిలుమెట్టు మీదగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రదర్శన నిర్వహించారు.అనంతరం నిర్వహించిన సభలో సిపిఐ జాతీయ సభ్యులు జెవి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఈ దేశంలో వందేళ్లు నిండిన పోరాట చరిత్ర గల రాజకీయ పార్టీ సిపిఐ తప్ప మరొకటి లేదని తెలిపారు. గడిచిన 100 సంవత్సరాలగా దేశంలో నూటికి 90 శాతం మంది ఉన్న శ్రామికులు, పేద ప్రజల, రైతులు తరఫున వారి హక్కులు కోసం నినదించి పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. మన దేశంలో జమీందారు వ్యవస్థకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి దున్నేవాడికే భూమి అని నినాదంతో పది లక్షల ఎకరాలు పేదవాడికి పంచిన పార్టీ సిపిఐ మాత్రమే నని తెలిపారు. దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసి దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని మొట్ట మొదటి నినదించిన పార్టీ సిపిఐ అని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు స్థాపనకు, ప్రాజెక్టులు నిర్మాణానికి, బ్యాంకుల జాతీయకరణకు అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు అనేక త్యాగాలు చేశారని జైల్లో సంవత్సరాల తరబడి ఉండి పేద ప్రజల తరుపున నిలబడ్డారని, నైజామ్ నవాభుకు రాజాకార్లకు వ్యతిరేకంగా వీర తెలంగాణా పోరాటం లో 4 వేల మంది నాయకులు, కార్యకర్తలు వీర మరణం పొంది విజయం సాదించారని తెలియజేశారు. దేశ స్వాతంత్ర పోరాటంలో ఏమాత్రం పాల్గొనని, గాంధీని చంపిన గాడ్సే వారసులు, మత చందసవాదులు నేడు పరిపాలన చేస్తున్నారని, దేశప్రజలు జాతిపితగా కొలుసుకొనే మహాత్మా గాంధీ పేరుతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి గాంధీని అవమానపర్చి ఆ పథకం రద్దుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. కమ్యూనిస్టులు ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపనకు పోరాటాలు చేస్తే నేటి పాలకులు ప్రైవేటీకరణ విధానాలను ప్రోత్సహిస్తూ కార్పొరేట్ సంస్థలకి కొమ్ముకాస్తున్నారన్నాను. సిపిఐ రానున్న కాలంలో శత వార్షికోత్సవాలు సందర్భంగా దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిస్కారం కోసం మరింత సమరశీల పోరాటాలు నిర్వహించి ప్రజల తరఫున నిలబడాలని కార్యకర్తలును కోరారు.ఈ ప్రదర్శన, బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని రాఘవేంద్రరావు, పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి ఎజే స్టాలిన్, రాష్ట్ర సమితి సభ్యులు ఎం పైడిరాజు, ఎ విమల, ఏ ఐ టి యు సి జాతీయ ఉపాధ్యక్షులు డి ఆదినారాయణ తదితరులు ప్రసంగించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె రహిమాన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ జిల్లా సహాయ




కార్యదర్సులు పి చంద్రశేఖర్ , కసిరెడ్డి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కె సత్యాంజనేయ, ఎం మన్మథరావు, ఆర్ శ్రీనివాసరావు, వై నాగభూషణం, ఎంఏ బేగం, కే వనజాక్షి, సి ఎన్ క్షేత్రపాల్ జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు జెడి నాయుడు, జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి సిహెచ్ కాసుబాబు పార్టీ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** అక్షయ పాత్ర ఫౌండేషన్ మరియు ఇనార్బిట్ కేర్స్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని శివాజీపాలెం పి.ఎస్. స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్లలతో కలిసి పండుగవేడుకల సందర్భంగా అక్షయ పాత్ర మిడ్-డే మీల్ పథకంలో భాగంగా పిల్లలకు భోజనాన్ని అందించారు. ఇది పాఠశాల విద్యార్థుల పోషణతో పాటు విద్యాభివృద్ధికి అక్షయ పాత్ర అందిస్తున్న నిరంతర సేవలను ప్రతిబింబించింది. అంతేకాకుండా ఇంద్రజాల ప్రదర్శన, సాంటా క్లాజ్‌తో సందడి, క్రిస్మస్ బహుమతుల పంపిణీ వంటి కార్యక్రమాలు విద్యార్థులకు గొప్ప అనుభూతులను కలిగించాయి. ఈ కార్యక్రమానికి ఇనార్బిట్ మాల్ విశాఖపట్నం తమ 'ఇనార్బిట్ కేర్స్' సామాజిక సేవా కార్యక్రమం ద్వారా మద్దతు అందించింది. కార్యక్రమంలో భాగంగా ఇనార్బిట్ బృంద సభ్యులు తమ పిల్లలతో కలిసి పాల్గొని సమయం గడిపారు. ప్రేమ, ఆనంద క్షణాలు పిల్లల్లో ఆత్మీయత, సంతోషాన్ని నింపాయి. 'ఇనార్బిట్ కేర్స్' మద్దతుతో నిర్వహించారని తెలిపారు...

# నాల్గవ స్టేట్ క్యాంప్ ర్యాలీని ప్రారంభించిన వాల్తైర్ డివిజన్ డీఆర్ఎం లలిత్ బోహ్రా




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** నాల్గవ స్టేట్ క్యాంప్ ర్యాలీని వాల్తైర్ డివిజన్ డీఆర్ఎం లలిత్ బోహ్రా ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో జ్యోత్స్నా బోహ్రా వున్నారు. డిసెంబర్ 26 నుండి 30, వరకు వాల్తైర్ డివిజన్ క్యాంపింగ్ సెంటర్ అయిన అరన్యలో ఈ కార్యక్రమం జరుగుతోంది. 300 మందికి పైగా స్కౌట్స్ గైడ్స్ క్యాడెట్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. క్యాంప్ ఫైర్, డ్రిల్ డిస్‌ప్లే పోటీలు, మెలోడ్రామా, స్టేట్ ఎక్స్‌పో, మార్చ్-పాస్ట్, గేట్-మేకింగ్, క్యాంప్ క్రాఫ్ట్, ఎక్స్‌పోజిషన్‌లు, కల్చరల్ ఎక్స్‌ట్రావగంజా క్విజ్‌లు వంటి కార్యక్రమాలు ఉంటాయి. డీఆర్ఎం శ్రీ లలిత్ బోహ్రా మాట్లాడుతూ, స్కౌటింగ్ టీమ్ స్పిరిట్, సమైక్యత, సమస్యల నిర్వహణ, సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేస్తుందని తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, అరణ్యను సందర్శించి శిబిరం ర్యాలీని వీక్షించాలని ఆయన కోరారు.

# వీర్ బాల్ దివస్ సందరరేగా బాలికలు ర్యాలీ




**ఆరిలోవ, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** వీర్ బాల్ దివస్- 2025 సందరరేగా, విశాఖ వాలీ స్కూల్ సమీపంలో వున్న ప్రభుత్వ చిల్డ్రన్ కమ్ స్పెషల్, అబ్జర్వేషన్ హెూమ్ లో వీర్ బాల్ దివస్ సందరరేగా పిల్లలు కాండిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణాధికారి హరిక ృష? వీర్ బాల్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి బాల వీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, పిల్లలలో దేశభక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపేలా ప్రసంగించారు. ప్రొటెక్షన్ ఆఫీసర్ దాసరి చంద్రశేఖర్ పిల్లల స్ఫూర్తి దాయకమైన విషయాలను చెప్పి బాలికలను ప్రోత్సహిస్తూ, వారి జీవితాల్లో లక్ష్య సాధనకు ప్రేరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఆఫీసర్ అనిజ కుమారి, కౌన్సిలర్ శకుంతల డీసీపీయూ సిబ్బంది లీలావతి, సాయికుమారి, చైల్డ్ లైన్ సిబ్బంది శారదా దేవి, అంబేద్కర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# బిగ్‌బాస్ 9 తెలుగు విజేత కళ్యాణ్ పడాల

- **బిగ్ బాస్ షో విజేత భోగాపురం..సుందర పేట కు చెందిన కళ్యాణ్**
- **హగ్స్ బాలల సంరక్షణ కేంద్రం లోని ఉన్న పిల్లల ఆశీర్వాదం తో గెలిచ..**




**భీమిలి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా, భోగాపురం మండలం, సుందరపేట వంటి మారుమూల గ్రామం లో పుట్టి, బిగ్‌బాస్ 9 తెలుగు షో విజేతగా నిలిచిన కళ్యాణ్ పడాల తన మాటను నిలబెట్టుకుని మంచి మనసును చాటుకున్నారు. బిగ్‌బాస్ షోకు వెళ్లే ముందు నుంచే వెంపాడ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న భరోసా లిటిల్ హగ్స్ బాలల సంరక్షణ కేంద్రంలోని పిల్లలతో కళ్యాణ్ పడాలకి మంచి అనుబంధం ఉంది. షోకు వెళ్లే ముందు బాలల సంరక్షణ కేంద్రానికి వచ్చి పిల్లల ఆశీర్వాదాలు తీసుకున్న ఆయన, "బిగ్‌బాస్ నుంచి తిరిగి వచ్చిన వెంటనే మళ్లీ మీ హెూమ్‌కు వస్తాను" అని మాట ఇచ్చారు. భగవంతుడి ఆశీస్సులతో బిగ్‌బాస్ 9 విజేతగా నిలిచిన కళ్యాణ్ పడాల, ఇచ్చిన మాట ప్రకారం బాలల సంరక్షణ కేంద్రానికి వచ్చి పిల్లలతో ఆనందంగా సమయం గడిపారు. ఈ సందరరేగా పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేసి, వారికోసం భోజన ఏర్పాట్లు చేసి ఎంతో సంతోషంగా గడిపారు. పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చూడటం ఎంతో ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ కేంద్ర సంరక్షకురాలు అక్కరమాని సంధ్య కళ్యాణ్ పడాలకు మొదటి నుంచి బలమైన మద్దతుగా నిలిచారు. బిగ్‌బాస్ షో సమయంలో అందరితో ఓటింగ్ వేయిస్తూ ఆయన విజయంలో కీలక పాత్ర పోషించారు. అలాగే బాలల సంరక్షణ కేంద్రంలో పిల్లలకు ఉచితంగా కోలాటం, న ృత్యం నేర్పిస్తున్న కోలాటం మాస్టర్ సాయి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళ్యాణ్ పడాలకు అభినందనలు తెలిపారు. ఈ సందరరేగా వెంపాడ చేస్తున్న సేవలను కళ్యాణ్ పడాల ప్రత్యేకంగా ప్రశంసించారు. "మీరు చేస్తున్న సేవలకు సలాం. మీరు చేస్తున్న సేవలు మాటల్లో చెప్పలేనివి" అని అన్నారు. ఇటీవల ప్రారంభించిన యూట్యూబ్ ఛానల్ వీఎస్ఆర్ వ్లాగ్స్ ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా మారిందని తెలిపారు. బాలల సంరక్షణ కేంద్ర నిర్వాహకులు అత్తాడ అవినాష్, పద్మ, సంధ్య, రాజీలను కళ్యాణ్ పడాల అభినందించారు.

# వైఎస్సార్ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పీఎంపాలెం పోలీసులు



**మధురవాడ, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** మధురవాడ పరిధిలోని వైఎస్సార్ కాలనీలో శుక్రవారం తెల్లవారు జామున పీ.ఎం.పాలెం పోలీసులు ముమ్మరంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. సీఐ జి.బాలక ృష? ఆదేశాల మేరకు ఎస్ఐలు బి.నరేష్, ఎన్. శ్రావణి తమ సిబ్బందితో కలిసి కాలనీలోని ప్రతి ఇంటిని క్షుణ?ంగా పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా స్థానికుల ఆధార్ కార్డులు కాలనీలో నిలిపి ఉంచిన వాహనాల పత్రాలను అధికారులు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని పీఎంపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందరరేగా సీఐ మీడియాతో మాట్లాడుతూ ఇళ్ల యజమానులు కొత్తవారికి ఇల్లు అద్దెకు ఇచ్చేటప్పుడు వారి పూర్తి వివరాలు, గుర్తింపు కార్డులు సేకరించాలని సూచించారు. కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.? శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.



# పెందుర్తిలో ప్రభుత్వ స్థలం కబ్జా

- కబ్జా కి పాల్పడిన మాజీ టిడిపి ఎమ్మెల్యే డ్రైవర్
- అధికార పార్టీ నాయకుల అండతో కబ్జాకోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం
- మూగబోయిన తాసిల్దార్ సిబ్బంది

**పెందుర్తి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** పెందుర్తి ఆదిత్య నగర్ గ గెడ్డ పోరంబోకు స్థలం కబ్జా కి గురి కావటంపై ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సర్వేనెంబర్ 181 10.25 ఎకరాల గడ్డ పోరంబోకు స్థలంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే డ్రైవర్ ఈ కబ్జా కి పాల్పడినట్లు స్థానికులు తెలియపరుస్తున్నారు టిడిపి వార్డ్ అధ్యక్షుడు ఈ కబ్జాను పర్యవేక్షిస్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు బుజ్జి అనే కాంట్రాక్టర్ ద్వారా ఈ నిర్మాణం జరుగుతుంది ఈ నిర్మాణంపై తాసిల్దార్ యంత్రాంగం ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా అధికారులు మౌనంగా ఉంటూ కబ్జాకు సహకరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మేయర్ ఇంటికి కూత వేటు దూరంలో ఈ కబ్జా జరుగుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే లేకపోయాడు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవటం వెనుక ప్రభుత్వ యంత్రాంగం కబ్జారాయులకు కొమ్ము కాయడమేనని స్థానికులు అంటున్నారు ఆదిత్య నగర్ 96వ వార్డులో



181 సర్వే నంబర్ లోజరుగుతున్నటువంటి కబ్జాను అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణంపై విశాఖ జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే నిలుపుదల చేసి ప్రభుత్వ స్థలం ఆక్రమించిన వారిపై ల్యాండ్ క్రాపింగ్ కేసులు బనాయించాలని సహకరించిన రెవెన్యూ యంత్రాంగం పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు నాయకులు ప్రజలు కలెక్టర్ కోరుతున్నారు.




## ఆకులకట్టలో ముమ్మరంగా పూడికతీత పనులు



**బాడంగి, డిసెంబర్ 26 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలోని ఆకులకట్ట గ్రామంలో పూడికతీత పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ యు. సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న కాలువలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రత చర్యలు చేపడుతున్నారు. నీటి నిల్వలు ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలుగా ఈ పూడికతీత పనులు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# అభివృద్ధి నిరోధకులకు కాలం చెల్లింది : కిమిడి



**చీపురుపల్లి డిసెంబర్ 26 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి నిరోధకులకు కాలం చెల్లిందని, అభివృద్ధిని అడ్డుకుంటే దేశం నుంచి తరిమికొట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు హెచ్చరించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించిన అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుంటే, ఓర్వలేక విషం చిమ్ముతున్న జగన్ రెడ్డి, బొత్స సత్యనారాయణల తీరుపై నిప్పులు చెరిగారు. ఏపీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న జగన్ పద్ధతి చూస్తుంటే జగన్ కంటే నక్సలైట్లు మేలు అనే పరిస్థితి వచ్చిందని కళావెంకటరావు మండిపడ్డారు. దేశ ద్రోహం, రాజ్యద్రోహం కేసుల కింద జగన్‌ను ఈ దేశం నుంచే తరిమికొట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అరాచక శక్తులకు కేరాఫ్ అడ్రస్ వైకాపా అని మరోసారి స్పష్టమైందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి లోకేష్ మార్క్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఐటీ మంత్రి నారా లోకేష్ ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చేలా పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకువస్తుంటే ఈ ప్రాంత వాసిగా గర్వపడాల్సింది పోయి, తప్పుడు ఆరోపణలు చేయడం బొత్స సత్యనారాయణ సిగ్గుమాలిన చర్య అని ధ్వజమెత్తారు. పీపీపీ అంటే ప్రజల కోసమని, వైసీపీ లా 'పేదల దోపిడీ' కాదని ఎద్దేవా చేశారు. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం, విద్య అందించడానికి ప్రభుత్వం పీపీపీ విధానాన్ని తెస్తే, దాన్ని కూడా అడ్డుకుంటామనడం జగన్ అరాచకత్వానికి నిదర్శనమన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రాన్ని లూటీ చేసిన జగన్ రెడ్డికి, అభివృద్ధి అంటే భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. జగన్ బెదిరింపులకు భయపడే వారు ఎవరూ లేరన్నారు. మళ్ళీ వస్తే కేసులు పెడతామని అధికారులను వదల బొమ్మాలి అంటూ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు ఆయన అజ్ఞానానికి పరాకాష్టన్నారు. అధికారం పోయినా అహంకారం తగ్గలేదని, ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదని కళావెంకటరావు విమర్శించారు. పెట్టుబడిదారులను బెదిరిస్తూ రాష్ట్ర భవిష్యత్తుతో ఆడుకుంటే ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని కళా హెచ్చరించారు.

## సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్



**భోగాపురం, డిసెంబర్ 27 (మేజర్ న్యూస్) :** వస్తున్న ప్రతి సమస్యను సంబంధిత శాఖాధికారులకు తెలియజేసి సత్వరమే సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. శుక్రవారం భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో కర్రోతు బంగార్రాజు ఇంటివద్ద ముఖ్యమంత్రి ఆదేశానుసారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి కార్యకర్తలు, ప్రజల నుంచి వినతులు వచ్చాయి. భూ సమస్యలు,సిసి రోడ్లు, కాలువలు, ఎలక్ట్రికల్, గత ప్రభుత్వంలో ఉపాధి కోల్పోయిన బాధితుల సమస్యలు గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలు, గత ప్రభుత్వంలో రీ-సర్వే వలన జరిగిన పొరపాట్లు గురించి గ్రామ పంచాయతీల విభజన కొరకు దరఖాస్తులు వినతుల్లో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యన్నారాయణ, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి నీలాపు అప్పలరామిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లు పిడుగు తోటరావు, దాసరి అప్పలస్వామి, పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు,ఏఎంసీ డైరెక్టర్ గరి వెంకటరమణ, కవులవాడ ఎంపీటీసీ ప్రతినిధి కోరాడ రాము, మండల పార్టీ ఉపాధ్యక్షులు కోలా రామసూరి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని మొక్కలతో నగర పాలక సంస్థ కార్యాలయం



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 26: మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నట్లయితే సిబ్బంది పనితీరు మరింత మెరుగు పడుతుందనే ఆలోచనకు అద్దం పట్టేవిధంగా నగరపాలక సంస్థ కార్యాలయాన్ని కమిషనర్ పల్లి నల్లనయ్య తీర్చిదిద్దుతున్నారు. కార్యాలయం ముందు భాగం, వెనుక భాగాలలో పచ్చని మొక్కలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. అలాగే కార్యాలయం మూడు అంతస్తుల్లో స్వల్ప మరమ్మత్తులు పనులు పూర్తి చేసి అందంగా అలంకరిస్తున్నారు. కార్యాలయం పోర్టికో అంతా సీలింగ్ వంటి ఏర్పాట్లు చేసి ఆకర్షణీయంగా మార్పులు చేస్తున్నారు. కార్యాలయం స్వాగత ద్వారం వద్ద రకరకాల మొక్కలతో వివిధ ఆక ృతులను తయారు చేసి చూపరులను కట్టిపడేసే విధంగా రూపుదిద్దుకున్నాయి. అలాగే వాహనాల పార్కింగ్ నకు కొంత భాగం షెడ్డు నిర్మాణాన్ని చేపట్టి , ప్రక్కన ఉన్న భాగంలో పలు రకాల మొక్కలతో, పలు ఆక ృతులను తయారు చేయించి అందంగా తీర్చిదిద్దుతున్నారు.

## కోడిపందాల నిర్వహణపై పోలీసులు ప్రత్యేక నిఘా





**భోగాపురం, డిసెంబర్ 27: మేజర్ న్యూస్ :** సంక్రాంతి బరిలో కోడి పందాల నిర్వహణపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఎస్పి ఎ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు కోడి పందాలు, పేకాట శిబిరాలు నిర్వహించే వారిపై కేసులు పెట్టడానికి వెనకాడమని సీఐ దుర్గాప్రసాద్ తెలిపారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలో ఎక్కడైనా కోడి పందాలు, పేకాటలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా, అటువంటి వ్యక్తులను ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదన్నారు. కోడి పందాలు నిర్వహించే వారిపై, కోడి కత్తులను తయారు చేసే వారిపై, కోడిపుంజులకు కత్తులు కట్టిన వారిపైన నిఘా పెట్టామన్నారు. కోడిపందాలు, పేకాటాలలో ఆడి వారు పట్టుపడి నేరం రుజువైతే వారి ఆస్తులను కూడా జప్తుచేస్తామని హెచ్చరించారు.

## అంగన్వాడి సేవలు మరింత భేష్గుగ్గా ఉండాలి

### - ఎమ్మెల్యే మాధవి చేతులు మీదుగా 5జి సెల్ ఫోన్లు పంపిణీ



**భోగాపురం, డిసెంబర్ 27: మేజర్ న్యూస్ :** ప్రస్తుతం పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం మంచి అవసరాలకు ఉపయోగించాలని, దాని ద్వారా ఇటు ప్రజలు అటు ప్రభుత్వానికి మనం న్యాయం చేయగలమని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. భోగాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న 272 కేంద్రాలకు సంబంధించి అంగన్వాడీ కార్యకర్తలకు 5జి సెల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 5 జీ సెల్ వాడడం వల్ల ప్రభుత్వ కార్యకలాపాలు సులభతరంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పచ్చిపాల నాగలక్ష్మి, సీడిపిఓ వై. లావణ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, క్లస్టర్ ఇంచార్జి పల్లంట్ల జగదీష్, పళ్ళ రాంబాబు, సత్యనారాయణ, దల్లి శ్రీను, ఆయా సూపర్ వైజర్ లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డి మేటు దగ్ధం



**శృంగవరపు కోట (మేజర్ న్యూస్) :** మండలంలోని కొత్తకోట గ్రామానికి చెందిన కొరమాని కోటారావుకు చెందిన గడ్డి మేటు శుక్రవారం దగ్ధమైంది. ఇటీవల వరి చేనును యంత్రంతో నూర్పు చేసి గడ్డిని కొట్టం గ్రామానికి వెళ్లే రహదారికి ప్రక్కన మేటుగా వేసి ఉంచానని గడ్డి వాము నుండి మంటలు వస్తున్నాయని దారిన పోయేవారు తెలపడంతో వెళ్లి చూడగా గడ్డి తగలబడిపోయిందని తెలిపారు. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దగ్ధమన గడ్డి విలువ సుమారు 15 వేల రూపాయలు ఉంటుందని ఫైర్ ఆఫీసర్ మదీనా తెలిపారు.

# అభిమాన చైతన్యం యువనేత పుట్టినరోజు వేడుకలు ఘనం

**నరసన్నపేట, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య జన్మదిన వేడుకలు నియోజకవర్గవ్యాప్తంగా గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. యువనేత అందుబాటులో లేనప్పటికీ, కార్యకర్తలు, అభిమానులు ఆయనపై తమకున్న ప్రేమాభిమానాలను చాటుకుంటూ వేడుకలను పండుగలా నిర్వహించారు. మబగాంలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, పద్మప్రియమ్మ దంపతులు పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ముఖ్య నేతలు కృష్ణచైతన్య రాజకీయ ప్రస్థానంపై రూపొందించిన 'స్పెషల్ సాంగ్' సీడీని ఆవిష్కరించారు. యువనేత పుట్టినరోజును పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు హోరెత్తాయి. నరసన్నపేటలోని వృద్ధాశ్రమంలో మహిళా నేతలు వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి మమకారాన్ని చాటుకున్నారు. అటు జలుమూరు మండలం చల్లపేట జంక్షన్ వద్ద సంతోషిమాత ఆలయంలో యువనేత పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోగా, పోలాకి మండలం పిన్నింటిపేట జంక్షన్ వద్ద యువత భారీ కేక్ కటింగ్ చేశారు. నియోజకవర్గవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ అభిమానులు



సంబరాలు జరుపుకున్నారు. నరసన్నపేట పార్టీ కార్యాలయం జనసందోహంతో కనిపించింది. ధర్మాన కృష్ణదాస్ రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని, నిరంతరం ప్రజల చెంతనే ఉంటున్న కృష్ణచైతన్యకు 2029 ఎన్నికల్లో అవకాశం కల్పించాలని శ్రేణులు ఏకగ్రీవంగా ఆకాంక్షించాయి. యువత, మహిళలు, పార్టీ సీనియర్ నేతలు భారీగా తరలివచ్చి జై ధర్మాన.. జై చైతన్య అంటూ నినదించారు. నేత లేకపోయినా కార్యకర్తలే సైన్యమై నడిపించిన ఈ పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా ముగిసాయి.

# సమస్యాత్మక భూముల పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్‌మీ చేతికి మీ భూమి..

**- 22 ఏ భూ స్వేచ్ఛకు అనూహ్య స్పందన - పోటెత్తిన రైతులు - 22 ఏ సమస్యలకు సత్వర పరిష్కారం - ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో అధికారులకు - క్షేత్రస్థాయి అధికారాలురాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

**శ్రీకాకుళం, డిసెంబరు 26, మేజర్‌న్యూస్:** ప్రజలు తమ చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఇకపై ఉండదు. ముఖ్యంగా 22ఏ భూ సమస్యల నుంచి రైతులకు, సామాన్యులకు విముక్తి కలిగించి, వారి భూమిపై వారికి పూర్తి హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'మీ చేతికి మీ భూమి - 22ఏ భూ స్వేచ్ఛ' ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని 10 గంటల పాటు ఏకధాటిగా ఫిర్యాదులు స్వీకరించారు. సాధ్యమైనంత వరకూ వాటికి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. క్షేత్రస్థాయిలోనే పరిష్కారం గ్రీవెన్స్‌కు వస్తున్న వినతుల్లో 90 శాతం రెవెన్యూ సంబంధిత సమస్యలే ఉంటున్నాయని మంత్రి గుర్తు చేశారు. వీటిని పరిష్కరించేందుకు విఆర్ఓ స్థాయి నుంచి కలెక్టర్ వరకు యంత్రాంగమంతా ఒకే చోట చేరి ప్రత్యేక దృష్టి సారించామన్నారు. భూ సమస్యలను శాశ్వతంగా తగ్గించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి తహసిల్దార్లకు, ఆర్డీవోలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తూ జీవో జారీ చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా ప్రతిరోజూ తన లాగిన్ ద్వారా ఈ సమస్యల పరిష్కార పురోగతిని పర్యవేక్షిస్తున్నారని, న్యాయపరమైన చిక్కులు ఉన్నవి మినహా మిగిలిన ప్రతి సమస్యను పరిష్కరించి రికార్డులను అప్‌డేట్ చేయాలని ఆదేశించారని మంత్రి పేర్కొన్నారు. గతంలో అనేక గ్రామాలు మొత్తం 22ఏ పరిధిలోకి వెళ్లాయని, వాటిని కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారుల హర్షాతిరేకాలుఈ ప్రత్యేక గ్రీవెన్స్‌లో భాగంగా మంత్రి చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు భూ విముక్తి ధృవీకరణ పత్రాలను అందజేశారు. తొలి పత్రాన్ని అందుకున్న



సంతబొమ్మాలి మండలం దండు గోపాలపురానికి చెందిన మల్లా భారతమ్మ మాట్లాడుతూ మా జిరాయితీ భూమి ఎన్నో ఏళ్లుగా 22ఏలో చిక్కుకుపోయింది. దీని కోసం ఎంతో కాలంగా పోరాడుతున్నాం. నేడు మాతో పాటు మా సర్వే నంబర్‌లోని 19 మందికి విముక్తి లభించింది. ప్రభుత్వానికి, మంత్రికి, కలెక్టర్‌కు కృతజ్ఞతలు అని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే సోంపేట మండలానికి చెందిన సనపల వాసుదేవరావు, మందసకు చెందిన జుత్తు తారకేశ్వరరావు, ఎచ్చెర్ల మండలానికి చెందిన కొనతల అప్పారావు తదితరులకు వేదికపై ధృవపత్రాలను అందజేశారు. గత ప్రభుత్వంలో జిరాయితీ భూములను కూడా రీ-సర్వే పేరుతో 22ఏలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు తమ అవసరాలకు భూమి అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ. ప్రతి ఫిర్యాదును 'ఈ-ఆఫీస్' ద్వారా నమోదు చేసి, ఇక్కడే ఉన్న అన్ని స్థాయిల అధికారులు తక్షణమే పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గోండు శంకర్, బగ్గు రమణమూర్తి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, , జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ లక్ష్మణ మూర్తి. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లావణ్య, పద్మావతి ఆర్డీవోలు సాయి ప్రత్యూష, కృష్ణ మూర్తి, వెంకటేష్, అన్ని మండల తహసిల్దార్లు, సర్వేయర్లు, ఎండోమెంట్, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, అటవీ శాఖాధికారులు, విఆర్ఓలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం సహాయ నిధి

**: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**శ్రీకాకుళం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం.. నిరుపేదలకు వరంలా మారిందని.. దరఖాస్తు చెయ్యడమే ఆలస్యం భరోసా లభిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శుక్రవారం నాడు శ్రీకాకుళం నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను బాధితులకు అందించారు. హిరమండలం మండలం గులుమూరు గ్రామానికి చెందిన సిగడాన ఆనందరావు తీవ్ర అనారోగ్యం పాలై కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఆ శోకానికి తోడు ఆసుపత్రి ఖర్చులు ఆర్థిక ఇబ్బందులు తెచ్చి పెట్టాయి. ఈ సందర్భంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును ఆనందరావు భార్య సంప్రదించారు. పరిస్థితులు వివరించడంతో సీఎం సహాయానిధికి కేంద్ర మంత్రి కార్యాలయం నుండి సిఫార్సు అందించారు. దీంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మంజూరు అయిన 2,26,028/-



రూపాయల చెక్కును బాధితురాలు అనసూయకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అందించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం పూర్తి తోడ్పాటు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.




# త్వరితగతిన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాము పూర్తి చేయాలి

**- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**శ్రీకాకుళం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన సముదాయము నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నూతనముగా నిర్మిస్తున్న సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనాన్ని ( ఐసిసి) ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, రోడ్లు భవనాలు శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, భవనాల నిర్మాణం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కార్యాలయంలో ఏర్పాటు చేయుచున్న నమూనా ఏర్పాట్లను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

# ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే బగ్గు



**పోలాకి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రజా దర్బార్ నిర్వహించి, ప్రజల నుండి వినతులను స్వీకరించారు. నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలను, గ్రామాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల వినతులను సావధానంగా విని, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్లో ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ముంగిటకే పాలనను తీసుకువెళ్లి, ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త ఎస్ఐగా టి వెంకటేష్

**పెదబయలు, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** పెదబయలు పోలీస్ స్టేషన్ కొత్త ఎస్ఐ గా టీ వెంకటేష్ శుక్రవారంబాధ్యతలు . స్వీకరించారు ఇదివరకు పనిచేసిన ఎస్ఐ కే రమణ అనకాపల్లి జిల్లాలో బదిలీ



కావడంతో విశాఖ రేంజ్ డిఐజి కార్యాలయం లో పనిచేస్తూ వెంకటేష్ పెదబయలు స్టేషన్ లో ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టారు.

# బంగ్లాదేశ్ జైలులో విశాఖ మత్స్యకారులు..!

- దయనీయ స్థితిలో మత్స్యకార కుటుంబాలు
- బంగ్లాదేశ్ లో రాజకీయ అనిశ్చతతో కుటుంబ సభ్యుల ఆందోళన
- ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు
- కష్టం వచ్చిన ఏ ప్రజా ప్రతినిధి మా గోడు వినలేదు
- మూడు నెలలుగా ఎదురుచూపులు..
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని విడిపించేందుకు సహకరించాలని విజ్ఞప్తి
- ఇప్పటికే ఖైదీల ములాఖాత్ లు రద్దు చేసిన బంగ్లాదేశ్ ప్రభుత్వం....
- జాలర్ల విడుదల చేయించేందుకు న్యాయపోరాటం చేస్తున్న మత్స్యకార నాయకుడు వాసుపల్లి జానకి రామ్....

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

బంగ్లాదేశ్ జైలులో మగ్గుతున్న ఉత్తరాంధ్రకు చెందిన మత్స్యకారులను విడిపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపకపోవడంతో పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.అక్టోబర్ 20న ఇక్కడ్నుంచి బోటులో వెళ్ళిన తొమ్మిది మంది మత్స్యకారులు బంగ్లాదేశ్ బోర్డర్ లోకి ప్రవేశించడంతో వారిని అక్కడ అధికారులు అరెస్టు చేశారు.విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.మత్స్యకార సంఘాల నాయకులు అలాగే కుటుంబ సభ్యులు ఆ తొమ్మిది మందిని విడిపించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకున్న ప్రయోజనం లేకపోయింది.గత మూడు నెలలుగా ఆ మత్స్యకారులు బంగ్లాదేశ్ జైలులోనే మగ్గుతున్నారు.ప్రస్తుతం అక్కడ రాజకీయ అనిచ్చితి నెలకొనడం, అక్కడ యువత ఆందోళనలు చేపట్టడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నాయి.దీంతో ఆ మత్స్యకారులను కలిసేందుకు ఎవరిని అనుమతించడం లేదు.జైల్లో మగ్గుతున్న వారి పరిస్థితి ఎలా ఉంది అనేది తెలియకపోవడంతో ఇక్కడ వారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత పరిస్థితులలో వారిని బంగ్లాదేశ్ ప్రభుత్వం విడిచిపెట్టే పరిస్థితి అయితే కనిపించడం లేదు.ఫిబ్రవరిలో జరిగే ఆ దేశ ఎన్నికల తర్వాత మత్స్యకారులను విడిచిపెట్టి విషయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకొని ఆకాశం ఉన్నట్లు తెలుస్తుంది.అయితే వీరి కేసు ఫిబ్రవరి 20న కోర్టుకు వస్తూ ఉండటంతో ఆ రోజు ఇచ్చే తీర్పును బట్టి మత్స్యకారుల భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఉత్తరాంధ్రకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు ఎవరు కూడా బంగ్లాదేశ్ కు చిక్కిన మత్స్యకారులను విడిపించే విషయంలో శ్రద్ధ తీసుకోవడం లేదు.తమది కాని సమస్యగా, తమకు సంబంధం లేని విషయంగా కూటమి నేతలు భావిస్తున్నారు.గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రెండుసార్లు మత్స్యకారులు సరిహద్దులు దాటినప్పుడు ఇతర దేశాల నుంచి వారిని విడిపించుకుని తీసుకురావడం జరిగింది.కానీ కూటమి సర్కారు ఈ విషయంలో ఎటువంటి ప్రకటన చేయలేదు. అసలు పట్టించుకోను కూడా లేదు. మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని చెప్పుకుంటున్న నేతలు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు అంటూ మత్స్యకార సంఘాల ప్రతినిధులు నిలదీస్తున్నారు.ఆ తొమ్మిది మంది మత్స్యకారులు మూడు నెలలుగా బంగ్లాదేశ్ జైలులో ఉంటే కనీసం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం లేదా వారిని ఆర్థికంగా ఆదుకోవడం వంటి చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తుంది.ఇది చంద్రబాబు నాయుడు చేతకాని ప్రభుత్వం అంటూ ప్రతిపక్ష పార్టీ నాయకులు ధ్వజమెత్తుతున్నారు.ఉత్తరాంధ్ర పై అంత ప్రేమ ఉంటే, ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయాలని తపన ఉంటే ఇక్కడ ప్రజల సమస్యలను ముందుగా పట్టించుకుని ఆ తర్వాత ప్రభుత్వం తాను చేయాలనుకున్న అభివృద్ధిపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.బంగ్లాదేశ్ జైలులో మూడు నెలలుగా ఉంటున్న ఉత్తరాంధ్రకు చెందిన మత్స్యకారుల పరిస్థితి ఎలా ఉందన్న విషయంపై కూడా ప్రభుత్వం ఆరా తీయడం లేదని, ప్రజల బాగోగులు పట్టించుకోని ప్రభుత్వం ఎందుకంటే ధ్వజమెత్తుతున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కానీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కానీ అలాగే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కానీ ఈ విషయంపై నేరుగా స్పందించకపోవడం పట్ల మండిపడుతున్నారు.అభివృద్ధి కార్యక్రమాలను ఉత్తరాంధ్ర వస్తున్నారు వెళ్తున్నారు. అసలు ఇక్కడ ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారి పరిస్థితి ఎలా ఉంది.అనే దానిపై తెలుసుకోకుండా వరుసగా ప్రారంభోత్సవాలు చేసుకుంటూ పోతున్నారని,మత్స్యకారుల ప్రాణాలంటే ఈ ప్రభుత్వానికి అసలు లెక్క లేదని, ఇందుకోసమేన ప్రజలు ఓట్లు వేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దయనీయ స్థితిలో కుటుంబ సభ్యులు..బంగ్లాదేశ్ చిక్కిన 9 మంది మత్స్యకారుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అక్కడ వారి పరిస్థితి ఎలా ఉందో ఏంటోనని ఆవేదన చెందుతున్నారు.వారిని కలిసేందుకు కూడా అక్కడి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదని చెబుతున్నారు.మూడు నెలలుగా తమ ఇంటి యజమానులు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,తినడానికి కూడా అవస్థలు పడుతున్నామని,తమ పరిస్థితి మరింత దయనీయంగా ఉందని కన్నీటి పర్యంతమవుతున్నారు.ప్రభుత్వం స్పందించి తమ కుటుంబ సభ్యులను బాంగ్లాదేశ్ చెర నుంచి విడిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చెరలో ఉన్న మత్స్యకారులపై కూటమి నిర్లక్ష్యం..బంగ్లాదేశ్ చెరలో ఉన్న 9 మంది మత్స్యకారులను విడిపించడంలో కూటమి సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుందంటూ విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు.మూడు నెలలుగా ఉత్తరాంధ్రకు చెందిన మత్స్యకారులు అక్కడ జైలులో మగ్గుతుంటే రాష్ట్ర ప్రభుత్వం తనకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు.వైసిపి హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాకిస్తాన్ అలాగే బంగ్లాదేశ్ చెరలో ఉన్న మత్స్యకారులను విడిపించడంలో కృషి చేశారని చెప్పారు.కానీ నేటి కూటమి సర్కార్ మత్స్యకారులను అస్సలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు.మత్స్యకారులు ఓట్లు కావాలి కానీ వారి క్షేమం మాత్రం అవసరం లేదా అని నిలదీశారు.వారిని విడిపించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.ప్రస్తుతం బంగ్లాదేశ్లో పరిస్థితిలో బాగోలేదని, జైలులో మత్స్యకారుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరిని విడుదల చేసే విషయంలో దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి..మత్స్యకారులను విడిపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని మత్స్యకార సంఘ నాయకులు వాసుపల్లి జానకిరామ్ కోరారు.మూడు నెలలుగా బందీలుగా ఉన్న మత్స్యకారులను ఆదుకోవడంలో ప్రభుత్వం అలసత్వం రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహించిందని ఆరోపించారు.వారి కుటుంబాలను కూడా పరామర్శించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు మత్స్యకారుల విషయంలో చొరవ చూపించడం లేదని ఆందోళన చెందారు.కుటుంబ పెద్ద లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆకలి బాధలతో ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్ జైలులో ఉన్న వారిని తీసుకొచ్చేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించాయని చెప్పారు.కానీ నీడు కూటమి సర్కారు బాంగ్లాదేశ్ జైలులో బందీలుగా ఉన్న వారిని విడిపించే విషయంలో శ్రద్ధ చూపడం లేదని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై స్పందించి వారిని భారతదేశానికి తిరిగి తీసుకువచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 15 వినతులు

**విశాఖపట్నం, డిసెంబర్ 26, మేజర్న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 15 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన ఛాంబర్ లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ౹ా+=ా కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 15 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 03, ఈస్ట్ జోన్ కు 02, సౌత్ జోన్ కు 01, నార్త్ జోన్ కు 04, వెస్ట్ జోన్ కు 01, గాజువాక జోన్ కు 04 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు.పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

## మార్కెట్ యార్డ్ లోపల జంగిల్ క్లీనింగ్

**ఆనందపురం, డిసెంబర్ 26, మేజర్న్యూస్:** భీమిలి నియోజకవర్గం



శాసనసభ్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు ఆనందపురం మార్కెట్ యాడ్ ఉపయోగంలోకి తేవడం కోసం తొరలో పరిశీలన చెయ్యనున్నారు దీని నిమిత్తం మార్కెట్ యాడ్ మొత్తం జంగల్ ఫుల్ గా ఏర్పడడంతో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామినాయుడు ఆదేశాల మేరకు మార్కేట్ కమిటీ సెక్రెటరీ లక్ష్మి చైతన్య వెంటనే జె సి బి మరియు లేబర్స్ ను పెట్టీ జంగిల్ క్లీనింగ్ చేయిపించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు మార్కెట్ కమిటీ సెక్రటరీ లక్ష్మీ చైతన్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2 కమిషనర్ ఎనిమిదవ వార్డులో పర్యటన



**సాగర్నగర్, డిసెంబర్ 26, మేజర్న్యూస్:** భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ గంట శ్రీనివాస్. నిర్వచించిన పీ జీ ఆర్ స్ (పబ్లిక్ గ్రీవెన్స్)లో ఇచ్చిన అర్జీల మేరకు ఈ రోజు జనసేన పార్టీ8 వ వార్డు అధ్యక్షులు, నియోజకవర్గం బూత్ ఇంచార్జి శ్రీశాఖరి శ్రీనివాస్ కమిషనర్, అయ్యప్ప నాయుడు మంచి నీరు సరఫరావ్యవస్థ భాస్కర్ రావు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలుకలిసి ముసలయ్యపాలెం, భువనేశ్వరి కోలనీ,గుడ్లవాణిపాలెం గ్రామాలలో సందర్శించి, మంచి నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడమని కోరారు. అలానే గుడ్లవానిపాలెం గ్రామంలో కనీస సదుపాయాలు లేని అంగన్వాడీ కేంద్రం స్థితిగతులను వివరిస్తూ, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు ఏకాభిప్రాయంతో నిర?యించుకున్న స్థలంలో నూతన అంగన్వాడీ కేంద్రం నిర్మాణం కోసం చర్యలు తీసుకోవలసిందిగా,,గ్రామాలలో ఉన్న సమస్యలు కమిషనర్ కి గ్రామ పెద్దలు వివరించారు.

## వస్త్ర పరిశ్రమలో కాలుష్య నివారణ పై అధ్యయనం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 26, మేజర్న్యూస్:** వస్త్ర పరిశ్రమల నుంచి వెలువడే రసాయన వ్యర్థాల వల్ల ఏర్పడుతున్న జలకాలుష్యంపై జరిపిన పరిశోధనలకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి బయోటెక్నాలజీ విభాగం పరిశోధకుడు డాక్టర్ రవి విఠల్ కందిశ కు విశ్వవిద్యాలయం డాక్టరేట్ను ప్రకటించింది. వస్త్ర పరిశ్రమలలో సింథటిక్ రంగులను ముఖ్యంగా మిథెల్ బ్లూ, మాల్చెఎట్ గ్రీన్ రంగులను వాడటం వల్ల అవి పారిశ్రామిక వ్యర్థాలుగా పరిశ్రమల సమీపంలోని నీటి వనరులను కాలుష్యానికి గురుచేస్తున్నాయని డాక్టర్ రవి తెలిపారు. జల రాశులతో పాటు మానవాళికి సహితం ప్రమాదకరంగా పరిణమించిన ఈ సింథటిక్ రంగులను శుద్ధి చేయడానికి విజ్ఞా ట్రిలోబాట పేరుతో లభించే పదార్థాన్ని తన పరిశోధనల ద్వారా గుర్తించానని, దీని ద్వారా వస్త్ర పరిశ్రమలు ప్రమాదకర రసాయనాలను తమ ఫ్యాక్టరీ నుంచి బయటకు విడుదల చేసే సమయంలో శుద్ధి చేసి విడుదల చేయడం ద్వారా కాలుష్య తీవ్రత తగ్గుతుందని ఆయన వివరించారు. బయోటెక్నాలజి విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె.వి నారాయణ సాయిబాబా మార్గనిర్దేకత్వంలో తన పరిశోధన జరిపినట్లు డాక్టర్ రవి విఠల్ తెలిపారు.




## జనవరి 20 లోపు రైతు బజార్ ఏర్పాటు

**- అనకాపల్లిలో ఆమ్ ఆద్మీ పార్టీ దీక్ష సక్సెస్**

**- జిల్లా కన్వీనర్ హరినాథ్ బాబు**



**అనకాపల్లి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** స్థానిక నెహ్రూ చౌక్ సెంటర్లో రైతు బజార్ కోసం ఆమ్ ఆద్మీ పార్టీ చేపట్టిన రిలే నిరాహార దీక్ష 28వ రోజున విజయం సాధించిందని శుక్రవారం జిల్లా కన్వీనర్ కొణతాల హరినాథబాబు తెలిపారు. వ్యవసాయ దారుల సంఘం ఉపాధ్యక్షులు విల్లూరి పైడా రావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బొట్టా చిన్ని యాదవ్ సమక్షంలో జనవరి 30వ తేదీ నాటికి అనకాపల్లిలో రైతు బజారు ప్రారంభిస్తామని జిల్లా వ్యవసాయ, వాణిజ్య అధికారి ఎల్ అశోక్ కుమార్ హామీ ఇచ్చారని అన్నారు. ఆయన ఇచ్చిన హామీని గౌరవిస్తూ 28 రోజులుగా కొనసాగుతున్న రైతు బజార్ రిలే నిరాహార దీక్ష శిబిరంలో దీక్షను నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారన్నారు. అధికారుల మాటను గౌరవించి దీక్షను విరమించుకున్నట్లుగా ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు అట్లా బోయిన నారాయణరావు, గొర్లి వెంకటేశ్వరరావు, ఎల్లపు రామశేషు, ఎస్ ప్రకాష్, సూరిశెట్టి వరాహ విజయ రామచంద్రరావు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు.

## రహదారి పక్కన తొలగిస్తున్న చెట్లు సొమ్ము ఎవరి ఖాతా లోకి?

**రావికమతం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** అటవీ సాంద్రత పెంచేందుకు సోషల్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ గడచిన కొంతకాలంగా రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటుతున్నారు వీటిని సంరక్షించేందుకు ఏడాదికి ఒక మొక్కకు 200 రూపాయలు చొప్పున రెండేళ్లకు 400 రూపాయలు కాంట్రాక్టుకు చెల్లిస్తున్నారు. రెండు సంవత్సరాల తర్వాత ఈ మొక్కలు ఉన్న పరిధి పంచాయతీ కి మొక్కలను అప్పగిస్తున్నారు .ఇవి పెరిగి వృక్షాలుగా మారి అటవీ సాంద్రత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతున్నాయి. భారీగా పెరిగిన చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగిలి సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ భారీగా పెరిగిన వృక్షాలను నరికిస్తున్నారు. దీనికోసం విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ కు కిలోమీటర్ పొడుగునా చెట్లు తొలగించినందుకు సుమారు నుంచి పదివేల రూపాయలు వరకు చెల్లిస్తున్నారు. తొలగించిన చెట్లు ట్రాక్టర్లు, లారీల ద్వారా పలుకుబడి ఉన్న నాయకులు తరలించుకు పోతున్నారు.. అయినప్పటికీ విద్యుత్ శాఖ, సోషల్ ఫారెస్ట్ పంచాయతీ కార్యదర్శులు చోద్యం చూస్తున్నాయి. మూడు ప్రభుత్వ శాఖలకు సమన్వయం లేకపోవడం వల్ల ప్రతి ఏటా లక్షలాది రూపాయలు విలువైన వృక్ష సంపద రూపంలో ప్రభుత్వ ధనం వృధాగా పోతుంది. రహదారి పక్కన తొలగించిన చెట్లు తమకు సంబంధం లేదని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. మొక్క నాటి రెండు ఏళ్ల వరకు సంరక్షించే వరకే తమ బాధ్యతని సోషల్ ఫారెస్ట్ సిబ్బంది తెలిపారు. చెట్లు తొలగింపు, తరలింపు పై తమకు ఎటువంటి సమాచారం లేదని పలువురు కార్యదర్శులు తెలిపారు.. ఏ ప్రభుత్వ శాఖకు సంబంధం లేకుండా సరే రహదారి పక్కన తొలగించిన చెట్లు సొమ్ము ఎవరి ఖాతాలోకి వెళుతున్నదో.





# సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని వదిలి గంజాయి డాన్ గా మారిన రేణుక

**- మెతోపాటు 8 మంది గంజాయి స్మగ్లర్లు అరెస్ట్**

**- 74 కేజీల గంజాయి, కారు, 2 స్కూటీలు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం - స్మగ్లర్లను అరెస్టు చేసిన రూరల్ పోలీసులు**

**- వివరాలు తెలిపిన డిఎస్పి శ్రీనివాసరావు**



**నర్సీపట్నం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** ఏజెన్సీ ముఖద్వారం గా ఉన్న ప్రభుత్వము గంజాయి నిర్మూలనకు ఎంతో కృషి చేస్తుంటే గంజాయి స్మగ్లర్లు కొత్త పద్ధతులను వెతుక్కుంటూ అక్రమ సంపాదనకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. గంజాయి స్మగ్లర్లు ఏజెన్సీ ముఖదరమైన నర్సీపట్నంను గంజాయి వ్యాపారానికి అడ్డాగా మార్చుకుంటున్నారు ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి నివాసం ఉంటూ, పెద్ద ఎత్తున గంజాయి. స్మగ్లింగ్ చేస్తున్న ఎనిమిది మంది సభ్యుల ముఠాను నర్సీపట్నం రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి 18 లక్షల 50వేల రూపాయల విలువైన 74 కిలోల గంజాయి, 10 లక్షల విలువైన షిఫ్ట్ కారు, మూడు లక్షల విలువైన టీవీఎస్ జూపిటర్ స్కూటీ, 1,60,000 విలువైన ఎనిమిది సెల్ ఫోన్లు, మొత్తం 33 లక్షల పదివేల రూపాయల విలువైన వస్తువులను స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్నట్టు నర్సీపట్నం డిఎస్పి పి శ్రీనివాసరావు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ రేవతమ్మ, నాతవరం ఎస్ఐ తారకేశ్వరావు తో కలిపి విలేకరులతో మాట్లాడారు. పోలీసులకు పట్టుబడిన వీరంతా గతంలో గంజాయి కేసుల్లో నిందితులేనని డిఎస్పి చెప్పారు. వీరిలో ఒక లేడీ డాన్ కూడా ఉంది. గాదే రేణుక అనే లేడీ డాన్ బెంగళూరులో విన్యోగ్ సొల్యూషన్స్లో సాఫ్ట్వేర్ ఉద్యోగి. ఈమెది విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మోదుగుల పేట గ్రామం. సాలూరు రూరల్, పాయకరావుపేట, నర్సీపట్నం టౌన్, బెంగళూరు టిసి నగర్ పోలీస్ స్టేషన్ లలో గంజాయి కేసులు నమోదయి ఉన్నాయి. ఈమెను లేడీ డాన్ గా పోలీసులు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా బలిమెల ప్రాంతం నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి వాటిని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి ఒక కేజీ 25 వేల రూపాయలు చొప్పున తమిళనాడుకు సరఫరా చేస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఈమె నివాసం ఉంటుంది. గత ఏడాదికాలంగా నర్సీపట్నం షెల్టర్ జోన్ గా వాడుకుంటూ శారదానగర్లో ఒక ఇంట్లో అద్దెకు ఉంటుంది. ఈమె అరెస్టు ద్వారా గంజాయి గమ్యస్థానం వెల్లడైందని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు.

మరో నిందితుడు సూర్య కాళిదాసు పై కూడా పాత కేసులు ఉన్నాయి. తమిళనాడులోని తంజావూరు జిల్లా పట్టుకొట్టాయి గ్రామానికి చెందిన ఇతనిపై చెన్నై పోలీస్ స్టేషన్లో గంజాయి కేసు నమోదయి ఉంది. రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన అడ్డూరి ప్రసాద్ పై కూడా నక్కపల్లి పోలీస్ స్టేషన్లో రెండు కేసులు ఉన్నాయి. మదన్ కుమార్.ఆంటోనీ స్వామి అనే నిందితుడు కూడా తమిళనాడు రాష్ట్రంలోని రామనాథపురం జిల్లా తిరువడనై మండలం ఆరుముతి గ్రామానికి చెందినవాడు. ఇతనిపై కూడా అడ్డూరు, సైదాబాద్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదయి ఉన్నాయి. నాది ముత్తు అనే నిందితుడు పై కూడా తమిళనాడులోని మంగడి పోలీస్ స్టేషన్లో గంజాయి కేసులో నిందితులు. ఇతను కూడా తమిళనాడు రాష్ట్రానికి చెందిన వాడే. అడంగుల రవికుమార్ అల్లూరి సీతారామరాజు జిల్లా దబ్బపుట్టు గ్రామానికి చెందినవాడు. ఇతనిపైవిశాఖపట్నం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. ఒకదండం లలిత కుమారి అల్లూరి జిల్లా లోతుగడ్డ జంక్షన్ చేరపల్లి గ్రామం. ఎలమంచిలి పోలీస్ స్టేషన్లో పాత కేసు ఉంది. అల్లూరు జిల్లా పెద్దవలస గ్రామానికి చెందిన పొన్నగంటి మణికుమారి కూడా పాత నేరస్థురాలు. ముగ్గురు మహిళలతో సహా 8 మంది గంజాయి స్మగ్లర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను డిఎస్పి శ్రీనివాస్ వెల్లడించారు. వీరందరినీ నాతవరం మండలం శృంగవరం గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో మాట వేసి పట్టుకోవడం జరిగిందని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. తెలిపారు. వీరు గంజాయిని బలిమెల, చిత్రకొండ, దారకొండ, రంపులుఘాటి, బూదరాళ్ల, కాకరపాడు నుంచి రాజానగరం హైవేకి చేరుస్తారు. గంజాయిని తమిళనాడుకు కారు ద్వారా తరలిస్తుంటారు అని వివరాలు వెల్లడించారు.

# ప్రమాద భాధితుడిని రక్షించిన ఫైర్ సిబ్బంది



**అనకాపల్లి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** కాంపౌండ్ వాల్ కూలి ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తిని అనకాపల్లి అగ్నిమాపక సిబ్బంది యంత్ర పరికరాల సహాయంతో రక్షించి అంబులెన్స్ లో హుటాహుటిన ఆస్పత్రికి తరలించామని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి?నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. సాయంత్రం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో అనకాపల్లి పట్టణంలోని పూడిమడక రోడ్డు దగ్గర గల ఐఓసీఎల్ పెట్రోల్ బంకు ఆనుకొని నిర్మాణంలో ఉన్న భవనం కాంపౌండ్ వాల్ ప్రమాదవశాత్తు కూలిపోవడం వలన అక్కడ పనిచేస్తున్నటువంటి బి. సత్యనారాయణ అనే ఆసామి కాలు ప్రమాదంలో ఇరుక్కోవడం జరిగినదన్నారు. ఈ సమాచారం తెలియగానే అనకాపల్లి అగ్నిమాపకేంద్రం వాహనం సిబ్బందితో ప్రమాద స్థలంలో హాజరై కట్టర్ సాయంతో ఆ గోడను కత్తిరించి గాయపడిన వ్యక్తిని బయటకు తీసి అంబులెన్స్ సహాయంతో దగ్గరలో గల ఆస్పత్రికి పంపించడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు అందరూ కూడా సహాయం చేయడం వలన ప్రమాదంలో ఇరుక్కున్న వ్యక్తికి ఎటువంటి ప్రాణహాని లేకుండా కాపాడమైనదన్నారు.



## కొండుపాలెం ఆక్రమణ తొలగించరూ

**- రెవెన్యూ చర్యల కోసం రైతులు ఎదురుచూపులు**

**- రైతుల రహదారి గోర్జుకు రక్షణగా ట్రెంచులు ఏర్పాటు చేయాలి**

**అనకాపల్లి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండుపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని కోటి రూపాయల విలవగల 0.58 సెంట్ల రైతుల రహదారి గోర్జు ఆక్రమణ విషయం విధితమే. ఈ విషయమై నేటి దినపత్రిక సూర్య కథనానికి తహసీల్దార్ ఆనందరావు స్పందిస్తూ ఆక్రమణలు గుర్తించి మార్కింగ్ చేసి ఫ్లెగ్గులు కూడా ఏర్పాటు చేశారు. నేటికి మూడు రోజులు గడచినా రైతుల రహదారి గోర్జు రక్షణ కొరకు తదుపరి చర్యలు తీసుకోవడంలో రెవెన్యూ శాఖ అలసత్వం ప్రదర్శిస్తోందని రైతులు ఆందోళన



వ్యక్తం చేస్తున్నారు. కాగా రెవెన్యూశాఖ రైతుల అభ్యర్థనను మన్నించి రైతుల రహదారి గోర్జుకు రక్షణగా ఇరువైపులా ట్రెంచులు తీయించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని రైతులు తరపున గ్రామ ఉప సర్పంచ్ గనిరెడ్డి అప్పారావు( బుజ్జి) రెవెన్యూ అధికారులను కోరుతున్నారు.




# మహిళా భద్రతే ధ్యేయం



**పార్వతీపురం, డిసెంబర్ 26:మేజర్ న్యూస్ :** మహిళల రక్షణ మరియు వారికి ఆపద సమయాల్లో అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'వన్ స్టాప్ సెంటర్' (సఖి) నూతన వాహనాన్ని కలెక్టరేట్ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మడి సంధ్యారాణి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ హింసకు గురైన మహిళలకు తక్షణ సేవలు అందించడమే ఈ వాహనం యొక్క ప్రధాన లక్ష్యం. గృహ హింస, వేధింపులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఉన్న మహిళలు 181 లేదా 100 నంబర్లకు కాల్ చేసినప్పుడు, ఈ వాహనం ద్వారా సిబ్బంది బాధితుల వద్దకు చేరుకుంటారన్నారు. మహిళలు ఎటువంటి భయం లేకుండా తమకు కలిగిన ఇబ్బందులను వన్ స్టాప్ సెంటర్ ద ృష్టికి తీసుకురావాలని కోరారు. 24 గంటలూ అందుబాటులో ఉండే ఈ సేవల ద్వారా ఎంతో మంది మహిళలకు భరోసా కలుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మక్కువలో ఫ్రై డే.. డ్రై డే కార్యక్రమం



**మక్కువ, డిసెంబర్ 26, (మేజర్ న్యూస్) :** మండల కేంద్రమైన మక్కువ మేజర్ పంచాయతీలో శుక్రవారం నాడు ఎంపీడీవో ఎం.అర్జునరావు ఆధ్వర్యంలో ఫ్రైడే..డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రం గా ఉంచాలని, రోడ్లపై చెత్త వేయరాదని సూచించారు. ప్రతీ ఇంటి వారు తడి చెత్త , పొడి చెత్త వేయడానికి డస్ట్ బిన్లు ఉపయోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడరాదనీ, దోమల వ్యాప్తిని అరికట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమములో మక్కువ పంచాయతీ కార్యదర్సులు బి.శ్రీనివాసరావు, విలాస్ సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం

**– కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే – గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈమేరకు ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిధిలోని రావివలస గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణ రావు ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందరరేగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేం దుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం సర్పంచ్ బొత్స అప్పడు మాట్లాడు తూ దోమల వ్యాప్తికి నీటి నిల్వలు ప్రధాన కారణమని ఈమేరకు ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని పేర్కొ న్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు.పంచాయతీలోని పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయిం చడంతో పాటు బ్లీచింగ్ ,ఫినాయిల్ వేయించ డం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బందితో పాటు వైద్య సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మన్యం జిల్లాలో ఘనంగా 'వీర్ బాల్ దివాస్-2025' వేడుకలు

**– భవిష్యత్తుకు పునాదిగా ఉన్న చిన్న పిల్లలను గౌరవించేందుకె ఈ వేదిక**

**– జిల్లా కలెక్టర్ డా.ఎం.ప్రభాకర రెడ్డి**






**పార్వతీపురం, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** భవిష్యత్తుకు పునాదిగా ఉన్న చిన్న పిల్లలను గౌరవించేందుకె ఈ వేదిక అని జిల్లా కలెక్టర్ డా. ఎం ప్రభాకర రెడ్డి అన్నారు. మన దేశం కోసం సాహస బాలికల స్ఫూర్తి స్మరిస్తూ, ప్రతి ఏటా డిసెంబర్ 26న నిర్వహించే 'వీర్ బాల్ దివాస్' వేడుకలు మన్యం జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయి. దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ జాతీయ స్థాయి కార్యక్రమంలో భాగంగా, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి టి. కనకదుర్గ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.వీర్ బాల్ దివాస్ 2025 వేడుకలలో భాగంగా శుక్రవారం పార్వతీపురం జిల్లా ప్రభుత్వ కార్యాలయ సముదాయం ఆర్‌సిఎం ఆవరణలో జిల్లా కలెక్టర్ డా. ఎం.ప్రభాకర రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే అసమాన ధైర్యసాహసాలను ప్రదర్శించిన సాహిబ్‌జాదాల చరిత్ర నేటి తరం పిల్లలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు, జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ఇతర విద్యా సంస్థల్లో పిల్లలకు దేశభక్తిపై అవగాహన కల్పించాలన్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన ఒక దివ్యాంగ బాలిక క్రీడల్లో ప్రతిభ కనబరిచినందుకు గాను ఢిల్లీలో జరిగే సన్మాన కార్యక్రమానికి ఎంపికయ్యారన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, ఎస్.డి.సి ధర్మ చంద్రా రెడ్డి, ఆసుపత్రుల సమన్వయ అధికారి జి. నాగభూషణం, డి.ఐ.ఓ నాగేశ్వరావు, జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ, కురుపాం సిడిపిఓ కే విజయ గౌరి, మహాత్మా జ్యోతిబా ఫులే రెసిడెన్షియల్ పాఠశాల బాలికలు, ప్రభుత్వ గిరిజన హాస్టల్ విద్యార్థులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానిక సిబ్బంది ఉన్నారు.

# మంత్రి సంధ్యారాణి కృషితో అభివృద్ధి పరుగులు

**– టిడిపి మండల అధ్యక్షుడు గూడెపు యుగంధర్**



**పాచిపెంట, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాలూరు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తోందని పాచిపెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడేపు యుగంధర్ స్పష్టం చేశారు. శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నుంచి సాలూరు నియోజకవర్గం లో గల పాచిపెంట, సాలూరు, మెంటాడ, మక్కువ మండలాలలో అభివృద్ధిలో పరుగులు తీస్తున్నాయన్నారు. ముఖ్యంగా పాచిపెంట మండలం అన్ని రంగాలలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇటీవల మంత్రి సంధ్యారాణి కృషితో సరాయి వలస ఆశ్రమ పాఠశాలలో డార్మెటరీ నిర్మాణం నిమిత్తం నాలుగు కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన వెల్లడించారు. అలాగే గిరిజన ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం డోలీ మోతలు లేకుండా పూడి నుంచి పనుకువలస గిరిజన గ్రామానికి రహదారి నిర్మాణం కోసం మూడు కోట్ల రూపాయలతో నిర్మాణం జరుగుతుందని అలాగే పాంచాలి నుంచి కూనం బందవలస గిరిజన గ్రామానికి మూడున్నర కోట్ల రూపాయలతో నాబార్డ్ నిధులు మంజూరైనట్టు ఆయన తెలిపారు. పల్లె పుష్కరిణి ద్వారా పాంచాలి శివాలయం అభివృద్ధి నిమిత్తం 40 లక్షలు రూపాయలు మంత్రి సంధ్యారాణి మంజూరు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా పనుకు వలస అడ్డు రోడ్డు నుంచి విశ్వనాథపురం మీదుగా గడి వలస వరకు 3.5 కోట్ల రూపాయలు రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినట్లు, ఆ పనులు సంక్రాంతి పండగ తర్వాత ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. పద్మాపురం జంక్షన్ నుంచి కొంతాము గిరిజన గ్రామం వరకు రహదారి అభివృద్ధి నిమిత్తం 3.5 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. పెద్దగెడ్డ కుడి కాలువ సమీపంలో పైపులైను ద్వారా మంచినీటి సౌకర్యం నిమిత్తం ప్రత్యేక పథకం నిర్మాణం కోసం 65 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని పనులు ప్రారంభిస్తారని పై పనులు మంజూరు పట్ల మంత్రివర్యులు సంధ్యారాణి కృషి ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖీ సూర్య నారాయణ మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని మంత్రి సంధ్యారాణి అభివృద్ధికి నడుము కట్టారని 200 కోట్ల రూపాయలతో రహదారులు నిర్మాణం చేపట్టారని, రైతు సేవ కేంద్రాలు నిర్మాణం చేపట్టారని పలు రకాల ప్రహరీ నిర్మాణాలు జరిగాయని ఏడాదిన్నర కాలం పాటు సాలూరు నియోజకవర్గం అభివృద్ధి పరుగులు తీస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధికి కేరాఫ్ మంత్రి సంధ్యారాణి అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు విషయంలో కొంతమంది రకరకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని,, ఎవరేమి అనుకున్నా అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని.. తుది నిర్ణయమని పాచిపెంట మండల పార్టీ అధ్యక్షులు గూడెపు యుగంధర్ స్పష్టం చేశారు. మరొక ముఖ్య విషయం ఏమిటంటే రానున్న స్థానిక ఎన్నికలలో ప్రజలంతా మన వైపే ఉన్నారని మనం బలపరిచిన అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఉపాధ్యక్షులు కొత్తల పోలినాయుడు, ప్రధాన కార్యదర్శి మతల బలరాం, యూత్ అధ్యక్షులు చల్ల కనకరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూసర్ల నర్సింగరావు, పిఎసిఎస్ అధ్యక్షులు మజ్జా రావు. ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండంగి చిరంజీవి,ఎం పీ టీ సి ఉమా,జనసేన పార్టీ ప్రతినిధి పలువురు కార్యకర్తలు అభిమానులు హాజరయ్యారు.

# జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన వారికి అభినందనలు



**నెల్లిమర్ల, డిసెంబరు 26, మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన వారిని యోగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బూర్లే శ్రీధర్ శుక్రవారం విజయనగరంలో అభినందించారు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగాసనాల పోటీలలో 14-18 విభాగంలో వై దినేష్ కార్తికేయ ప్రథమస్థానం సాధించారు. 30-40 విభాగంలో శివ కుమార్ ద్వితీయ స్థానం కైవసం చేసుకుని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 27, 28, 29 తేదిలలో బాపట్లలో నిర్వహించనున్న జాతీయ స్థాయి యోగా పోటీలలో రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని శ్రీధర్ చెప్పారు. యోగాతో సర్వరోగాలను నివారించొచ్చని చెప్పారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా యోగా ఉపాధ్యాయులు సన్యాసిరావు, సంతోషి భారతి, రవివర్మ, పైడిరాజు వారిని అభినందించారు.

# కొండగుంపాంలో సిపిఐ వందేళ్ల పండుగ



**నెల్లిమర్ల, డిసెంబరు 27, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం కొండగుంపాంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మొయిద పాపారావు జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సిపిఐ సమ సమాజ నిర్మాణం కోసం భూస్వాములకు జమీందారులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిందని అన్నారు. దేశంలో దున్నేవాడిదే భూమి అనే నినాదంతో పోరాడిన చరిత్ర ఎర్ర జెండాకు ఉందన్నారు. కమ్యూనిస్టులు పోరాటం ఫలితంగా భూ సంస్కరణలు చట్టం వచ్చిందని చెప్పారు. అలాంటి చట్టాలపై కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దాడి చేస్తూ కార్పొరేట్లకు ఈ దేశ సంపదను దోచి పెడుతుందని అన్నారు. అందులో భాగంగానే నిరుపేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టం కార్మికుల హక్కుల చట్టంను రద్దు చేస్తుందని అన్నారు. ఎర్రజెండా అండతో కార్మికులు నిరుపేదల పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాలి గౌరినాయుడు, యడ్ల పైడన్న, మొయిద ఆదినారాయణ, పోలిపల్లి సూరి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే ప్రతి కార్యకర్త వెంట మేముంటాం

## - సమన్వయంతో పనిచేసే వారికే గుర్తింపు - ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



**భోగాపురం, డిసెంబర్ 27: మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడికి కార్యకర్తకు గుర్తింపు ఎప్పుడూ లభిస్తుందని ప్రధానంగా బాధ్యతతో కూడిన పదవుల ద్వారా హెూదాతో పాటు పార్టీ క్షేమంపై దృష్టిపెట్టాలని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగారురాజు అన్నారు. తెదేపా విజయనగరం పార్లమెంట్ కమిటీలో నూతనంగా నియమితులైన పార్లమెంట్ అధికార ప్రతినిధి నీలపు అప్పలరామిరెడ్డి బంగార్రాజును, మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణను కలసి ఆశీస్సులు అందుకున్నారు. ప్రజాసేవే లక్ష్యంగా పార్టీ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బంగార్రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు పిడుగు తోటరావు, దాసరి అప్పలస్వామి, పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు, ఏఎంసీ డైరెక్టర్ గరి వెంకటరమణ, కవులవాడ ఎంపీటీసీ ప్రతినిధి కోరాడ రాము, తెలుగు యువత అధ్యక్షులు మౌళి వర్మ, మండల పార్టీ ఉపాధ్యక్షులు కోలా రామసూరి, తెలుగు యువత లోకేష్ బాబు, యూనిట్ ఇంచార్జి లు, కిలుము రామారావు, రమణ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్వర్గీయ నల్లి సూరిబాబు చిరస్మరణీయులు



**నెల్లిమర్ల, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జరజాపుపేట అభివృద్ధి ప్రదాత, కార్మిక సంక్షేమాభిలాషి స్వర్గీయ నల్లి అప్పల సూర్యనారాయణ (సూరిబాబు) చిరస్మరణీయులు అని నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. సూరిబాబు 7వ వర్ధంతి కార్యక్రమం జరజాపు పేట గ్రామంలో కుటుంబీకుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, కుటుంబీకులు గ్రామంలోని ఆటో స్టాండ్ కూడలి లో ఉన్న సూరిబాబు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉపాధ్యాయుడు మద్దిల సన్యాసిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వైస్ చైర్మన్ రామారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నెల్లిమర్ల జూట్ మిల్లు కార్మికుల కోసం ఆమరణ నిరాహారదీక్షకు కూర్చుని మిల్లు యాజమాన్యంతో పోరాడిన ఘనత సూరి బాబుది అని అన్నారు. దశాబ్దాల తరబడి పేదలకు ఉచిత వస్త్ర దానం చేసిన ఘనత కూడా ఆయనదేనని అన్నారు. నాటక రంగానికి ఆద్యుడిగా, కళాకారులకు ప్రోత్సాహకుడిగా ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. జరజాపు పేట గ్రామాభివృద్ధికి సూరిబాబు చేసిన సేవలు ప్రజలు మరిచిపోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అవనాపు సత్యనారాయణ, ఎం.ఎం. నాయుడు, నల్లి శ్రీను, తుమ్మ నారాయణమూర్తి, కాళ్ల సత్యవతి, నల్లి శేఖర్, కాళ్ల రాజశేఖర్, మద్దిల వాసు, తుమ్మ వెంకటరమణ, పెనుమత్స అప్పలరాజు, కిల్లంపల్లి రామారావు, పాండ్రంకి సత్యనారాయణ, సుంకర వాసుదేవరావు, సన్యాసిరావు, దుర్గారావు, ఎరుబోతు సన్యాసిరావు, అవనాపు మురళీక ృష?, ఆరిపాక శ్రీనివాసరావు,మద్దిల ప్రసాదు, తాలాడ మహేష్, మాత రామక ృష?, పసుమర్తి శ్రీనివాసరావు, సూరిబాబు కుమార్తె సత్యవతి, కనకల లోకేష్ స్థానికులు అభిమానులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన




**బాడంగి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** మండలంలోని పూడి వలస గ్రామంలో బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి. సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాడంగి పీఎం శ్రీ పాఠశాల ఉపాధ్యాయులు రవికుమార్, రామకృష్ణలు పాల్గొని సైబర్ మోసాలపై జాగ్రత్తలు వివరించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల సచివాలయంలో పరిశుభ్రం చేశారు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల అధ్యాపకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమగ్రశిక్ష అదనపు పథక సంచాలకుల ఆకస్మిక తనిఖీ



**బాడంగి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** స్థానిక పీఎం జడ్పీ పాఠశాలతో పాటు అనుబంధంగా నడుస్తున్న టైప్-4 కేజీబీవీ బాలికల వసతిగృహాన్ని సమగ్రశిక్ష అదనపు పథక సంచాలకులు డా. ఎ.రామారావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థుల పఠనం, వ్రాత, గణిత నైపుణ్యాలను పరిశీలించి అభ్యాస స్థాయిని అంచనా వేశారు. శాతం శాతం ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, 100 డేస్ ప్లాన్ సక్రమ అమలుపై సూచనలు చేశారు. వసతిగృహ సౌకర్యాలు, భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, దివ్యాంగుల భవిత కేంద్ర సేవలను మరింత విస్తరించాలని తెలిపారు.

## ఉన్నతం.. అంగన్వాడీ జీవితాల్లో మహోన్నతం

### - ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉన్నతీకరణ పత్రాలు స్వీకరణ



**భోగాపురం, డిసెంబర్ 27 (మేజర్ న్యూస్) :** కూటమి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రతి వ్యవస్థను చక్కదిద్దడమే తమ ధ్యేయమని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పేర్కొన్నారు. శుక్రవారం భోగాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో నిర్వహించిన అంగన్వాడి కేంద్రాల ఉన్నతీకరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 35 మినీ అంగన్వాడీ కేంద్రాలను ఉన్నతీకరణ చేస్తూ ప్రభుత్వ నిర్ణయానికి కేంద్ర నిర్వాహకులకు ఉన్నతీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థాయి పెంచడంతోపాటు అక్కడ సేవలు కూడా మెరుగ్గా ఉండాలని, భవిష్యత్తులో మినీ అంగన్వాడీ కేంద్రాలన్నీ ప్రధాన కేంద్రాలుగా మారుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పచ్చిపాల నాగలక్ష్మి, సీడిపిఓ వై. లావణ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, క్లస్టర్ ఇంచార్జి పల్లంట్ల జగదీష్, పళ్ళ రాంబాబు, సత్యనారాయణ, దల్లి శ్రీను, ఆయా సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 28న తెలగకులస్తుల ఆత్మీయ సదస్సు



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 26: మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల జాబితాలో తెలగ కులాల కుటుంబాలు దాదాపుగా దారిద్ర్యంలో మగ్గుతున్నారని, కుల వృత్తులకు తగిన ప్రోత్సాహంలేక, ఆర్థికంగా కుంటుపడి..పిల్లల విద్యాభివృద్ధికి కూడా అవకాశం లేని విధంగా ఈదశలో తెలగ కులస్తులకు బిసి రిజర్వేషన్ కల్పించి ప్రభుత్వం వారికి ఆర్థిక పరిపుష్టి కల్పించాలని ఉత్తరాంధ్ర తెలగ సంఘం అధ్యక్షుడు ఎజ్జు మురళి కోరారు. ఈమేరకు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉన్న తెలగకులస్తులందరూ ఏకధాటిపై నిలబడి ఈనెల 28వతేదీన విజయనగరం ధర్మపురి రోడ్‌లో ఉన్న వసంతవిహార్ వద్ద జరిగే ఆత్మీయ సదస్సుకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘ ఉపాధ్యక్షుడు అకిరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యలో వెనకడితే ఆర్థికంగా ప్రతీ వ్యక్తి కుదేలు అవుతాడని ప్రాథిమికంగా సరైన అవకాశాలు లేక ఎందరో వెనకబడ్డారని చెప్పారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పిడుగు సతీష్, కాసా రంగనాయకులు, కార్యదర్శి సిద్ధాబత్తుల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నెల్లిమర్ల మండల కార్యవర్గం ఏకగ్రీవం



**నెల్లిమర్ల, డిసెంబరు 26, మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ నెల్లిమర్ల మండల కార్యవర్గానికి శుక్రవారం ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. ఆ సంఘం జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికకు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస రావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికలలో గౌరవ అధ్యక్షులుగా గాడు పరమేశ్వరరావు, అధ్యక్షులుగా మద్దిల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా జిపి నాయుడు(మధు), సహాధ్యక్షులుగా ఎస్.రాజేంద్ర ప్రసాద్, ఆర్ చంద్రకళ కోశాధికారిగా సుంకరి చలపతి రావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా బి రామారావు సిపియస్ కన్వీనర్‌గా కె.సత్తిబాబు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు పతివాడ త్రినాథ్, పొట్నూరు వాసుదేవరావు అభినందించారు.

## పదో తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించిన ఎంఈఓ : త్రినాథ రావు



**తెర్లాం డిసెంబర్ 26 మేజర్ న్యూస్ :** పెరుమాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను మండల విద్యాశాఖ అధికారి జె.త్రినాథరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందరరేగా తరగతి గదికి వెళ్లి విద్యార్థులు ఏ విధమైన ప్రిపరేషన్ తీసుకుంటున్నారు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా 10వ తరగతి శత శాతం ఉత్తీర్ణత కోసం విద్యార్థులు శక్తి వంచన లేకుండా బాధ్యతగా చదివి ఉత్తీర్ణత శత శాతం వచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు విద్యాశాఖ అధికారి జే త్రినాథ రావు సూచించారు. అదేవిధంగా వారిలో సత్ప్రవర్తన క్రమశిక్షణ కలిగి ఉండేలా వారిని తయారు చేయాలన్నారు. తరగతులకురాని విద్యార్థుల పైన దృష్టి సారించి వారిని తరగతులకు వచ్చే విధంగా చూడాలని మరోసారి సూచించారు ఈ సందర్భంగా ఆయనతో పాటు ప్రధానోపాధ్యాయులు మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు చప్ప నాగేశ్వరరావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా షహీద్ ఉద్దం సింగ్ జయంతి వేడుకలు



**బాడంగి, డిసెంబర్ 26 (మేజర్ న్యూస్) :** మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో భారత స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ ఉద్ధం సింగ్ జయంతి వేడుకలను ఐసిడిఎస్ పిఓ వరహాలమ్మ ఆదేశాల మేరకు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను బాడంగి సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె. గౌరమ్మ, రామచంద్రపురం సెక్టార్ సూపర్వైజర్ వై.వి. నాగమణి, రేజరు సెక్టార్ సూపర్వైజర్ ఏ.శ్రీదేవి ఆధ్వర్యంలో ఆయా కేంద్రాల్లో వేరువేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా షహీద్ ఉద్ధం సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, జలియన్‌వాలాబాగ్ మారణహోమానికి ప్రతీకారంగా బ్రిటిష్ పాలకులపై పోరాడి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుడు షహీద్ ఉద్ధం సింగ్ అని పేర్కొన్నారు. ఆయన చేసిన త్యాగం యువతకు ఎప్పటికీ సూార్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ వర్కర్లు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ పరిరక్షణ కోసం నేటి బాలలు పాటుపడాలి



**గుర్ల,డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** ధర్మ పరిరక్షణ కోసం నేటి బాలలంత పాటుపడాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పోలిపల్లి కనకరాజు విద్యార్థులకు సూచించారు,శుక్రవారం వీరబాల దివస్ కార్యక్రమంలో భాగంగా కలవచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందరరేగా ఆయన విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ చరిత్రలో అనేకమంది భరతమాత స్వేఛ్ఛా సంస్కృతి యొక్క రక్షణ కోసం అనేకమంది ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. అదే కోవలో పెద్దలే కాదు చిన్నారులు కూడా ఉన్నారని తెలిపారు.బాబా జోరావ్ సింగ్, బాబా ఫతేసింగ్ 10వ గురువైన గురు గోవింద్ సింగ్ చిన్న కుమారులు ధైర్య సాహసాలని త్యాగ నిరీతిని స్మరించుకుంటూ నేడు వీరబాల్ దివస్ జరుపుకుంటున్నామని తెలిపారు.ఇదే సూార్తితో నేటి యువతీ,యువకులంతా నీతి నిజాయితీ,క్రమశిక్షణ తో మలుచుకొని మంచి విద్యను అభ్యసించాలని కోరారు. నేటి యువతీ అంతా పెడదారిని పడుతున్నారని వారి జీవితాలు చిన్నాభిన్నమవుతున్నాయని విచారణ వ్యక్తం చేశారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తున్నారని చెబుతూ చదువుకున్న యువతీ,యువకులకు అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకొని అభివ ృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితంగా జీవించడానికి పర్యావరణ దినోత్సవాల క్యాలెండర్



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 26: మేజర్ న్యూస్ :** పర్యావరణ హితంగా జీవించడానికి పర్యావరణ దినోత్సవాల క్యాలెండర్ ఉపకరిస్తుందని విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పల్లి నల్లనయ్య పేర్కొన్నారు. ఈమేరకు ఆయన శుక్రవారం ఉదయం విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జిఒ ముద్రించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవాల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 25 సంవత్సరాలుగా పర్యావరణ దినోత్సవాల క్యాలెండర్ ముద్రించడం ఆనందదాయకమని చెప్పారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ రిసోర్స్ సెంటర్ ద్వారా అన్ని విద్యాసంస్థలకు అవసరమైన పర్యావరణ సమాచారం కూడా అందజేస్తుం దని, దీనిని విద్యా సంస్థలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అప్పలరాజు, ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, విజయ నగరానికి చెందిన టెర్రస్ ఉద్యాన్ గ్రూప్ ప్రతినిధులు లలిత, దివ్య, రమేష్‌లు, యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ ఎన్జిఓ అనకాపల్లి జిల్లా హెచ్ఆర్డి ట్రైనర్ ఐ.కృష్ణకుమారి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జేవి రత్నం, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## వృత్తినే దైవంగా భావించి ముందుకెళ్దాం



**భోగాపురం, డిసెంబర్ 27: మేజర్ న్యూస్ :** వృత్తినే దైవంగా భావించి బాధ్యతతో నమ్మి ఇచ్చిన నాయకత్వానికి న్యాయం చేస్తానని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు అన్నారు. భోగాపురం మండలం సవరవిల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బలగ జనార్ధన అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు, పిఆర్సి రెండు విడతల కరువు భత్యం, వి.ఆర్ తదితర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలియజేశారు. సంఘ భలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఎలాంటి లోటుపాట్లు ఉన్న ఎప్పటికప్పుడు సరి చేస్తూ మీ అందరి సహకారంతో ముందుకు వెళ్లడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రవీంద్రనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు ఆరిక తోట చంద్రమౌళి, రావాడ, పోలిపల్లి, తూడెం ప్రధానోపాధ్యాయులు ఎంఎ సూర్యనారాయణ, వైదా శ్రీరామ్, వి.అప్పన్న తదితర పిఆర్టియు నాయకులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి నప్పుడే ఉత్తీర్ణత సాధిస్తారు "డీఈవో"



**గుర్ల,డిసెంబర్ 26 మేజర్ న్యూస్ :** క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి నప్పుడే తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధిస్తారని జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యం నాయుడు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం తెట్టంగి జిల్లా పరిషత్ పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థుల్లో నైపుణ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. 6వ తరగతి, 7వ తరగతి విద్యార్థులనులను వివిధ ప్రశ్నలు అడిగి సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులను సిలబస్ వారిగా వివిధ ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఉపాధ్యాయులకు వంద రోజులు యాక్షన్ ప్లాన్ గురించి సూచనలు జారీ చేసారు. 10వ తరగతి లో శతశాతం ఉత్తీర్ణతకు కృషి చెయ్యాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.ఇప్పటినుండి విద్యార్థిని విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలు చేరుకుంటారని సూచించారు.టీవీలు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు.లేదంటే చదువులో ఇబ్బందులు తలెత్తతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధి ఎస్.భాను ప్రకాష్ ప్రధానోపాధ్యాయులు ఆర్.సంగమ్ నాయుడు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ ఆదిత్య పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా వీరబాల దివాస్



**నెల్లిమర్ల, డిసెంబరు 26, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల శ్రీ ఆదిత్య పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం ఘనంగా వీరబాల దివాస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ, మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను పాటించాలని కోరారు. మన దేశంలో సిక్కులు వీరబాల దివాస్ ని జరుపుకుంటారని చెప్పారు. సిక్కు గురువులలో చివరి పదవ గురువు గురుగోవింద్ సింగ్ జీ‌లనుగురు కుమారులు వీర మరణానికి వారి ధైర్యాన్ని త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుతారని వెల్లడించారు. పాఠశాల డైరెక్టర్ వసాది సూరిబాబు, ప్రిన్సిపాల్ అమృత, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు దోమ కామేశ్వరి, రాజాణ రమణ, వీరబాల దివాస్ ఎగ్జిబిషన్ ఇన్చార్జ్ బొబ్బాది సాయి, నాయకులు సురాల సూర్యనారాయణ, మోహనరావు, కృష్ణారావు, నడిపేన నారాయణమూర్తి, నాగార్జున, డి.శ్రీను పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పారా బ్యాడ్మింటన్ ఛాంపియన్ ప్రేమ్ చంద్‌కు అభినందన



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** ఇటీవలే దుబాయిలో జరిగిన అంతర్జాతీయ యూత్ ఏషియన్ పారా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలలో విజయనగరం జిల్లా, వేపాడ మండలం, రామస్వామి పేట కు చెందిన పొట్నూరు ప్రేమ్‌చంద్ సింగిల్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి అటు భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లాకి పేరు ప్రఖ్యాతలు సాధించిపెట్టిన పొట్నూరు ప్రేమ్ చంద్ ను పట్టణములోని పుణ్యగిరి వద్ద గల వెంకటేశ్వర స్వామి మందిరం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే ఇందుకూరి రఘురాజు అభినందించారు.ఎస్ కోట కేంబ్రిడ్జి పాఠశాలలో వేసవి బాడ్మింటన్ శిక్షనా శిబిరంలో 2020 సంవత్సరంలో కోచ్ వద్ద శిక్షణ ప్రారంభించిన ప్రేమ్ చంద్ వెనుదిరిగి చూడకుండా విశాఖపట్నంలో కోచ్ ఉదయ్ భాస్కర్ నవీన్ కుమార్ ల పర్యవేక్షణలో రాదుదేరి అంతర్జాతీయ వేదికపై ఛాంపియన్ గా నిలిచాడు. ప్రేమ్చండ్ కు గిరీష్ కుమార్ అన్ని విధాలుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు డాక్టర్ పి. శ్రీరాములు తెలిపారు.

## గాడి అప్పారావును పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామేశ్వరరావు



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాడి అప్పారావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసినదే పట్టణములోని సాయి కృష్ణ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న గాడి అప్పారావును సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి కామేశ్వరరావు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం అప్పారావు ఆరోగ్య పరిస్థితి గురించి ఆసుపత్రి డాక్టర్ త్రినాథ్ ఆయన మాట్లాడారు ఆయన వెంట సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.భీముడు ఉన్నారు.

# సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు

**– సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు ప్రాధాన్యత ఇవ్వాలి**




**రామభద్రపురం, డిసెంబరు 26 (మేజర్ న్యూస్) :** సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని మండల అభివృద్ధి అధికారి ఎం. రత్నం హెచ్చరించారు. మండల పరిధిలోని కొట్టక్కి సచివాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా గ్రీవెన్స్ ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే పంచాయతీలో పారిశుధ్యం, మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. గ్రామ పంచాయ తీ బలోపేతం చేసే విధంగా ఆదాయమార్గాలు పెంచుకునేవాటిపై దృష్టి సారించాలన్నారు. ఇళ్ల పన్నుల వసూళ్ల లక్ష్యాలు పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం సచివాలయ రికార్డులను పరిశీలించారు. సచివాలయ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆకుల ప్రవీణ్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జన్నివలస గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. కూలీల హాజరు శాతం అడిగి తెలుసుకున్నారు. మస్టరు రికార్డులు పరిశీలించారు. వేతనదారుల సంఖ్య పెంచాలని తెలిపారు. అలాగే ఉపాధిహామీ పథకం లక్ష్యాలు పూర్తిచేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి పథకం సిబ్బంది పాల్గొన్నారు.

# మన అప్రమత్తతే నేరాల నివారణ మార్గాలు



**గుర్ల,డిసెంబర్ 26 మేజర్ న్యూస్ :** మన అప్రమత్తత నేరల నివారణ మార్గాలని ఎస్సై పి.నారాయణ రావు విద్యార్థులకు సూచించారు.శుక్రవారం గుర్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కలవచర్ల జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థులకు నేరాలనియంత్రణ,గుడ్ అండ్ బాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్ పాల్పడితే శిక్షార్హులవుతారని దీనికి దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థినిలు గుడ్ టచ్ అండ్ బాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని అటువంటి వారిపై వెంటనే పోలీసులుగాని తల్లిదండ్రులకు గాని తెలియజేయాలన్నారు.అలాగే మహిళలపై నేరాలు, వాటి నివారణ మార్గాలు,బాల్యవివాహాల వలన జరిగే దుష్పరిణామాలుపై అవగాహన కల్పించారు చట్టపరమైన శిక్షలు గురించి స్పష్టంగా వివరిస్తూ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని,ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో నేరాల నియంత్రణకు తోడ్పడతాయని,సమాజం సురక్షితంగా మారేందుకు ప్రతీ ఒక్కరి సహకారం అవసరమన్నారు.

అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ధైర్యంతో పాటు చట్టంపై అవగాహన పెంపొందించుకోవచ్చునని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల సిబ్బందివిద్యార్థులు పాల్గొన్నారు.

## పిఆర్టియు భోగాపురం మండల నూతన కార్యవర్గం : అధ్యక్షులుగా ఇ.వై.కిషోర్



**భోగాపురం, డిసెంబర్ 27: మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తిలో వస్తున్న సమస్యల పరిష్కారానికి, సంఘ ఐక్యతకు పిఆర్టియు నాయకత్వం తీసుకుంటున్న ప్రణాళికలు ఎంతైనా ఉపయోగకరంగా ఉంటాయని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు అన్నారు. భోగాపురం మండలం సవరవిల్లి ఉన్నత పాఠశాలలో భోగాపురం మండల నూతన కార్యవర్గ ఎంపిక శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా ఈ వై కిషోర్ ప్రధాన కార్యదర్శిగా డి. ఈశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షునిగా డి.భానుమూర్తి, ఉపాధ్యక్షునిగా సిహెచ్.రవి ప్రసాద్, కార్యదర్శిగా ఎన్. నారాయణమూర్తి ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా బలగ. జనార్ధన నాయుడు, వి.వి.ఎన్.ఆర్.మూర్తి, పి.గౌరీశంకర్రావు, ఎం శ్రీనివాస్ ఎంపికయ్యారు. వీరిని జిల్లా, మండల పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు అభినందించారు.

## బొబ్బిలి మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే బేబీనాయన

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా త్వరితగతిన సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం: ఎమ్మెల్యే బేబీనాయన**



**బొబ్బిలి (మేజర్ న్యూస్) :** బొబ్బిలి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం శాసనసభ్యులు ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రీవెన్స్ నిర్వహించారు. పలు సమస్యలపై వివిధ వార్డులకు చెందిన ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ అర్జీలను ఎమ్మెల్యేకి అందజేయగా, తక్షణమే సమబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం, ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రధానంగా మున్సిపల్ శాఖకు మరియు విద్యుత్ శాఖకు సంబంధించి ఎక్కువ అర్జీలు వచ్చినట్లు తెలిపారు..ఒకటి రెండు వారాల గడువులో ఈరోజు గ్రీవెన్స్ కు వచ్చిన 87 అర్జీల పరిష్కారం జరుగుతుందని, అందుకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు.. జిల్లా అధికారుల స్థాయిలో మరియు రాష్ట్ర అధికారుల స్థాయిలో పరిష్కారం కావలసిన వాటికి కొంత సమయం పడుతుందని తెలిపారు.ఈ గ్రీవెన్స్ లో మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ కుమార్, కమిషనర్ ఎల్ రామ లక్ష్మి,తహశీల్దార్ ఎం శ్రీను, ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ పిఒ విజయలక్ష్మి, పట్టణ సిఐ కె.సతీష్ కుమార్, విద్యుత్ శాఖ, హౌసింగ్, మున్సిపల్ శాఖ, ఇరిగేషన్ మొదలగు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘంటసాల జయంతి వేడుకల్లో పాల్గొన్న రావుపల్లి కళాకారులు

### సూర్యనారాయణశర్మ, అప్పలనాయుడు, శంకర్రావు





**గరుగుబిల్లి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** పాలకొండ పట్టణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఘంటసాల వెంకటేశ్వరరావు 14వ జయంతి వేడుకల్లో మండల పరిధి లోని రావుపల్లి గ్రామానికి చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామం నుండి శ్రీఉమా రామలింగేశ్వర భజన మండలి గురువు అయినటువంటి బంకుపల్లి సూర్యనారాయణశర్మ, గ్రామ పంచా యతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు(మహేష్) ఆధ్వర్యంలో కలాభి మానులు బోను అప్పలనాయుడు, తాలాబత్తుల శంకర్రావు, సంగపు సింహాచలం,మర్రాపు బలరాంనా యుడు,చింతాడ తబిటాచారి, చింతాడ అనంతాచారి, చింతాడ రుద్రకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఘంటసాల 14వ జయంతి వేడుకలు సందర్భంగా నిర్వహించిన పాటల పోటీల్లో ఘంట సాల పాడినటువంటి పాటలను ఆలపించారు.ఈసందర్భంగా నిర్వాహకులు బంకుపల్లి సూర్య నారాయణశర్మ తదితరులను సన్మానించడంతో పాటు మెమోం టోలను అందజేశారు.

## హిందూస్తాన్ షిప్‌యార్డ్ సౌజన్యంతో ఫైలేరియా బాధితులకు చెప్పులు,సెల్‌కేర్ కిట్స్ పంపిణీ

**- జిల్లాలో 360 మందికి పంపిణీ**

**- స్వయం సంరక్షణ పద్ధతులతో బోధ వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చు**

**- డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు**



**పార్వతీపురం,డిసెంబర్26: మేజర్ న్యూస్ :** హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ మరియు లెప్రా సొసైటీ సౌజన్యంతో ఫైలేరియా బాధితులకు చెప్పులు, స్వయం సంరక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహించారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా ఎస్. భాస్కరరావు ఆధ్వర్యంలో స్థానిక డిఈఐసి కేంద్రంలో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ స్వయం సంరక్షణ పద్ధతులు పాటించటం ద్వారా బోధ వ్యాధి తీవ్రత తగ్గించవచ్చని తెలుపుతూ వాటిని వినియోగించే పద్ధతులపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఎప్పటికపుడు సర్వే చేపడుతూ ఫైలేరియా లక్షణాలు సత్వరమే గుర్తించాలని,సంబంధిత శాఖల సమన్వయంతో మురుగు నీటి నిల్వలు లేకుండా కార్యాచరణ చేయాలన్నారు. ప్రజారోగ్యం ద ృష్ట్యా ఉపకరణాలను అందజేసిన హిందుస్థాన్ షిప్ యార్డ్ వారికి అభినందనలు తెలియజేశారు.కిట్లు ను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని రోగులకు సూచించారు. జిల్లాలో మొత్తం 360 మంది ఫైలేరియా బాధితులకు చెప్పులు,కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డా. టి. జగన్ మోహనరావు, డా ఎం. వినోద్ కుమార్ ,డా. పిఎల్. రఘు కుమార్,డా.కౌశిక్,జిల్లా మలేరియా కన్సల్టెంట్ రామచంద్రరావు,వైద్యాధికారులు, లెప్రా సొసైటీ ఫండ్ రైజింగ్ ఎగ్జిక్యూటివ్ లెంక రమణ, ఫిజియోతెరిపిస్ట్ డా.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# శంబర జాతరలో ఆశీలు వసూళ్లకు బహిరంగ వేలం పాట

**ఈనెల 31 తేదీ ఉదయం 11 గంటలకు పంచాయితీ కార్యాలయం వద్ద పాట నిర్వహణ - ప్రకటనలో పేర్కొన్న డిప్యూటీ ఎంపీడీవో ఎన్ సూర్యనారాయణ**





**మక్కువ, డిసెంబర్ 26 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, శంబర శ్రీ శంబర పోలమాంబ జాతర సందర్భంగా ఆషీలు వసూళ్లకు బహిరంగ వేలం పాట నిర్వహించ నున్నట్టు మక్కువ మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవో, ఎన్.సూర్య నారాయణ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఈనెల 31వ తేదీన ఉదయం 11 గంటలకు శంబర గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహిస్తున్నట్టు తమ ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 26, 27, 28 ప్రధాన జాతర మూడు రోజులతో పాటు, ఫిబ్రవరి 3వ తేదీన జరగనున్న మారు జాతర , మిగిలిన ఎనిమిది వారములు పాటు జరుగనున్న నేపథ్యంలో దుఖాణాలు , వాహనాలు ,సర్కస్ నుంచి ఆశీలు వసూళ్ళు హక్కుల పొందుటకు వేలం పాట నిర్వహిస్తున్నట్టు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పార్వతీపురం డివిజనల్ పంచాయతీ అధికారి నిర్ణయించిన ధర ప్రాప్తి మేరకు నిబంధనలు అనుసరించి బహిరంగ వేలం పాట నిర్వహించబడునని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పాటలో పాల్గొనటకు ఆసక్తి గల వారు నియమ నిబంధనలకు లోబడి వేలం పాటలో పాల్గొనవలసినదిగా ఆయన కోరుతున్నారు.

**నిర్వహించనున్న వేలం పాట వివరాలు :** జాతరలో ఏర్పటు చేయు తాత్కలిక దుఖాణల నుండి ఒక్కంటికి రెండు వందల రూపాయలు, సర్కస్ వగైరాల నుండి రెండు వేల రూపాయలు, పార్కింగు ప్రదేశంలో నిలుపుదల చేసిన ద్విచక్ర వాహనముల ఒక్కంటికి నుండి 20 రూపాయలు, నాలుగు చక్రాల వాహనాలకు 50 రూపాయలు ఆటోలకు 30 రూపాయలు వసూళ్ళ చేసుకోవాల్సి వుందని పేర్కొన్నారు. ఇందు వేలం పాట ప్రతులను జిల్లాలో అన్ని కార్యాలయాల్లో అతికించడం జరిగిందని మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవో, ఎన్.సూర్యనారాయణ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామ"ముస్తాబు"విజయవంతంకు కృషి చేయాలి : ఎంపీపీ ఉరిటి రామారావు వెల్లడి




**గరుగుబిల్లి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల పరిధిలో "ముస్తాబు" కార్యక్రమమును విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు.మండల పరిధి లోని మరుపెంట గ్రామ పంచాయతీ గొల్లవానివలస గ్రామములో శుక్రవారం గ్రామం"ముస్తాబు"కార్యక్రమంపై గ్రామపంచాయతీ కార్యదర్శి మరడాన భార్గవ్ కుమార్ ఆధ్వర్యం లో గ్రామ సభను నిర్వహించారు. గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామ ముస్తాబు కార్యక్రమం నిర్వహించా లని ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు మండల పరిధిలోని గొల్లవానివలస గ్రామంలో నిర్వహించిన కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ ఉరిటి రామారావు మాట్లాడారు. పాఠశాలలో ప్రవేశపెట్టిన ముస్తాబు కార్యక్రమం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకర్షి తులై రాష్ట్రం వ్యాప్తంగా కార్యక్రమమును అమలు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ముస్తాబు కార్యక్ర మంలో భాగంగా ప్రతి ఇంట్లో చేతులు కడుక్కునే కార్యక్రమమును పక్కాగా నిర్వహించాలని కోరారు. ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమం ప్రతి కుటుంబ బాధ్యతని పిల్లలకు మంచి అలవా ట్లును నేర్పించాలన్నారు.మరుపెంట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల మాట్లాడుతూ గ్రామ ముస్తా బు కార్యక్రమమును అందరి సహ కారంతో విజయవంతం చేస్తామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, గొల్లవానివలస మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొత్స రవికుమార్,గ్రామ పంచాయతీ కార్యదర్శి మరడాన భార్గవ్ కుమార్, వెలుగు సిసి బొంగు రామినాయుడు, ఉపాధి హామీ పథకం సాంకేతిక సహా యకులు కొట్నాన నిర్మల, గ్రామస్తు లు తూముల శేఖర్‌తో పాటు వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం



**గరుగుబిల్లి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం మండల స్థాయి అధికారులతో సమిక్ష సమా వేశమును నిర్వహించనున్నా మని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.మండల పరిధిలోని ఆయా శాఖల పరిధిలోని జరుగు తున్న పలు కార్యక్రమాలకు సంబం ధించి ఈసమిక్ష సమావేశంలో చర్చిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు ఆయా శాఖల పరి ధిలో ప్రస్తుతం చేపడుతున్న అలాగే చేపట్ట బోయే కార్యక్రమాలపై ఈ సమిక్ష సమావేశంలో చర్చించనున్నా మని పేర్కొన్నారు. గ్రామ ముస్తాబు పరిసరాల పరిశుభ్రత, గ్రామ పంచాయతీల పరిధిలో ప్లాస్టిక్ నిషేధం, ఫ్రైడే డ్రైడే తదితర కార్యక్రమాలపై సమిక్షా సమావేశంలో చర్చినీచ నున్నామని ఎంపీడీవో పైడి తల్లి పేర్కొన్నారు. ఈమేరకు ఈసమీ క్ష సమావేశంకు మండల స్థాయి అధి కారులు విధిగా హాజరు కావాల్సి ఉందని తెలిపారు.

# "ముస్తాబు" కార్యక్రమం పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి

**గరుగుబిల్లి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చినగు డబ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అమ లు చేస్తున్న ముస్తాబు కార్యక్రమము ను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి పరిశీ లించారు.పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ముస్తాబు కార్యక్ర మమును మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మరి యు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్లో ప్రతి రోజు నిర్వహిస్తున్నారు. ఈమేరకు"ముస్తాబు"కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు వస్తున్న విద్యా ర్థులు చక్కగా ఉండేలా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఉపాధ్యా యులు ఎంపీడీవో పైడితల్లికి తెలియ జేశారు.అదే విధంగా విద్యార్థులు భోజనాలు ముందు చేతులు శుభ్రం చేయించడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేప ట్టాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమం లో గ్రామ పంచాయతీ సర్పంచ్ ముదిలి దుర్గాప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు,గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యలు పరిష్కరించేందుకే రీ సర్వే

– జనవరి 2 వ తేదీ నుండి శంబరలో ఏజ్ 4 రీ సర్వే – రైతుల తమ భూముల సంబంధించిన హక్కు పత్రాలు సిద్ధం చేసుకోవాలి – రీ సర్వే అవగాహన కార్యక్రమంలో తహాశీల్దార్ కె భరత్ కుమార్






**మక్కువ, డిసెంబర్ 26, (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీసర్వే ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మక్కువ మండల తహాశీల్దార్ కింతల భరత్ కుమార్ రైతులకు సూచించారు. త్వరలో శంబర ,కొండపల్లి వలస రెవిన్యూ గ్రామాల్లో ప్రారంభం కానున్న ఫేజ్ 4 రీ సర్వే పై శుక్రవారం సాయంత్రం రైతులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రీసర్వే కార్యక్రమం చేపడుతుందని తెలిపారు.

భూ సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వే ను రైతులు సద్విని చేసుకోవాలని ఆయన కోరారు. జనవరి 2వ తేదీ నుండి శంబర , కొండపల్లి వలస రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే ప్రారంభమవుతున్నట్టు ఆయన తెలిపారు. ఫేజ్ 4 రీ సర్వే కి ఆరు మాసాలు గడువు ఇవ్వడంతో భూ సమస్యల పరిష్కారానికి మంచి అవకాశమని ఆయన వివరించారు. బ్లాక్‌ల వారీగా చేపట్టనున్న రీ సర్వే సమయంలో రైతులకు ముందుగా సమాచారం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. సర్వే బృందం, రైతులకు సంబంధించిన భూమిమ్మీదకి వచ్చే సమయానికి సంబంధిత రైతులు తమ భూ హక్కు పత్రాలను సిద్ధం చేసుకోవాలని వివరించారు. వెబ్ ల్యాండ్ లో నమోదు కానీ భూములు సంబంధించిన హక్కు పత్రాలు రైతులు సర్వే బృందానికి చూపించాలని సూచించారు.

కొంతమంది రైతులు డీ పట్టాలు పొంది ఉన్నప్పటికీ , వెబ్ ల్యాండ్ నమోదు గాని రైతులు రీ సర్వేలో తమ భూములను వెబ్ లాండ్ లో నమోదు చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఉమ్మడి భూ హక్కులకు సంబంధించిన వారసత్వ కుటుంబీకులు తమ భూములకు సంబంధించిన హక్కు పత్రాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు తమ భూ సమస్యల గూర్చి తహాశీల్దార్ భరత్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి రీ సర్వే పై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి రెవిన్యూ సిబ్బంది గ్రామ పెద్దలు , రైతులు పాల్గొన్నారు.

## అంటి పేటలో ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమం



**సీతానగరం డిసెంబర్ 26, (మేజర్ న్యూస్) :** మండల లో అంటి పేట పంచాయతీలో శుక్రవారం ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఫ్రైడే..డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రం గా ఉంచాలని, రోడ్లపై చెత్త వేయరాదని సూచించారు. ప్రతీ ఇంటి వారు తడి చెత్త , పొడి చెత్త వేయడానికి డస్ట్ బిన్లు ఉపయోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడరాదనీ, దోమల వ్యాప్తిని అరికట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి పి శశిభూషణ్ తో పాటు సచివాలయ సిబ్బంది , అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి నిల్వలు దోమలకు ఆవాసం కారాదు

### వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జోత్స్న

### కార్యదర్శి నీరస రవికుమార్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే

**గరుగుబిల్లి, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** దోమలు వ్యాప్తికి నీటి నిల్వలు ప్రధాన కారణమని ఈమేరకు ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రైడే ను పాటిం చాలని మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జోత్స్న అన్నారు.మండల పరిధిలోని శివ్వాం గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయల పోలమ్మ, గ్రామపంచాయతీ కార్య దర్శి నీరస రవికుమార్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే తో పాటు గ్రామ"ముస్తా బు"కార్యక్రమంను నిర్వహించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి నీరస రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ర్యాలీలో కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.అనంతరం మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్ట డం జరుగుతోందని పేర్కొ న్నారు.పంచాయతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేలా పూర్తిస్థాయి లో పారిశుధ్యం మెరుగు పరిచేం దుకు చర్యలు చేపట్టాలన్నారు. సర్పంచ్ రాయల పోలమ్మ మాట్లాడుతూ పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించడం జరుగుతుందని తెలిపారు.పక్కా కాలువల్లో పూడికలు, తొలగింపు పనులు చేపట్టడంతో పాటు గ్రామ పంచాయతీ శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగిం చేందుకు చర్యలు చెప్పారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నీరస రవి కుమార్, పల్ల మోహనరావు,రాయల పెంటయ్య,సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది గుమ్మిడి మహాలక్ష్మి, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి రాష్ట్ర అధ్యక్షులును కలిసిన తాడంగి సునీత



**పాలకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బిజెపి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాదవ్‌ను రాష్ట్ర కార్యదర్శి తాడంగి సునీత మర్యాద పూర్వకం గా కలిశారు. శుక్రవారం రాష్ట్ర గిరిజన మోర్చా నాయుకులు లతో సమావేశం లో పాల్గొన్న ఆమె బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌ను, రాష్ట్ర సంఘటా మంత్రివర్యులు మధుకర్ జి.గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావును కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తానని అన్నారు.

## గ్రామ"ముస్తాబు"విజయవంతం కృషి చేయాలి : ఎంపీడీవో



**సీతానగరం డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల పరిధిలో "ముస్తాబు" కార్యక్రమమును విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని అంటి పేట గ్రామ పంచాయతీలో శుక్ర వారం గ్రామం" ముస్తాబు"కార్యక్రమంపై గ్రామపంచాయతీ కార్యదర్శి పి.శశిభూషణ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ అలాగే మనోహరంగా ఏర్పడి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని నిర్వహించిన కార్యక్ర మంలో పాల్గొని ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ మాట్లా డారు గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామ ముస్తాబు కార్యక్రమం నిర్వహించా లని ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అలాగే పాఠశాలలో ప్రవేశపెట్టిన ముస్తాబు కార్యక్రమం అమలు చేయడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో గ్రామ ముస్తాబు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో చేతులు కడుక్కునే కార్యక్రమమును పక్కాగా నిర్వహించాలని ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమం ప్రతి కుటుంబ బాధ్యతని పిల్లలకు మంచి అలవాట్లును నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమమును అందరి సహ కారంతో విజయవంతం చేయాలని కోరారు. పంచాయతీ సిబ్బందితోపాటు సచివాలయ, వైద్య, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేనలో జమ్ము శ్రీను చేరిక..



**విజయనగరం టౌన్, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నడిపేన శ్రీనివాస్ రావు (జమ్ము శ్రీను), ఆయన కుమార్తె విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నడిపేన శశి భార్గవి జనసేన పార్టీలో చేరనున్నట్టు ప్రకటించారు. ఈనెల 28న విజయనగరం మోసానికి టెంపుల్ లో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్, జిల్లా జనసేన పార్టీ ఇంచార్జి పాలవలస యశస్విని ల సమక్షంలో పార్టీలో చేరనున్నట్టు జమ్ము శ్రీను పేర్కొన్నారు. శుక్రవారం ఒక ప్రైవేట్ హొటల్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయనతో పాటు పార్వతీపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఆదాడ మోహన్ రావు తదితరులతో కలిసి జమ్ము శ్రీను మాట్లాడారు. తాను గత 33ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ అనేక పదవులు నిర్వహిస్తూ రాత్రి పగలు తేడా లేకుండా ప్రజలకు నిత్యం అనేక సేవలు అందించానని గుర్తు చేశారు. రాజకీయంగానే కాకుండా క్రీడలు, సాంస్క ృతిక అసోసియేషన్ల అధ్యక్షుడిగా కూడా తన సేవలను అందించినట్టు తెలిపారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో వివాద రహితునిగా, తాను పని చేసిన పార్టీకి బద్ధుడునై విధేయతతో కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్ష పదవులు వరకు సేవలు అందించానని తెలిపారు. ఏడాది క్రితం వరకు వైసీపీలో ఉంటూ తన కుమార్తె శశి భార్గవి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పని చేసిందని, తాను కూడా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలకు ఆకర్షితురాలై జనసేనలో చేరాలని నిర?యించుకుందన్నారు. దాంతో ఏడాది క్రితం వైసీపీను వీడిన మేము జనసేనలో చేరాలనుకున్నప్పటికీ వ్యాపార కార్యకలాపాల్లో బిజీగా ఉండడం వల్ల ఆలస్యం జరిగిందన్నారు. ఐతే పవన్ కళ్యాణ్ చరిష్మా వల్ల టీడీపీ రెండు సార్లు అధికారంలోకి రావడంతో పాటు, తాను పోటీ చేసిన రెండు చోట్లా ఒక ఎన్నికల్లో ఓడిపోయి అనేక అవమానాలకు గురైనప్పటికీ తన ఆశయాలను వీడకుండా, పట్టుదలతో మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాలను గెలుచుకోవడం మాకు పవన్ కళ్యాణ్ పట్ల స్ఫూర్తిని కలిగించిందన్నారు. అందుకే తాను, తన కుమార్తెతో పాటు మా అనుచర వర్గ ఎంపీటీసీలు, సర్పంచ్ లు కూడా జనసేనలోకి రావాలని నిర?యించుకున్నారని తెలిపారు. ఐతే స్థానిక ఎన్నికల్లో తమకు జనసేన తరుపున సీట్లు ఇప్పిస్తామన్న హామీను వారు కోరగా, అది సాధ్యపడదని, పార్టీలోకి చేరిన తర్వాత ఆ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేయాలని తాను వారికి సూచించినట్టు జమ్ము శ్రీను పేర్కొన్నారు. దీంతో 28 న జరిగే కార్యక్రమంలో తాను, తన కుమార్తె శశి భార్గవి తో పాటు తమ అభిమానులు, అనుచరులతో భారీగా జనసేనలోకి చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు.

# రైతు దినోత్సవాన్ని మరిచారా



**పాలకొండ, మేజర్ న్యూస్ :** రైతే రాజు అని వేదికల మీద ప్రసంగాలు చేసే పాలకులు నాయకులు డిసెంబర్ 23వ తేదీ నాడు జరిగే రైతు దినోత్సవాన్ని పూర్తిగా విస్మరించారని అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు తీవ్రస్థాయిలో విమర్శించారు కనీసం ఏ ఒక్కరి నోటి వెంట రైతు అనే మాట రాకపోవడం సిగ్గుచేటు అని అన్నారు జిల్లాలో మంత్రులు ఎమ్మెల్యేలు ఉన్న ఎక్కడ రైతు దినోత్సవ వేడుకలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు రైతులు ప్రస్తుతం ధాన్యం విక్రయించుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారని ఎక్కడ నిలదీస్తారో అన్న భయానికి పాలకులు రైతు దినోత్సవాన్ని నిర్వహించలేకపోయారని తీవ్రస్థాయిలో విమర్శించారు, మరోపక్క మిల్లర్లు సిండికేట్ తో రైతులను దగా చేస్తున్నారని ఇవి అన్ని పాలకులకు పట్టడం లేదా అని విమర్శించారు మరోపక్క దళారుల హవా కొనసాగుతుందని పేర్కొన్నారు రైతులు ఇబ్బందులు పడుతున్న వారిని ఓదార్చే వారే కరువు అయ్యారని అన్నారు రైతులు అందరూ ఇబ్బందులు పడుతున్న పాలకులు మిల్లర్లు అధికారులు రైతులతో ఎందుకు సమన్వయ సమావేశాలు నిర్వహించలేకపోతున్నారని ప్రశ్నించారు రైతులు ఇబ్బందులకు గురి చేస్తే వారికి భవిష్యత్తు ఉండదని ఘాటుగా స్పష్టం చేశారు దేశంలో రైతు బాగుంటేనే అందరూ సుభిక్షంగా ఉంటారని విషయం పాలకులకు తెలియక పోవడం సిగ్గుచేటనే విమర్శించారు పండగ సమీపిస్తున్న నేటి వరకు కూడా రైతులు ధాన్యాన్ని వ్యక్రయించుకోలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా పాలకులు అధికారులు చొరవ చూపి ధాన్యాన్ని రైతులు అమ్ముకునే విధంగా చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ కార్మికుల వేతనం 100% కేంద్రమే భరించాలి

**జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బత్తేన మోహనరావు డిమాండ్**



**పార్వతీపురం, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం నియోజకవర్గం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బత్తిన మోహన్ ఆధ్వర్యంలో ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పథకానికి సంబంధించిన నిధులను 60 శాతం భరిస్తూ 40% రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటాయించమనడం హాస్యాస్పదమని అన్నారు గత యూపీఏ 90 శాతం నిధులను భరిస్తూ ఉపాధి హామీ పథకాన్ని దిగ్విజయంగా అమలు చేసింది ప్రస్తుతం అధిక ధరలను బట్టి నిత్యవసర సరుకులు కొనుక్కునే పేదలకు ఉపాధి హామీ పథకం ఒక వరంగా ఆనాటి ప్రభుత్వం వలసల నివారణ నిమిత్తమై అమలు చేయడం ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరు కారుస్తుందని.. రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో పోరాటం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్వతీపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరావు, పార్వతీపురం మన్యం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చొక్కాపు వెంకటరమణ, పట్ల సింగు రవికుమార్, పార్వతీపురం నియోజకవర్గ ఓబీసీ అధ్యక్షులు శిరసపల్లి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలా కిరణ్ తదితరులు పాల్గొని ప్రకటన విడుదల చేశారు.

## ముగ్గురు వికలాంగులకు ట్రై సైకిళ్లు పింపిణీ చేసిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, డిసెంబర్ 26: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మున్సిపాలిటీ వారి సౌజన్యంతో ముగ్గురు వికలాంగులకు శుక్రవారం ట్రై సైకిళ్లు పింపిణీ చేసారు. వీరికి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) చేతులు మీదుగా సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ కుమార్, కమిషనర్ ఎల్. రామలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షుడు వాసిరెడ్డి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. శాసనసభ్యులు బేబీనాయన వారి చేతుల మీదుగా,మూడు ట్రై సైకిళ్లను అందజేయడం జరిగింది.

# వ్యాదుల నియంత్రణలో డ్రైడే కీలకం : డిఎంహెచ్ఓ



**కొమరాడ మేజర్ న్యూస్,డిసెంబర్26 :** వ్యాదుల నియంత్రణలో డ్రైడే కీలక పాత్ర వహిస్తుందని, ప్రతీ ఒక్కరూ డ్రైడే పాటించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. సివిని గ్రామంలో ఫ్రైడే డ్రైడే నిర్వహణ తీరును శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వల ఉనికికై తనిఖీ చేశారు. కాలువలు పరిశీలించారు. కాల్వల్లో చెత్తాచెదారం వేయరాదని తద్వారా నీటి ప్రవాహానికి అడ్డుపడి దోమలు వృద్ధి చెందుతాయన్నారు. షాపులవద్ద చెత్త తొట్టె ఉండేలా పర్యవేక్షించాలన్నారు. వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్ లో దోమల సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి వైద్య సిబ్బంది అప్లోడ్ చేయాలని, తదుపరి నివారణ చర్యలు జరిగేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రతీ ఒక్కరూ విధిగా వారానికి ఒకసారి డ్రైడే పాటించే విధంగా సమన్వయ శాఖల సిబ్బందితో కలిసి ఎప్పటికపుడు అవగాహన కల్పించి పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, ప్రోగ్రాం అధికారి డా.కౌశిక్, వైద్యాధికారి డా. జి.దేవేంద్ర, పంచాయతీ సెక్రటరీ జోసెఫ్ పీటర్, ఏఎన్ఎం పోలమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుంకిలో ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ పోల్స్ ధ్వంసం చేసిన ఏనుగులు



**గరుగుబిల్లి,డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సుంకి గ్రామపంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సంబంధిం చిన పోల్స్‌ను శుక్రవారం ఏనుగులు ధ్వంసం చేశాయి.సుంకి గ్రామ పరిస రాల్లోకి ప్రవేశించిన ఏనుగులు గుంపు గ్రామ సమీపంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రముకు చుట్టూ ఏర్పాటుచేసిన స్తంభాలను ధ్వంసం చేశాయని పంచాయతీ సర్పంచ్ కరణం రవీంద్ర తెలిపారు. కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ మండలాల్లో సంచరిస్తున్న గజరాజులు శుక్రవారం సుంకి గ్రామ పరిసరాల్లోకి ప్రవేశించాయి.దీంతో సుంకి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సుంకి గ్రామ పరిసరాల్లో ఏనుగులు సంచరిస్తుండటంతో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఈ ప్రాంతం నుంచి ఏనుగులు గుంపును తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# క్రిష్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ వసుంధర



**బొబ్బిలి, డిసెంబర్26: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం, ముత్తావలస గ్రామంలో క్రైస్తవ సంఘ పెద్దలు ఆహ్వానం మేరకు క్రిస్మస్ వేడుకల్లో శుక్రవారం సర్పంచ్ పిల్లా వసుంధరా భాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రైస్తవ సోదర, సోదరీమణులకు మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ చేస్తూ క్రీస్తును ఆరాదిస్తూ ఆయనను కీర్తిస్తూ ఆనందించడమే క్రిస్మస్ పండుగని, శాంతి, సంతోషం, త్యాగం మరియు కరుణకు ప్రతీక యేసు క్రీస్తు అని తెలియచేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్, క్రైస్తవ సంఘ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## ఘనంగా బహుమతుల పంపిణీ (బాక్సింగ్ డే) దినోత్సవం



**బొబ్బిలి (మేజర్ న్యూస్) :** మహారాణి పేటలో గల సైంట్ ఆంద్రూస్ లూ థరన్ దేవాలయంలో శుక్రవారం చర్చ్ డెలిగేట్ ,కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు ఆధ్వర్యంలో ఘనంగా బహుమతుల పెట్టెల పంపిణీ (బాక్సింగ్ డే)దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి రాజు మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినాన్ని 3 రోజులు పాటు నిర్వహిస్తామని 24 వ తేదీని క్రిస్మస్ ఈవ్,25 న క్రిస్మస్, 26న బహుమతులు పంపిణీ దినం( బాక్సింగ్ డే)గా నిర్వహిస్తామన్నారు. ప్రజల మధ్య ప్రేమ, సహకారం, సత్సంబంధాలు, సోదరభావం, సేవా గుణం పెంపొందించేలా బహుమతుల పంపిణీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా షుమారు 32 వేల రూపాయలు విలువైన కానుకలు,బహుమతులను ,దుస్తులను పేదలకు స్నేహితులకు, చర్చ్ సభ్యులకు జెసి రాజు, పివిఏ మెర్సీ బాయ్, వారి కుమారుడు డేవిడ్ జె.విక్టర్‌లు పంపిణీ చేశారు. ప్రజలంతా సోదర భావంతో కలసి మెలిసి, జీవనాన్ని కొనసాగిస్తూ వసుధైక కుటుంభంగా సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడాలని వారు కోరారు. కార్యక్రమంలో సభ్యులు పి రాజు, శేఖర్, సారా వజ్ర కుమారి, తదితరాలు పాల్గొన్నారు.

## పలుదొంగతనాలతో సంబంధం వున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్ చోరీ సొత్తు స్వాధీనం



**లక్కవరపు కోట, డిసెంబర్ 26 (మేజర్ న్యూస్) :** మండలంలో 2023 అలాగే 2025 లో జరిగిన పలు చోరైతో సంబంధం వున్నా ఇద్దరు వ్యక్తుల్ని పట్టుకొని వారి నుంచి చోరీ సొత్తు(బంగారం వెండి) వస్తువులు స్వాధీనం చేసుకున్నాము అని ఎస్ కోట రూరల్ సి ఐ ఎల్ అప్పలనాయుడు తెలిపారు శుక్రవారం అయన ఎల్.కోట పోలీస్ స్టేషన్ లో విలేకరుల ముందు ఇద్దరు నిండిదుల్ని ప్రవేశ పెట్టారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విశాఖపట్నం అరకు ప్రధాన రహదారి పై రంగరాయపురం గ్రామం వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఆటో లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తుల ప్రవర్తన అనుమాన స్పదంగా అనిపించింది అని వారిని గట్టిగా నీలాదీయగా పారి పోయేందుకు ప్రయత్నం చేయగా వారిని పట్టుకొని విచారించగా వీరికి పలు దొంగతనాలతో సంబంధం ఉందని తెలిసింది అని ఎల్ కోట మండలం లో గోల్డ్ స్టార్ట్ జంక్షన్ లో2023 జూలై నెలలో జరిగిన చోరి కి అలాగే శ్రీరామ్ పురం గ్రామం లో 2024 ఆగష్టు నెలలో జరిగిన చోరికి సంబంధం ఉన్నట్లు నిందితులు ఒప్పుకున్నారని ఈ సందర్భంగా వారి నుంచి 12 తులాలు బంగారం స్వాధీనం చేసుకున్నామని అయన తెలిపారు నిండుతుల్లో ఒకరు విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కోటాన వాని పాలెం కి చెందిన ఉప్పులూరి ఉదయ్ భాస్కర్ ఆలాగే.చిరత శివ కస్తూరి నగర్ -2 కైలాషపురం శాలిగ్రామ పురం విశాఖపట్నంకి చెందిన వారీగా పేర్కొన్నారు వీరి పలు పోలీస్ స్టేషన్ లలో కేసులు వున్నాయి అని ఇప్పటికే పలు మార్లు జైలుకు వెళ్లి వచ్చారు అని సిఐ తెలిపారు. నిధితులు పై కేసు నమోదు చేసాము అని కోర్ట్ లో హాజరు పరుస్తాము అని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్.కోట ఎస్ఐ నవీన్ పడాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తంగివానిపేటలో అభివృద్ధి పనులు పనులు తొందరగా ప్రారంభించండి

: శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధి తంగివానిపేట గ్రామంలో శుక్రవారం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పర్యటించారు. గ్రామంలో అన్ని వీధులు తిరిగి స్థానిక తెదేపా, కూటమి నాయకులు, ప్రజలు, గ్రామస్తుల ద్వారా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మురుగునీరు ప్రవాహ కాలువలు నిర్మించుట, రహదారులు నిర్మాణం, నీటి సమస్యలు, విద్యుత్, పరిసరాలు పరిశుభ్రతకై తదితర అనేకంశాలపై క్షుణ్ణంగా తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులకు ఆదేశాలిస్తూ పనులకు అంచనాలను తయారు చేసి టెండర్లు పిలిచి తొందరగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ అధికారులు, పెదపాడు గ్రామ పెద్దలు, నాయకులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గజవాహనంపై స్వామీ ఊరేగింపు




**నక్కపల్లి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలం లో ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి వారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. ఇత్తడి గజవాహనంపై గోవర్ధనుడు, పల్లకీపై గోదాదేవి అమ్మవారు ఊరేగుతూ మాఢవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి ఊరేగింపు నేత్రపర్వంగా సాగింది. అనంతరం ఆలయంలో గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద అర్చకులు తిరుప్పావై పాశుర విన్నపం చేసి ప్రసాదాలు పంపిణీ చేశారు.

## పార్లమెంటరీ కమిటీకి సెక్రటరీగా దుంగ నీల వేణి నియామకం

– మర్యాదపూర్వకంగా ఎంపీని కలిసిన దుంగ నీలవేణి వెంకటరావు దంపతులు



**రణస్థలం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కమిటీకి ఎచ్చెర్ల నియోజకవర్గం నుండి టిడిపి సీనియర్ నాయకులు దుంగ వెంకట్రావు సతీమణి దుంగ నీలవేణి పార్లమెంటరీ సెక్రటరీగా నియమితులయినందున శుక్రవారం విజయనగరం ఎంపీ కలిసెట్టి అప్పలనాయుడు క్యాంప్ కార్యాలయంలో ఎంపీని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ వారిని సత్కరించి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఆమదాలవలస, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం తొగరాం సబ్ స్టేషన్ లో ఆర్డిఎస్ఎస్ పనుల్లో భాగంగా నూతన ఫీడర్లు అనుసంధానం ఏర్పాటు వలన ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనుల్లో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తొగరాం, దూసి పేట, కొర్లకోట, కొత్తవలస, జీకే వలస, నిమ్మతొర్లాడ, పాతూరు, కొరపశీ, హనుమంతుపురం, చీమలవలస, పీర్ సాహెబ్ పేట, కలివరం, తమ్మయ్యపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని చెప్పారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సూచించారు.

## కళింగ ఆత్మీయ సదస్సు విజయవంతం చేయండి



**ఆమదాలవలస, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** కళింగ ఆత్మీయ సదస్సును ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఉత్తరాంధ్ర కళింగ సంఘ నాయకులు పేడాడ జనార్ధన రావు తెలిపారు. అత్యంత ప్రతిష్టాకరంగా, ఎంతో ఉత్సాహంగా మరెంతో ఉల్లాసంగా ఈనెల 28వ తేదీన ఆదివారం ఎచ్చర్ల సమీపంలో చౌదరి సత్యనారాయణ ప్రాంగణంలో జరపబోతున్న కళింగ ఆత్మీయ సదస్సుకు కాళింగలంతా ప్రత్యేక ఆహ్వానితులని పిలుపునిచ్చారు.సంక్రాంతి పండగ ముందు వచ్చే ఈ పండగ మనందరి పెద్ద పండగ మనలో ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా స్వీకరించి మనమే కాకుండా మన చుట్టూ ఉన్న మనవారికి తెలియజేస్తూ వారిని ఆహ్వానిస్తూ మనమందరం ఈ కార్యక్రమంలో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈయనతో పాటు కళింగ సంఘ నాయకులు సనపల రమణారావు, కంచరాపు మురళి, సీపాన వెంకట్రావు తదితరులు ఉన్నారు

## ఐతం కళాశాలకు శిరో గుర్తింపు కొనసాగింపు!



**టెక్కలి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** సమీపంలో ని ఆదిత్య ఐతం కళాశాలకు ఉన్న శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోధనా సంస్థ (సైంటిఫిక్ & ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఆర్గనేషన్ (శిరో) గుర్తింపును భారత ప్రభుత్వానికి చెందిన శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోధన విభాగం 30 మార్చి 2028 వరకు పొడిగించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ గుర్తింపు కొనసాగింపుతో ఐతం కళాశాలలో జరుగుతున్న శాస్త్రీయ పరిశోధనలు, పరిశ్రమలతో అనుసంధానమైన పరిశోధనా కార్యక్రమాలు, నూతన ఆవిష్కరణలకు మరింత ప్రోత్సాహం లభించనుందని తెలిపారు. అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు చేస్తున్న నాణ్యమైన పరిశోధనా కృషికి ఇది గుర్తింపుగా నిలుస్తుందన్నారు.ఈ గుర్తింపు కొనసాగడం వలన జాతీయ స్థాయిలో పరిశోధన ప్రాజెక్టులు, పరిశ్రమల సహకారం, ఆవిష్కరణల అభివృద్ధి మరియు పరిశోధన నిధుల సాధనలో ఐతం కళాశాల మరింత ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ తోపాటు ప్రిన్సిపాల్ డా ఎ ఎస్ శ్రీనివాసరావు, డీన్ ఆర్ అండ్ డి డా డి శ్రీరాములు, డీన్ ఐ క్యు డా సి హెచ్. రమేష్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# వడ్డాది కో ఆపరేటివ్ సొసైటీ ను వాణిజ్య బ్యాంకు గా అభివృద్ధి చేస్తాం

– చైర్మన్ దొండా నరేష్

**బుచ్చయ్యపేట, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** వడ్డాది కో ఆపరేటివ్ సొసైటీ ను వాణిజ్య బ్యాంకుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చైర్మన్ దొండా నరేష్ తెలిపారు. శుక్రవారం కో ఆపరేటివ్ సొసైటీ లో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం సొసైటీ టర్నోవర్ రూ.10 కోట్లు ఉందన్నారు. క్రాప్ లోన్లు రూ.6 కోట్లు, దీరకాలిక రుణాలు రూ.2.5కోట్లు, గోల్డ్ లోన్లు రూ.1.5 కోట్లు ఉందన్నారు.1219 మంది సభ్య రైతులు రుణాలు తీసుకున్నారన్నారు. ఏడాదిలోపు చెల్లించిన రుణాల కే వడ్డీ రాయితీ వస్తుందన్నారు. ప్రస్తుతం వడ్డీ రాయితీ 3 శాతం వస్తుందని దీనిని గతంలో మాదిరిగా 4 శాతానికి పెంచాలని రైతులు కోరుతున్నారన్నారు. రబీ సీజన్ కు సొసైటీలో రైతులకు యూరియా అమ్మకాలు చేపడతామన్నారు. సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 320 టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. టన్ను కి రూ.23,679 లు ధర చెల్లిస్తున్నామన్నారు. రెండు రోజుల నుండి వారం రోజుల్లోపు రైతుల ఖాతాల్లో ధాన్యం సొమ్ము జమ చేస్తున్నామన్నారు. వడ్డాది సొసైటీ ని డిజిటలైజ్ చేయించి ఎస్ బి, ఆర్డి డిపాజిట్లు సేకరిస్తామన్నారు. కో ఆపరేటివ్ సొసైటీ సేవలపై త్వరలోనే అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం గోల్డ్ రుణాలపై రూ.7.95శాతం వడ్డీ వసూలు చేస్తున్నామన్నారు.10 నిమిషాల్లోనే గోల్డ్ రుణాలు ఇస్తామన్నారు.వడ్డాది లో జురాయితీ భూములు ఈనాం భూములుగా నమోదు చేయడంతో రుణాల మంజూరులో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు.ఈనాం సమస్యతో డిక్లరేషన్ ఇవ్వడం లేదని, దీనివలన రైతుల లోన్లు రెన్యువల్ కావడం లేదన్నారు.ఈనాం భూ సమస్యను ఎమ్మెల్యే రాజు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. కో ఆపరేటివ్ సొసైటీ పాత బిల్డింగ్ స్థలాన్ని సర్వే చేయించి ఆక్రమణలు తొలగిస్తామన్నారు. డైరెక్టర్ దొండా సాయి, సీఈవో ఎం.శాంతి పాల్గొన్నారు. ఇటీవల మృతి చెందిన సభ్యులు పైల అప్పలనాయుడు కుటుంబానికి మంజూరైన రూ.30 వేల బీమా పరిహారాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.



## భూ సమస్యపై ఎమ్మెల్యేను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**దేవరాపల్లి, డిసెంబర్ 26, మేజర్న్యూస్:** మండలంలో ముసిడిపల్లి రెవిన్యూ కె.ఎం పాలెం గ్రామానికి చెందిన భూ బాధితుడు కణితి అర్జునరావు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిని కలిసి తమ సమస్యను వివరించారు. భూ సమస్యపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ సూచన మేరకు అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ బృందం శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తిని తన స్వగ్రామం వెన్నలపాలెంలో కలిశారు. ముషిడిపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న భూమి సమస్యపై కూలంకుశంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఈ భూ సమస్యపై సానుకూలంగా స్పందించి తహశీల్దార్ తో మాట్లాడానని త్వరలో ముషిడిపల్లి భూమి సమస్య పరిష్కరించాలని తహశీల్దార్ లక్ష్మీదేవి కు ఆదేశాలు జారీ చేశానని ఆయన ఎమ్మార్పీఎస్ ప్రతినిధులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భూ బాధితుడు కణితి అర్జునరావు కుటుంబంతో పాటు అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎలకా మల్లిబాబు, జిల్లా నాయకులు కొల్లి చిన అప్పారావు, మాడుగుల నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎలుచూరి గాటిలు, చోడవరం నియోజకవర్గం ఎంఎస్ పిఎస్ నాయకులు మంజేటి రాజాబాబు, పరవాడ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఈతపాకల అప్పలరాజు, కాకినాడ పరమేశ్వరరావు, కె.కోటపాడు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మారడబూడి త్రినాథ్ రావు, దేవరాపల్లి మండల యువజన నాయకులు కె.ఎర్నికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు నిర్మాణానికి రూ. 3.60 కోట్ల నిధులు మంజూరు

### - ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

**దేవరాపల్లి, డిసెంబర్ 26, మేజర్న్యూస్:** మాడుగుల నియోజకవర్గంలోని మూడు మండలాలలో రోడ్లు నిర్మాణానికి రూ. 3 కోట్ల 60 లక్షలు నిధులు మంజూరయ్యాయని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్జీఆర్ఈఎస్ డిపార్ట్మెంట్ నుంచి ఈ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో మాడుగుల నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 8 పనులు చేపట్టనున్నామని ఎమ్మెల్యే బండారు తెలిపారు. మాడుగుల మండలంలోనిశంకరం పంచాయితీ, శంకరం సచివాలయం నుండి మామిడిపాలెం గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు, డి. గొటివాడ -రాజంపేట బిటి రోడ్డు నుండి రాయిపాలెం రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు,జాలంపల్లి పంచాయతీ పెదకుల్తిమాంబ తల్లి ఆలయం నుండి పాతూరు రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు, ఆర్ అండ్ బి రోడ్డు మడవీడు జంక్షన్ నుండి చినపిట్టగెడ్డ వరకు రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు, చీడికాడ మండలంలోని కొనాం పంచాయతీ గుడివాడ బి టి రోడ్ నుండి గొడుగుమ్మడి వరకు రోడ్డు నిర్మాణానికి 30 లక్షలు, గుడివాడ బి టి రోడ్ నుండి మల్లిపాడు వరకు50 లక్షలు, వీరభద్రిపేట పంచాయితీ కొండేపూడి బి టి రోడ్ నుండి ముడిచేరి రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు,దేవరాపల్లి మండలంలోనివాలాబు పంచాయతీ డబ్ల్యూ.బి.ఎం రోడ్, వాలాబు- బొడ్డగుమ్మి నుండి నగరపాలెం గ్రామం వరకు 30 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ ఎనిమిది పనులకు త్వరలో టెండర్లు పిలిచి పనులను ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఘనంగా వంగవీటి మోహన రంగా వర్ధంతి



**దేవరాపల్లి, డిసెంబర్ 26, మేజర్న్యూస్:** స్వర్గీయ మంగనీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమం రైవాడలో శుక్రవారం జరిగింది. రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవల్ని వారంతా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాండ్రాసి సింహాచలంనాయుడు, హరి, రాము, కిష్టం ఈశ్వర్రావు, గొర్రె అప్పారావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా ఆంజనేయస్వామి భారీ విగ్రహ నిర్మాణ పనులు

### - అందరూ భాగస్వాములు కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ విజ్ఞప్తి - వచ్చే హనుమాన్ జయంతికి విగ్రహావిష్కరణకు చురుగ్గా పనులు



**దేవరాపల్లి, డిసెంబర్ 26, మేజర్న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలోని నాలుగు రోడ్లు కూడలిలో నూతనంగా శ్రీ అభయాంజనేయ స్వామి 36 అడుగుల భారీ విగ్రహ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక్కడ శ్రీ అభయాంజనేయ స్వామి నిలువెత్తు విగ్రహం చేపట్టడం వలన దేవరాపల్లి గ్రామానికి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటుందని ఆలయ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు, భక్తులు విరివిగా తమ వంతు ఆర్థిక సహాయం అందించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. వచ్చే హనుమాన్ జయంతికి విగ్రహ నిర్మాణం పనులు పూర్తిచేసే విధంగా పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. విరాళాలు ఇచ్చే దాతలు 9885869880, 9703256113 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు..

## దేవరాపల్లిలో సిమెంట్ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన



**దేవరాపల్లి, డిసెంబర్ 26, మేజర్న్యూస్:** మండల కేంద్రంలోని పలు వీధుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని గొంప వారి కల్లాలు, మొండి వీధి (సులబ్ కాంప్లెక్స్ దారి) కాపు వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణాలకు సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సహకారంతో రూ.6 లక్షలతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు దీవి శంకర్, కొల్లి ఈశ్వరరావు, గుల్లిపల్లి మురళి, అల్లు అబద్ధం, గుల్లిపల్లి అర్జునరావు, దారపు రెడ్డి దేవుళ్ళు, వంజంగి సూర్యనారాయణ, సబ్బవరపు మాలిబాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతొ ధనుర్మాస మేలుకొలుపులు



అచ్చుతాపురం డీసంబర్ 26 మేజర్న్యూస్.. అచ్యుతాపురం మండలం: గ్రామాలలో ధనుర్మాస మేలుకొలుపులు ధార్మిక సమితుల ఆధ్వర్యంలో దేవాలయాల కేంద్రంగా వేకువజామునే చలిని కూడా లెక్కచేయకుండా చిన్నా పెద్దా చన్నీటి స్నానాలు ఆచరించి భక్తి శ్రద్ధలతో భగవంతుని నామంతో భజన చేసుకుంటూ గ్రామాలు బాగుండాలని, దుష్ట శక్తులు నశించాలని అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని గ్రామం అంతా తిరిగి దేవాలయానికి చేరుకోవటం జరుగుతుంది.తంతడి లో 10 వ రోజు మేలుకొలుపులు లో గ్రామమంతా పాల్గొన్నారు.ఈ ధనుర్మాసం దేవతలు భూలోకంలో చంచరిస్తారని బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి భగవంతుని నామం ఉచ్చరించడం వల్ల వెయ్యి ఏళ్ళ పూజాఫలం దక్కుతోందని శాస్త్రాలు చెబుతున్నాయి ఎస్ ఎస్ ఎఫ్ మాజీ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు.రోజు రోజుకు భక్తులు పెరుగుతూ గ్రామాలలో ప్రతీ ఇంటి నుండి పాల్గొంటున్నారన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా పాలకవర్గం సమావేశంపై నిరసన

**రావికమతం, డిసెంబర్ 26, మేజర్న్యూస్:** మండలంలో తట్టబంద సచివాలయంలో శుక్రవారం పంచాయతీ విభజనపై పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేయడంపై ఒక వర్గం తీవ్ర నిరసన తెలిపింది. ఈ పంచాయతీకి చెందిన ఎల్ ఎన్ పురం, కసిరెడ్డిపాలెం, బూరుగుపాలెం, పొర్లుపాలెం గ్రామాలను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఒక వర్గం ప్రతిపాదన తీసుకొచ్చింది. దీనిపై ఈనెల 16న గ్రామ సచివాలయం వద్ద, మండల పరిషత్తు వద్ద మరొక వర్గం విభజనకు వ్యతిరేకంగా నిరసన తెలిపింది. పంచాయితీ విభజనపై గ్రామంలో బహిరంగంగా గ్రామసభ నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని విభజనకు వ్యతిరేకమైన వర్గం ఎంపీటీసీ శేషుబాబు మాజీ వైస్ ప్రెసిడెంట్ సింబోతు నాయుడు తదితరులు ఎండిఓ మహేష్ కు విజ్ఞప్తి చేశారు. దీనికి విరుద్ధంగా ఎటువంటి గ్రామసభ నిర్వహించకుండా శుక్రవారం విభజనపై పాలకవర్గం సమావేశాన్ని డిప్యూటీ ఎండిఓ, పంచాయతీ కార్యదర్శి ఏర్పాటు చేయడం పై సింబోతి నాయుడు వర్గం వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారులి.



# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

**- ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్**



**ఆమదాలవలస, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస ప్రింట్ ప్రెస్ క్లబ్ తరపున శుక్రవారం పలువురు జర్నలిస్టులు కలిసి ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు సహకారం అందినిస్తానని చెప్పారు. జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. జర్నలిస్టు వృత్తి సమాజంలో ప్రధాన పాత్ర వహిస్తుందని చెప్పారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని అభివృద్ధిని ప్రజలకు చేరే విధంగా వార్తలు వ్రాయాలని సూచించారు. ఆముదాలవలస లో నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు మొదలవలస రమేష్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షురాలు శిమ్మ మాధవి, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి.రమణారావు, ఉపాధ్యక్షుడు తాండ్ర అప్పలనాయుడు,కార్యదర్శి ఎ.మోహనరావు, కోశాధికారి వాసుదేవరావు,గౌరవ అధ్యక్షుడు జి. ప్రసాదరావు, పాత్రికేయులు కె.వి రమణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురిపాటి కుమార్ స్వామి జన్మదిన వేడుకలు



**టెక్కలి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురిపాటి కుమార్ స్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు బాంధవుడురైతుల సమస్యలపై నిరంతరం పోరాడే యోధుడునిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి గుండె చప్పుడు వినే నాయకుడు,పంట పొలాలే తన కార్యాలయంగా,రైతు కన్నీళ్లే తన ఆందోళనగా,వ్యవసాయమే తన జీవిత ధ్యేయంగాముందుకు సాగుతున్న అంకితభావ నాయకుడు. రైతుల ఆశయాలకు మీ నాయకత్వం ఎల్లప్పుడూ దిశానిర్దేశకంగా నిలవాలిదీర్ఘాయుష్షు, ఆరోగ్యం, మరిన్ని విజయాలు కలగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టెక్కలి మండలం అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కిల్లి లక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షులు నడుపూరు లక్ష్మీనారాయణ, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మెట్ట తిరుమల్ రావు, సీనియర్ నాయకుడు కామేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుల ప్రకాష్, ఒడిసి బాబూరావు, ఫోటోజ నాగేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు

# ఆమదాలవలస టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్

**- అంగన్వాడి సిబ్బందికి 5జి ఫోన్లు అందజేత**



**ఆమదాలవలస, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కరించేందుకు ప్రతీ వారం ఆమదాలవలస టిడిపి కార్యాలయం వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు వ్యక్తిగత, ప్రజా సమస్యలు ఎటువంటి ఉన్న నేరుగా ప్రజా దర్బార్ లో అందించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజా పరిపాలన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రతి వారం ప్రజాదర్బాలు నిర్వహించి ఎన్నో సమస్యలను పరిష్కరించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కార్యకర్తలకు 5జి సెల్ ఫోన్ లను పంపిణీ చేశారు. దీంతోపాటు మినీ అంగన్వాడి సెంటర్ లను ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలుగా మార్చుతున్నట్లు విడుదల చేసిన జీవో తీసుకురావడంతో, వాటికి సంబంధించిన ప్రొసీడింగ్స్ ను కేంద్రాలకు అందజేశారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా సక్రమంగా పౌష్టికాహారం పంపిణీ చేయాలని సూచించారు. మెరుగైన సేవలను అందజేసేందుకు ప్రభుత్వం సెల్ ఫోన్ పంపిణీ చేసినట్లు తెలిపారు. టెక్నాలజీకి అనుకూలంగా కేంద్రాలు సేవలను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, రాష్ట్ర మార్కెట్ షెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు

# వివిధ కేటగిరీల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**అరకులోయ, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** 104 మొబైల్ మెడికల్ యూనిట్ (ఎం.ఎం. యు. ఎస్)లలో ఖాళీగా ఉన్న వివిధ కేటగిరీల పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు 104 అల్లూరి సీతారామరాజు జిల్లా మేనేజర్ పి.నరేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖాళీ పోస్టుల భర్తీలో భాగంగా జిల్లాలో డ్రైవర్,డేటా ఎంట్రీ ఆపరేటర్ (డి ఈ ఓ) పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైందని ప్రకటనలో పేర్కొన్నారు.104 మొబైల్ మెడికల్ యూనిట్ (ఎం. ఎం. యు. ఎస్)లలో ఖాళీగా ఉన్న డ్రైవర్,డేటా ఎంట్రీ ఆపరేటర్ (డి ఈ వో ) పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.డ్రైవర్ పోస్టు కోసం10 వ తరగతి ఉత్తీర్ణులై ఉండి చెల్లుబాటు అయ్యే హెవీ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, నెల సరివేతనం16, 000/రూపాయలని,డేటా ఎంట్రీ ఆపరేటర్ (డి ఈ వో ) పోస్ట్ కు విద్య అర్హత ఏదైనా డిగ్రీ,కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని,టైపింగ్ వేగం కనీసం 25 డబ్ల్యు పిఎం వుండాలని, నెలసరివేతనం15,000/రూపాయలని ఆయన ప్రకటనలో వివరించారు. అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామని, దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన,ఇంటర్వ్యూ, డ్రైవింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక విధానం ఉంటుందని,ఈ మేరకుఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు ఈనెల 27,28వ తేదీల్లో విజయవాడ మార్కెట్ లోని యార్డ్ గొల్లపూడికి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు హాజరు కావాలన్నారు.మరిన్ని వివరాల కోసం ఈ ఫోన్ నెంబర్ కు 7587016988 సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.అర్హులైన అభ్యర్థులు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ ప్రతులతో సూచించిన తేదీల్లో సంబంధిత వేదికలకు హాజరుకావాలని ఆయన సూచించారు.ప్రజలకు సేవ చేయడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని 104 జిల్లా మేనేజర్ పి.నరేష్ విజ్ఞప్తి చేశారు.

# ఏటిడబ్ల్యూఓ ను సస్పెండ్ చేయాలి

**- దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్**

**- ఆదివాస విద్యార్థులకు రక్షణ కల్పించాలి**



**టెక్కలి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** ఇటీవల బంధపల్లిలో జరిగిన సంఘటనకు బాధ్యులు పై మరియు ఏటిడబ్ల్యూఓ పై చర్యలు తీసుకుని వెంటనే వారిని సస్పెండ్ చేయాలని దళిత ప్రజ ల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలి ఆవరణలో శుక్రవారం నిరసన వ్యక్తం చేపట్టారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కోత ధర్మారావు మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత మరియు ఆదివాస విద్యార్థులకు రక్షణ లేకుండా పోతుందని ఆయన మండిపడ్డారు. బందపల్లి బాలికల పాఠశాలలో గిరిజన బాలికపై దొంగతనం నేరం మోపి తీవ్రంగా కొట్టిన ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాల భర్తపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్టు చేయాలని అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలను ఉద్యోగం నుండి వెంటనే తొలగించాలని మరియు మెలియాపుట్టి ఏటిడబ్ల్యూఓ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాలికల హాస్టల్ పాఠశాలలో మగవారికి ప్రవేశం లేదన్న విషయం అక్కడ అధికారులకు తెలిసినప్పటికీ రాత్రిపూట ఒక మగవాన్ని ఉండే అవకాశం ఎలా కల్పించారని ప్రశ్నించారు. బాలికపై నేరం మోపి తీవ్రంగా కొట్టడం దారుణమైన విషయమని, వారి ఉద్యోగ రక్షణ కోసం అమాయక చిన్నారులపై ఈ విధంగా దాడులు చేయడం సరికాదని వాపోయారు. ఇలాంటి చాలా బాలికల హాస్టల్ పై ప్రతి నెల లంచాలకి కక్కుర్తి పడి పర్యవేక్షణ లేకుండా పోయిందని, ఎంతోమంది గిరిజన బాలికల ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు వెంటనే గిరిజన గ్రామాలలో ఉన్న హాస్టల్లో తనిఖీలు చేపట్టి ఇలాంటి వారిని ఉద్యోగాల నుండి సస్పెండ్ చేసి విద్యార్థుల భవిష్యత్తుని కాపాడాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా బి ప్రభాకరరావు, రాము, పారిశుద్ధ కార్మికుల నాయకులు శివ, రాజు తదితరులు పాల్గొన్నారు

## అగ్ని బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం బూడి



**దేవరాపల్లి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలంలోని ములకలాపల్లిలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన షేక్ ఈశ్వరమ్మ ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు, ఇంటిలో సుమారు రూ. 5 లక్షల నగదు, 8 తులాల మేర బంగారు అభరణాలు ఇతర సామాగ్రి అగ్నికి ఆహుతికావడంతో బాధిత కుటుంబం కట్టుబట్టలతో రోడ్డున పడిన సంగతి తెలిసింది. ఇంటిలో జరిగిన అగ్ని ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం జరిగిన విషయాన్ని తెలుసుకున్న మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు, స్థానిక జెడ్పీటీసీ కర్రి సత్యంతో కలిసి ములకలాపల్లిలోని సదరు ఇంటిని పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ అన్నపూర్ణ, రామ కొండలరావు, మజ్జి దేవి రాజు, మైచర్ల నారాయణరావు తదితర గ్రామ పెద్దలు ఉన్నారు.

# సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం కావాలని బైక్ ర్యాలీ



**అచ్చుతాపురం, డీసంబర్ 26, మేజర్‌న్యూస్:** అఖిలభారత మహాసభలు జనవరి 4 బహిరంగ సభ జయప్రదం కావాలని ఎస్సీ జెడ్ రోడ్లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది జనవరి 4న విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి ఆర్ రాము మండల కార్యదర్శి కే సోము నాయుడు మాట్లాడుతూ మాట్లాడుతూ సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నం వేదిక కానున్నాయని సిఐటియు ఆవిర్భవించి 55 సంవత్సరాల కాలంలో మొదటిసారి ఆంధ్రప్రదేశ్లో విశాఖపట్నం మహాసభలకు వేదిక కానున్నదని. ఈ మహాసభలకు 2000 మంది ప్రతినిధులు అన్ని రాష్ట్రాల నుండి, కేంద్రపాలిత ప్రాంతాల నుండి హాజరవుతారని. ఈ మహాసభల్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం అవుతారని. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, బయటికి మేడిపండులా ఉన్న ఈ చట్టం లోపల కార్పొరేట్ కంపెనీలకి అనుకూలమైన విధానాల్ని అమలు చేస్తున్నారని. ఇప్పటివరకు ఉన్న హక్కుల్ని కాలరాస్తున్నారని. ఈనేపథ్యంలో జరుగు మహాసభల్లో ముగింపుగా జనవరి 4న భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని, ఈ మహాసభలు జయప్రదానికి కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజన్న సత్తిబాబు, డి అప్పలనాయుడు, ఆర్ ఒ నములు, డి రాజశేఖర్, ఆర్ అప్పలకొండ, ఎల్ అప్పలనాయుడు, ఆర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జన్నకొండ రోడ్డులో పోంచి ఉన్న ప్రమాదం

**- రోడ్డు ఛిద్రంమై శిథిలావస్థకు వంతెన.ఓవర్ లోడు వాహనాల దెబ్బకు బీటలువారుతున్న రోడ్డు - రెండేళ్లు పూర్తికాకుండానే దెబ్బతింటున్న కోటి రూపాయల రోడ్డు - పర్యాటకుల కోసం వేసిన రోడ్డును మింగేస్తున్న క్వారీ, క్రషర్ వాహనాలు**



**అనకాపల్లి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మణిహారంగా చెప్పుకుంటున్న శంకరం గ్రామ రెవెన్యూ పరిధిలోని బొజ్జన్నకొండ విశిష్టతను పెంచేలా, పర్యాటకులకు రవాణా సౌకర్యార్థం సుమారు కోటి రూపాయల ఖర్చుతో గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన రోడ్డు పరిస్థితి నేడు అధ్వానంగా మారింది. క్వారీ, క్రషర్ లారీల ఓవర్ లోడ్లు కారణంగా రోడ్డు ఛిద్రమై ఎక్కడికక్కడ పగుళ్లు ఏర్పడిన దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. లెక్కకు మించి క్వారీ లారీలు రేయింబవళ్లూ తేడా లేకుండా ఓవర్ లోడ్లుతో తిరగడంతో సీసీ రోడ్డు సైతం భారీ బరువు కారణంగా పగుళ్లుపడి శిథిలావస్థకు చేరిపోతున్నాయి. ఫలితంగా బొజ్జన్నకొండ రోడ్డులో వంతెన ప్రమాదకరంగా మారింది. ఏ క్షణం కూలిపోతుందో తెలియని పరిస్థితిలో వాహనదారులు ఆ వైపు ప్రయాణించేందుకు సాహసించడం లేదు. తీవ్ర భయాందోళనలు నడుమ క్వారీ వాహనాలకు గత్యంతరం లేక ఇదే రహదారిని వినియోగిస్తున్నారు. అనకాపల్లి పట్టణంలోనికి వెళ్లనీక, బొజ్జన్న కొండ రోడ్డు వాడనీయకపోతే ఎలా అంటూ వేరే ప్రత్యామ్నాయం చూపలని క్వారీ, క్రషర్ యాజమాన్యాలు మండిపడుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు పోంచి ఉన్న ప్రమాదంపై ఇప్పటికైనా స్పందించి ప్రమాదాలను నివారించాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# పోలీసు స్టేషనన్ను తనిఖీ చేసిన డీఎస్పీ



**అచ్యుతాపురం, డిసెంబరు 26 మేజర్‌న్యూస్:** వార్షిక తనిఖీలో భాగంగా గురువారం అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ ను పరవాడ డిఎస్పీ విష్ణు స్వరూప్ తనిఖీ చేశారు. డిఎస్పికి సీఐ చంద్రశేఖరరావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలి కారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరి శీలించి, రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరి రక్షణకు కృషిచేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాల న్నారు. సీసీ కెమెరాలు అవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగా హన కల్పించాలన్నారు. డిసెంబర్ 31 వేడుకలను ప్రజలు ప్రశాంతంగా ఇళ్ల వద్ద నుండి జరుపుకోవాలని మద్యం సేవించి రోడ్లపైకి రాకూడదని ఎటువంటి మత్తు పదార్థాలను వినియోగించారాదని సూచించారు. ఎవరైనా పోలీసుల సూచనలను బ్రేక్ చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఫ్లై ఓవర్, రోడ్డు నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ చంద్రశేఖర రావు, ఎస్సైలు సుధాకర్, వెంకటరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవేర్‌నెస్ ఆన్ వీల్స్ ద్వారా చైతన్యం

**- విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు - సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్**



నర్సీపట్నం డిసెంబర్ 26 మేజర్ న్యూస్:అనకాపల్లి జిల్లా ఎస్పీ మరియు నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, అనకాపల్లి జిల్లా పోలీస్ "అవేర్‌నెస్ ఆన్ వీల్స్" వాహనాన్ని ఉపయోగించి నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తుపదార్థాల నియంత్రణ, నేర నివారణ మరియు ప్రజల్లో చైతన్యం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా నేడు భూషణ్ ప్రైవేట్ ఐటీఐ కళాశాల, పెదబొడ్డేపల్లి, నర్సీపట్నంలో గంజాయి మరియు మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అవగాహన వాహనం ద్వారా గంజాయి మరియు డ్రగ్ దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభావం, చట్టపరమైన చర్యలు తదితర అంశాలపై వీడియోలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కెపూర్ తెలిపారు.. శ్రీ మేధస్వి స్కూల్, నర్సీపట్నంలో విద్యార్థులకు గంజాయి మరియు మత్తుపదార్థాల నివారణ, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా వీడియోలు మరియు వివరణల ద్వారా జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, యువత మరియు చిన్నారులు మత్తుపదార్థాల ప్రమాదాలపై, నేరాల నుండి ఎలా రక్షించుకోవాలో మరియు సురక్షితంగా ఎలా ఉండాలో అవగాహన పొందారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ మాట్లాడుతూప్రజలు మరియు విద్యాసంస్థల యాజమాన్యాలు పోలీసు శాఖకు సహకరించి, సమాజాన్ని మత్తుపదార్థాల రహితంగా మరియు నేరరహితంగా మార్చడంలో భాగస్వాములు కావాలని నర్సీపట్నం టౌన్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పాయకరావుపేటలో ఘనంగా వంగవీటి మోహన రంగా 37 వ వర్ధంతి



**పాయకరావుపేట, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షుడు జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాయకరావుపేటలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జివిఆర్ నగర్ ఆర్చ్ వద్ద ఉన్న రంగా గ్రహానికి కాపు నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాపు నాయకులు తోట నగేష్,డాక్టర్ గురు ప్రసాద్,దగ్గుపల్లి సాయిబాబా,జగతా శ్రీను,గూటూరు శ్రీను,నారపురెడ్డి పద్మావతి,గొల్లపల్లి నాగు,రాజా రమేష్,గొంతిన అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో లేగ దూడ మృతి



**పాయకరావుపేట, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట పట్టణానికి చెందిన రైతు జగతా దివాణంకు చెందిన లేగ దూడ పై కుక్కలు దాడి చేయడంతో మృతి చెందింది. ఇటీవల కాలంలో పాయకరావుపేట పట్టణంలో కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. వీధుల్లో కుక్కలు స్వైర విహారంతో జనం బెంబేలెత్తిపోతున్నారు.అనేక సందర్భాల్లో కుక్కల దాడుల్లో గాయపడిన బాధితులు సైతం ఉన్నారు. అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించాల్సిందిగా పట్టణ వాసులు కోరుతున్నారు.

# తాతయ్యబాబును కలిసిన చల్లా నానాజీ



**దేవరాపల్లి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన బత్తుల తాతయ్యబాబును వడ్డాది గ్రామంలోని ఆయన నివాసంలో గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. రైవాడ గ్రామానికి చెందిన అనకాపల్లి పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు, కాణిపాకం వరసిద్ధి వినాయక టెంపుల్ డైరెక్టర్ చల్లా నానాజీ కృష్ణవేణి ఆధ్వర్యంలో బత్తులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఆయన నాయకత్వం కొనసాగాలని ఆకాంక్షించారు. రెండవసారి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్ కు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# పాండురంగ స్వామి దేవస్థానంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం

**పాయకరావుపేట, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** ధనుర్మాసం సందర్భంగా పాయకరావుపేట పాండురంగ స్వామి దేవస్థానంలో శుక్రవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.వేల సంఖ్యలో భక్తులు ఈ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పాండురంగ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్,టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,మండల అధ్యక్షుడు చింతలపు పద్దు,చిక్కాల శ్రీను, గొల్లపల్లి నాగు,ముంజులూరి దుర్గాప్రసాద్,ఆది రాజన్,కూటమి నాయకులు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు,అధికారులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మీ చేతికి మీ భూమి

– 22 ఏ భూ స్వేచ్ఛ 22 ఏ భూ సమస్యలపై ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార వేదిక – సమస్యల పరిష్కారం కొరకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు – ప్రత్యేక గ్రీవెన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**శ్రీకాకుళం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** నీ చేతికి మీ భూమి 22 ఏ భూ స్వేచ్ఛ పై శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. రాష్ట్ర మంత్రి కె అచ్చం నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యేలు గొండు శంకర్ , బగ్గు రమణమూర్తి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్‌ఓ, ఇతర రెవెన్యూ అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ తన నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో కొందరి జిరాయితీ భూములు కూడా రి సర్వే పేరు పెట్టి 22ఏలో చేర్చారని సామాన్య ప్రజలు చిన్న చిన్న అవసరాలకు, శుభకార్యాలకు అవసరమైనప్పుడు భూమి అమ్ముకునేందుకు వీలు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి చాలామంది రైతులు తమ దృష్టికి తీసుకొచ్చారని, నేడు నిర్వహించిన భూ సమస్యల పరిష్కార వేదికలో ప్రజలకు న్యాయం జరుగుతుందని, భూ సమస్యలపై మంత్రి కింజరాపుఅచ్చం నాయుడు, కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక చొరవ తీసుకొని అర్హులైన వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేయడం అభినందనీయమని, అన్నారు. భూ సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ పెట్టడం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఎట్టకేలకు తమకు న్యాయం జరుగుతుందని పలువురు ఫిర్యాదుదారులు సంతోష వ్యక్తం చేశారు. అని తెలిపారు. ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, డీటీలు, సర్వేయర్స్, కలెక్టరేట్ ఏవో, ఎండోమెంట్ సర్వే అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, వీఆర్వోస్, ఇతర రెవెన్యూ అధికారులు, ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర్ బాల్ దివాస్ వేడుకలు




**టెక్కలి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** చిన్నారుల ధైర్యానికి గుర్తుగా వీర్ బాల్ దివాస్ అని అంగన్వాడి సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని ఎస్ విద్య ఆదేశాల మేరకు మండలంలోని స్థానిక ప్రీ స్కూల్ అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం వీర్ బాల్ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న విర్ బాల్ దివాస్ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. పిల్లలలో ధైర్యం, త్యాగం భావాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పిల్లలకు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. అనంతరం చిత్రాలు కథలు ఆటలు పోటీలు ఇతర కార్యక్రమాలు ద్వారా ఆ చిన్నారుల కథలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు చిన్నారులు వివిధ వేష దారుణాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. స్థానిక వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గెలుపొందిన చిన్నారులకు బహుమతులను సూపర్వైజర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఎరువులు ధరలు నియంత్రణలో లేకపోతే చట్టపరమైన చర్యలు

– వ్యవసాయ అధికారి కె త్రినాథరావు



**రణస్థలం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం లో జిల్లా వ్యవసాయ అధికారి కె.త్రినాథరావు కమ్మసిగడాం పంచాయితీ లో ఎరువులు దుకాణం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు...ఎరువులు దుకాణం ముందు ఎరువులు నిల్వ మరియు ధరలు పట్టిక ని రోజూ అప్డేట్ చేసుకోవాల్సిందిగా ఆదేశించారు. బిల్ బుక్, స్టాక్ రిజిస్టర్ ని తనిఖీ చేశారు. ఎరువులు ధరలు నియంత్రణ లో లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఈ రబీ సీజన్లో రణస్థలం మండలం కి 1100టన్నులు యూరియాని ఇప్పటికే ఇవ్వడం జరిగిందని, ఇంకొక విడత పంపిణీ కి తొందర్లో వొస్తుందని, కనుక రైతులు ఎవరు యూరియా దొరకదు అని అపోహకి గురవకుండా అవసరం మేరకు ఎరువులు వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. వేల్పూరాయి పంచాయతీ లో రైస్ మిల్ ని కూడా తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు ఏ విధంగా జరుగుతుందో తనిఖీ చేయడం జరిగింది. మిల్లర్లు రైతులు కి ఎటువంటి ఇబ్బంది పెట్టకుండా కొనుగోలు సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఇదే కార్యక్రమం లో వేల్పూరాయి రైతు సేవా కేంద్రం నందు ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, ధాన్యం కొనుగోలు లో తేమ శాతాన్ని సరిగ్గ చూసుకొని, రైతులు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. విజయ భాస్కర్ , విఏఏ ఏ.ప్రశాంత్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నిధులు స్వాహా చేసిన మునగపాక గుమస్తా పై చర్యలేవి?

– జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ



**మునగపాక, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ శుక్రవారం జరిగిన సమావేశంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ మండలంలో గల పలు సమస్యలపై ప్రస్తావించారు, మేజర్ పంచాయతీ అయినా మునగపాక గతంలో బిల్లు కలెక్టర్7 లక్షలు, గుమస్తా ఆరు లక్షలు అవినీతికి పాల్పడ్డారని, వీరిపై ఎంక్వయిరీ చేయమని ఫిర్యాదు చేయగా,బిల్లు కలెక్టర్ దగ్గరనుంచి స్వాహా చేసిన ఏడు లక్షలు జీతంలో రికవరీ చేశారని, గుమస్తా స్వాహా చేసిన ఆరు లక్షల రూపాయలను, వదిలేసారని వీరిపై అధికారులు చర్యలు చేపట్టి, తక్షణమే ఆరు లక్షలు రికవరిచేసి గుమస్తా పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ కోరారు, అలాగే మండలంలో అభివృద్ధి కార్యక్రమాల్లో చేపడుతున్న కాంట్రాక్టర్లకు బిల్లు మంజూరు చేసిన విషయంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని,దీనివలన కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని జిల్లా పరిషత్ సమావేశంలో ఈ సమస్యలపై పెంటకోట స్వామి సత్యనారాయణ ప్రస్తావించారు

## ఖాళీయ మర్ధన వేణుగోపాలస్వామి పాలకమండల ఏర్పాటు

– తొలిసారి కమిటీ నియామకం – సాంప్రదాయ బద్ధంగా సభ్యుల ప్రమాణ స్వీకారం



**శ్రీకాకుళం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** గార మండలం శాలి హోందం కొండపై వెలసిన ఖాళీయే మర్ధన వేణుగోపాలస్వామి దేవాలయమునకు ఏర్పాటు చేసిన పాలకవర్గం సభ్యులు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారంలో ముఖ్యఅతిథిగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొని కొత్తగా నియమితులైన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ ధర్మకర్తగా సుగ్గు మధు రెడ్డి ఎన్నో సేవలు చేశారని, ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు మొట్టమొదటిసారిగా పాలకవర్గం ఏర్పాటు చేశామని, కమిటీ సభ్యులు ఆలయ సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆలయ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. దేవాలయ శాఖ అధికారులు, పాలకవర్గ సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆలయానికి అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా జాతర సమయంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు సభ్యులంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. దేవాదాయ శాఖ అధికారులు నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. సభ్యులుగా ప్రభుత్వం నియమించిన వారికి ఎమ్మెల్యే శంకర్ సత్కరించి అభినందించారు. ఆలయ ధర్మకర్త మధు రెడ్డి, దేవదాయ శాఖ అధికారులు, ఆలయ నూతన కమిటి సభ్యులు, ఆలయ ఈవో, స్థానిక కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, పలువురు మండల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

– ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మదన్ కుమార్



**మెలియాపుట్టి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:**మెలియాపుట్టి మండలం బందపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని పై పిఈటి భర్త చేసిన దాడిని ఖండిస్తున్నామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిగిలిపల్లి మదన్ కుమార్ పేర్కొన్నారు, చోరీ నేరం తో పాఠశాల పిఈటి భర్త గిరిజన విద్యార్థిని పై విచక్షణ రహితంగా దాడి చెయ్యడం హేయమైన చర్య అన్నారు. విద్యార్థిని పై దాడి ఘటన తెలుసుకున్న ఏబీవీపీ బృందం శుక్రవారం బందపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను సందర్శించి ఘటనకు గల కారణాలను పాఠశాల సిబ్బంది తో మాట్లాడితెలుసుకున్నారు,దాడికి పాల్పడిన వ్యక్తి పై ఎస్సి ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు, జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఘటన కు గల కారణాలను దర్యాప్తు చేసి దాడికి పాల్పడిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకుని పాఠశాల హెచ్ఎం పై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏబీవీపీ నాయకులు పాఠశాల కు వచ్చారాని తెలుసుకున్న ఎస్ఐ పాఠశాల కు చేరుకునీ బాధ్యులపై చర్యలు తీసుకుంటామనీ హామీ ఇచ్చారాని ఏబీవీపీ నేత మదన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిగిలిపల్లి మదన్ కుమార్,చందు, ఆర్య,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు అఖిలభారత మహాసభల జయప్రదం చేయండి

**– మాడుగులలో మహాసభల ప్రచారం**

**– సిఐటియు జిల్లా అధ్యక్షులు వి వి శ్రీనివాసరావు పిలుపు**




**విమాడుగుల, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు డిసెంబర్ 31 నుంచి విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా మాడుగులలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం విశాఖపట్నంలో సిఐటియు ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి చారిత్రాత్మక అఖిలభారత మహాసభలను యావన్మంది కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో కార్మికుల సమస్యలపై అకుంఠిత దీక్షతో పోరాడుతున్న సిఐటియు మహాసభలు ఈ ప్రాంతంలో జరగటం ఈ ప్రాంత పోరాటాలకే వెన్నుదన్నుగా నిలుస్తాయని అన్నారు. అనకాపల్లి జిల్లాలో కార్మిక హక్కులకై , ఉద్యోగ భద్రతకై సిఐటియు పోరాడుతుందన్నారు. స్కీం వర్కర్ల సమస్యలపై కనీస వేతనాల అమలకై అసంఘటితరంగ కార్మికులకు సిఐటియు ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. 2026 జనవరి 4న విశాఖపట్నంలో లక్షలాది మందితోజరుగు కార్మిక ప్రదర్శన, బహిరంగ సభలో కార్మికులశితా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు సిఐటియు అఖిలభారత నాయకులు పాల్గొన్నారన్నారు. నాలుగో తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి టౌన్ కొత్త రోడ్డు వద్ద గల మున్సిపల్ స్టేడియం వరకు భారీ కార్మిక ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్లి భవాని, ఇ. నరసింహమూర్తి, బత్తుల గంగాభవాని, గొల్లారి జగదీశ్వరీ, సుంకరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయణ విశిష్టత పై పరీక్షలు

**– పాల్గొన్న 1100 మంది విద్యార్థులు**



**నరసన్నపేట, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** విద్యా వికాససేవా సమితి ఆధ్వర్యంలో నరసన్నపేట మండలంలోని 7 పాఠశాలలలో శుక్రవారం రామాయణం విశిష్టత అనే అంశంపై విద్యార్థులకు అవగాహన పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో సుమారు మొత్తం 1100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విద్యార్థులకు పరీక్షలు అనంతరం వారికి ప్రోత్సాహక కరపత్రాలు అందించడం జరిగింది. రామాయణం యొక్క విశిష్టత విద్యార్థులకు తెలియజేయడం నేటి తరానికి రామాయణ ఉపయోగం పరిచయం చేయడం ముఖ్య ఉద్దేశ్యముగా ఈ పరీక్షలు నిర్వహించారు. నేటి జీవితంలో రామాయణ ఉపయోగ విశేషాలు, రామాయణ విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులకు అర్థం అయ్యేటట్టు గతంలో రామాయణం సంబంధించిన పుస్తకాలు విద్యా వికాస సేవా సమితి ఆధ్వర్యంలో అందజేశారు. విద్యార్థులు అవగతం చేసుకున్న అంశాలపై శుక్రవారం ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులు ప్రశంసా పత్రాలు అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యా వికాస సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అరకులోయలో మోటారు బైక్ ర్యాలీ



**అరకులోయ, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు,ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మోటారు బైక్ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. అరకులోయ మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాలతో వారపు సంత రోజు భారీ ర్యాలీ నిర్వహించి మహాసభలను విజయవంతం చేయాలని ప్రచారం చేశారు. అదేవిధంగా విశాఖ మహా నగరంలో వచ్చే నెల4వ తేదీన నిర్వహించే బహిరంగ సభకు వేలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు కోశాధికారి పోతురాజు ఆధ్వర్యంలో మోటారు బైక్ ర్యాలీ జరిగింది. స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా మండల రెవిన్యూ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర కొద్దిసేపు మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు జీతభత్యాలు పెంచడం లేదని,జీవితాంతం పనులు చేసిన పర్మినెంట్ చేయడం లేదని విమర్శించారు. బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాటం చేసి సాధించుకున్న హక్కులను కార్మికులు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. కార్మికుల పొట్ట కొట్టే లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక వర్గం తప్పనిసరిగా మహాసభకు హాజరై విజయవంతం చేయాలని కిల్లో.సురేంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శి జె.భగత్ రాం, సిపిఎం పార్టీ మండల నాయకులు కిండంగి. రామారావు ,కిల్లో.జగన్నాథం, బురిడి.ధశరథ్,రాజు,కె.అర్జున్, డొంబు,వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా అధ్యక్షులను స్థానిక శాసనసభ్యులు బండారును మర్యాదపూర్వ కంగా కలిసిన

**– జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉందూరు దేముడు**



**విమాడుగుల, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** మండలం అనకాపల్లి జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన బత్తుల తాతయ్య బాబును మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తిను మర్యాదపూర్వకంగా కలిసిన అనకాపల్లి జిల్లా టిడిపి పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇటీవల ఎన్నికైన ఉందూరు దేముడు ఈయన గతంలో పొంగలిపాక కు సర్పంచ్ గా ఎంపీటీసీగా కోపరేటివ్ ఉపాధ్యక్షులుగా వి మాడుగుల మండలానికి టిడిపి ప్రధాన కార్యదర్శిగా ఈయన ప్రస్తుతం కింతలి కో ఆపరేటివ్ అధ్యక్షులుగా ఉన్నారు టిడిపి పార్టీకి ఎనలేని సేవలు అందించారు ఈయన సేవలను పార్టీ గుర్తించి జిల్లా పార్టీ ఈయనకు జిల్లా టిడిపి పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు ఈయన మాట్లాడుతూ జిల్లా పార్టీ లో నాకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా అవకాశం కల్పించిన స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కు జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ పార్లమెంటు పరిధిలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి కోసం పార్టీ ఆదేశాలను అనుసరించి పని చేస్తానని నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయన సత్యనారాయణ గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు చిట్టి సత్తిబాబు ప్రధాన కార్యదర్శి కరణం పోతురాజు నీటి సంఘం అధ్యక్షులు బంటు మల్లు నాయుడు పాల సంఘం అధ్యక్షులు నాయన జోగినాయుడు ఉపసర్పంచ్ కోరుకొండ శ్రీనివాసరావు పి శివరాంపురం గ్రామ పెద్దలు ఎర్ర సత్యం స్కూల్ కమిటీ అధ్యక్షులు దంట్ల రవి విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మునసాల నాగేశ్వరరావు అలవ ల అప్పారావు వెలుగు వివోఏ పచ్చి కోర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగ సంఘటనపై విచారించాలి

**: సిపిఎం నేతల డిమాండ్**




**అరకులోయ, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని బస్కీ పంచాయతీ నిధుల దుర్వినియోగ సంఘటనపై వెంటనే విచారణ చేపట్టాలని సిపిఎం పార్టీ మండల సీనియర్ నాయకులు కిండంగి.రామారావు,బురిడి.దశరథ్ డిమాండ్ చేశారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం నాయకులు మాట్లాడారు. బస్కీ పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ పాడి. రమేష్ అభివృద్ధి పేరిట బస్కీ పంచాయితీకి చెందిన 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం చేసిన సంఘటనపై సమగ్రంగా విచారణ చేపట్టి నిజ నిజాలు తేల్చాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 5వ తేదీ శుక్రవారం పాడేరులో నిర్వహించిన స్పందన మీ కోసం కార్యక్రమంలో సిపిఎం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్టు వారు తెలిపారు. తమ ఫిర్యాదుపై స్పందించిన అల్లూరి సీతారామరాజు జిల్లా పంచాయతీ అధికారులు నిధుల దుర్వినియోగ సంఘటనపై దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు చెప్పారు. అయితే ఇంతవరకు డిపిఓ ఇటువంటి విచారణ చేపట్టలేదని,విచారణకు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఈ సంఘటనపై మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. నిధుల దుర్వినియోగ సంఘటనపై మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి కూడా ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ ఇంతవరకు ఆయన కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు విమర్శించారు. అభివృద్ధి పనుల్లో పనిచేసిన క్లాప్ మిత్రలకు కూలీ సొమ్ములు చెల్లించకుండా నిధులు డ్రా చేసి ప్రజల సొమ్ము స్వాహా చేశారని అన్ని ఆధారాలతో సహా ప్రభుత్వ ఉన్నతాధికారులకు,పాడేరు స్పందనలో ఫిర్యాదు చేసిన ఫలితం కనిపించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ అధికారుల నిర్లక్ష్యంపై పంచాయతీరాజ్ కమిషనర్ కి ఫిర్యాదు చేయాలని నిర్ణయం తీసుకున్నామని, ఈ సంఘటనపై న్యాయం చేయాలని కోరుతూ ఆందోళనకు రంగం సిద్ధం చేసినట్టు కిండంగి.రామారావు, బురిడి.దశరథ్ తెలిపారు. సుమారు 31లక్షల రూపాయలకు పైచిలుకు ప్రజా నిధులు దుర్వినియోగం జరిగిందని, ప్రభుత్వం అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులను సర్పంచ్ ఇష్టారాజ్యంగా ఏకపక్ష నిర్ణయంతో నిధులు డ్రా చేసి స్వాహా చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో సిపిఎం,గిరిజన సంఘం నాయకులు కిల్లో. అర్జున్,సమర్ధి.డొంబు,వంతల. ప్రసాద్ పాల్గొన్నారు.

## పురపాలక సంఘ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

**: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం లో గల అన్ని వార్డులను సమాన ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. ఈ మేరకు పురపాల సంఘ పరిధి 20 వ వార్డు శివాజీ నగర్ లో అవసరమయ్యే మౌలిక సదుపాయాల కల్పనకు వీధి రోడ్లు,కాలువలు నిర్మాణాలకు ప్రతిపాదనలు తయారు చేసేందుకు గాను మున్సిపల్ కమిషనర్ ఇ.శ్రీనివాసులు తమ సిబ్బందితో శుక్రవారం పర్యటించారు. కార్యక్రమంలో పురపాలక సంఘం ఇంజనీరింగ్ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అప్పలరాజు అరెస్టుపై మూడవరోజునిరసనలు



**నక్కపల్లి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** సీపీఎం జిల్లా నాయకుడు ఎం.అప్పలరాజును అక్రమంగా అరెస్టు చేసినందుకు నక్కపల్లి మండలం రాజయ్య పేటలో మత్స్యకారులు చేపట్టిన నిరసనలు శుక్రవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఆయనపై పెట్టిన పీడీ యాక్టు ఉపసంహరించుకుని వెంటనే విడుదల చేయాలని పంచాయతీ 10వ వార్డు మెంబర్ మహేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు కాళ్ళ దేముడు,బొంది నూకమ్మ, జి.స్వామి, ఎం.కాశి, సిహెచ్.రాజు, ఎం.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ప్రధాన కార్యదర్శిగా ధర్మార్జునారెడ్డి

**సంతబొమ్మాళి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కి సంబంధించి టెక్కలి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా సంతబొమ్మాళి మండలం మాజీ ఎంపీపీ చిదపాన ధర్మార్జున రెడ్డి నియామకమయ్యారు. ఈయన సతీమణి చిదపాన భారతి ఎంపీపీగా పదవి బాధ్యతలు ఒకసారి చేపట్టుగా, రెండవసారి ధర్మార్జునా రెడ్డి చేపట్టారు. తనను ప్రధాన కార్యదర్శిగా నియంకానికి కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈయన నియామకం పట్ల మండలంలో గల పరువులు టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన అనపాన



**మెలియాపుట్టి, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు మెలియాపుట్టి మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే ఎంజీఆర్ కు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనకు టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ (కార్యనిర్వాహక కార్యదర్శిగా) నియమించినందుకు ఎమ్మెల్యేకు ఆయన దుస్సాల్వతో ఘనంగా సత్కరించి మెమోటోను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే తనయుడు సాయి గణేష్ కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనకు మెమోటోను అందజేశారు. తాను ఎమ్మెల్యే ఎంజీఆర్ సూచనలు మేరకు టిడిపి బలోపేతానికి పనిచేస్తానన్నారు. ఆయనతోపాటు పెద్ద పద్మాపురం సర్పంచ్ తనయుడు మాలతి శ్రీధర్, సవలాపురం ఎల్లమ్మ నాయుడు, దుక్క శంకర రెడ్డి ,గాలి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో హత్య కేసు 48 గంటల్లో చేదించారు

### - 7 మంది అరెస్టు



**పరవాడ డిసెంబర్ 26, మేజర్ న్యూస్:** స్థానిక పోలీసులు కొన్ని గంటల క్రితం జరిగిన హత్య కేసును రికార్డు సమయంలోనే ఛేదించి, నేరానికి సంబంధించిన ఏడుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు. పోలీసుస్టేషను పరిధిలోని లంకెలపాలెం, శ్రీరామనగర్ కాలనీ ప్రాంతంలో డిసెంబరు 23 రాత్రి, 24 తెల్లవారు మధ్యలో ఈగల వెంకునాయుడు (39) అనే వ్యక్తిని కొట్టి చంపిన సంఘటన వెలుగులోకి వచ్చింది. అతను కూర్మన్నపాలెంలోని 'ఎస్థెటిక్ జిమ్'లో ట్రెయినర్గా పనిచేసేవాడు. డిసెంబరు 24 ఉదయం నాయక నగర్ పార్కులో తన భర్త మ ృతి చెంది ఉన్నాడని భార్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. తన భర్త మ ృతికి కారణం అంటూ ఆమె దాసరి తేజస్వి (తేజ) పై అనుమానం వ్యక్తం చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి త్వరిత విచారణ, అనకాపల్లిజిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా (ఐపీఎస్), పరవాడ డీఎస్పీ విష? స్వరూప్ ల నేత ృత్వంలో, పరవాడ సీఐ ఆర్. మల్లికార్జున రావు ఈ కేసు విచారణ చేపట్టారు. సాక్షులను విచారించడం, నేర స్థలాన్ని పరిశీలించడం, సీసీటీవీ ఫుటేజ్, మొబైల్ కాల్ డేటా విశ్లేషించడం ద్వారా సంగతులు బయటపడ్డాయి. ఫలితంగా ఈ రోజు మధ్యాహ్నం 12:00 గంటల సమయంలో ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. హత్యకు వెనుక కారణాలు ప్రాథమిక విచారణలోతేజ మరియు మ ృతునికి మధ్య వ్యక్తిగత వైరం ఉందని తెలిసింది. మ ృతుడు తేజకు సంబంధించిన ఒక వ్యభిచార వ్యాపార విషయంలో సహకరించకపోవడం, ఇతరులకు మద్దతు ఇవ్వడం వల్ల తేజకు అతనిపై కక్ష పెరిగింది. అలాగే తేజ అనుచరుడైన ఎ-2 కనాటి దేముడు నాయుడు మ ృతుడిని తరచూ కొట్టడం, తిట్టడం, డబ్బు బలవంతంగా తీసుకోవడం, అవమానకరమైన పనులు చేయమనడం వల్ల కూడా శత ృత్వం పెరిగింది. తేజ, దేముడు నాయుడు మరియు మరికొందరితో మ ృతుడికి సామూహిక శత ృత్వం ఏర్పడింది. దీంతో పథకం ప్రకారం డిసెంబరు23 రాత్రి నిందితులందరూ దువ్వాడలోని ఒక వైన్ షాప్ వద్ద కలిసి మ ృతుడిని హత్య చేయాలనే ఉద్దేశంతో పథకం రూపొందించుకున్నారు. పథకం ప్రకారం, ప్రధాన నిందితుడు తేజ మ ృతుడు వెంకునాయుడు మొబైల్కు ఫోన్ చేసి అర్ధరాత్రి సమయంలో ఇంటి బయటకు పిలిచాడు. అక్కడ వేచి ఉన్న నిందితులు ముందుగానే తెప్పించుకున్న పెద్ద బైండరాయితో అతని ముఖం, తలపై పలుమార్లు కొట్టి హత్య చేశారు. ఎ-1 దాసరి తేజస్వి అలియాస్ తేజ: ప్రధాన కుట్రదారుబీ హత్య పథకం రూపొందించి, మ ృతుడిని ఫోన్ చేసి బయటకు పిలిచాడు. ఎ-2 కనాటి దేముడు నాయుడు: కుట్రలో చురుకైన పాత్రబీ నేర స్థలంలో నేరుగా దాడిలో పాల్గొన్నాడు ఎ-3 గొల్లు దినేష్ కుమార్: నేరం జరిగే సమయంలో నేరుగా దాడిలో సహకరించాడు. ఎ-4 చింతాడ సూర్య ప్రకాష్: కుట్రకు ఆర్థిక, లాజిస్టిక్ మద్దతు ఇచ్చాడు. ఎ-5 గుడె జాన్ ప్రసాంత్ కుమార్: నేర స్థలం సమీపంలో ఉండి, నిందితులు తప్పించుకుపోవడానికి సహాయం చేశాడు. ఎ-6 అద్దురి దాసు: నేరం తర్వాత నిందితులు పోలీసుల నుండి తప్పించుకుపోవడానికి ఆటో ద్వారా సహాయం చేశాడు. ఎ-7 గిందెటి వంశీ: తప్పించుకుపోవడంలో భాగంగా ఆటో సహాయం అందించాడు జిల్లాఎస్పీ హర్షిత సిన్హా "ఈ హత్య కేసులో నేరం జరిగిన 48 గంటల లోపే నిందితులను అరెస్టు చేసిన పరవాడ పోలీస్ బ ృందం అభినందనీయులు. ఫోరెన్సిక్ సాక్ష్యాలను, టెక్నాలజీని ప్రభావంగా ఉపయోగించి కేసు ఛేదించారు" అని చెప్పారు. సీఐ మల్లికార్జున రావు "ఈ కేసు ఎలాంటి వ్యక్తిగత వైరం కారణంగాను, చిన్న పోకడలు హింసాత్మకంగా మారే అవకాశం ఉన్నాయని తెలియచేస్తుంది. నిందితులను కోర్టుకు హాజరు చేస్తాము" అని తెలిపారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### - కాశీబుగ్గ డి.ఎస్.పి. షేక్ షహబాజ్ అహ్మద్

### - కాశీబుగ్గ డిఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరణ



**పలాస, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో ఎక్కువగా ఒడిస్సా సరిహద్దులు ఉండడం వల్ల గంజాయి అక్రమ రవాణాకు ఎక్కువుగా అవకాశాలు ఉన్నాయని,గంజాయి అక్రమ రవాణా చేస్తే శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని కాశీబుగ్గ డిఎస్పీ షేక్ షహబాజ్ అహ్మద్ హెచ్చరించారు. కాశీబుగ్గ డిఎస్పీగా శుక్రవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తాను గతంలో పాడేరు డిఎస్పీగా విధులు నిర్వహించానని,కాశీబుగ్గ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు.డివిజన్ పరిధిలో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని,జిల్లా ఎస్పీ, స్థానిక సిఐలు,ఎస్ఐ లు సహకారంతో శాంతిభద్రతలు కాపాడే విదంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇచ్ఛాపురం నుంచి కాశీబుగ్గ వరకు నేషనల్ హైవే ఉందని అందువల్ల రోడ్డు భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.చోరీ కేసులు కూడా ఈ ప్రాంతంలో ఎక్కువుగా జరుగుతున్నట్లు తెలుస్తుందని ఎక్కడికక్కడ సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి చోరీలు నివారణకు చర్యలు చేపడతామన్నారు.మహిళలు భద్రత కోసం నారీశక్తి వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని దీనిని మరింత విస్తృతం చేస్తామన్నారు.సబ్ డివిజన్ పరిధిలో రౌడీషీటర్లు,అనుమానితులపై ప్రత్యేక దృష్టి సారించి వారి కదలికలను గుర్తించి ఎటువంటి నేరాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.కాశీబుగ్గ డిఎస్పీగా తనకు బాధ్యతలు అప్పగించిన డిజిపి,డిఐజి,జిల్లా ఎస్.పి.లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన



**జలుమూరు, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** స్థానిక కేజీబీవీ పాఠశాలో విద్యార్థినీలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ ఏ యశోద శుక్రవారం తెలిపారు. ముఖ్యఅతిథిగా నరసన్నపేట టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన విచ్చేశారు. ఆమె మాట్లాడుతూ పిల్లలకు వారి యొక్క విధులు రైట్ టు ఎడ్యుకేషన్, చైల్డ్ లేబర్, చట్టరీత్యా బాల్యవివాహాలు నేరం, పిల్లలకు గుడ్డు టచ్- బ్యాడ్ టచ్ మొదలగు చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఎంపీడీవో బి చిన్నమ్మడు మండల విద్యాశాఖ అధికారి మీ మాధవరావు మాట్లాడుతూ చట్టనిచ్చే బాల్యవివాహాలను నేరము ఆడవారికి 18, మగవారికి 21 సంవత్సరంలు పూర్తిగా కాకుండా వివాహము జరిగినట్లయితే రెండు సంవత్సరములు జైలు శిక్ష, జరిమానా ఉన్నాయని తెలిపారు. వన్ స్టాప్ సెంటర్ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలను చదివిద్దాం- ఆడపిల్లలను రక్షిద్దాం అనే విషయంపై బగ్గు అర్చన విద్యార్థినీలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు,ఎక్స్ సర్పంచి మునుకోటి దామోదర్ రావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డైరీ - పలాస



**పలాస, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** పలాస శాసనసభ్యులు గౌతు శిరీష శనివారం కార్యక్రమాల వివరాలు.ఉదయం 9.30 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పలాస ఇందిరా చౌక్ నుండి కాశీబుగ్గ రైల్వే గ్రౌండ్ వరకు జరిగే "డ్రగ్స్ వద్దు బ్రో" - "ఆరోగ్యమే ముద్దు బ్రో" "అభ్యుదయం సైకిల్ యాత్ర" కార్యక్రమంలో పాల్గొంటారు.

## డ్రగ్స్ లేని సమాజ నిర్మాణం కావాలి

**– దేశానికి వెన్నెముక యువతరం – మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి – ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్**



**పలాస, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** రాష్ట్రం డ్రగ్స్ లేని సమాజ నిర్మాణం కావాలని,దేశానికి వెన్నెముక యువతరం అని,మత్తు పదార్థాలకు వారు దూరంగా ఉండాలని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు కోరారు.జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు అభ్యుదయం సైకిల్ యాత్ర పలాస నియోజకవర్గం లోనికి ప్రవేశించిన సందర్భంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు వజ్రపుకొత్తూరు మండలం పూండి సాయి వినీత్ ప్రైవేటు కళాశాల క్రీడా మైదానంలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన యువత నేడు మత్తు పదార్థాలకు బానిసగా మారి ఈ దేశ భవిష్యత్తును తిరుగమనంలోకి మార్చవద్దని కోరారు.క్షణిక ఆనందం కోసం వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాజకీయాల కతీతంగా డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగంపై యుద్ధం చేస్తోందని అందుకు ప్రతి ఒక్కరు పోలీసు వారికి అండగా నిలిచి మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా అభ్యుదయం సైకిల్ యాత్ర చేస్తున్న పోలీసు మిత్రులకు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విఠల్ రావు,పలాస ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వర రావు,తెదేపా జిల్లా స్పోక్స్ పర్సన్ దువ్వాడ హేంబాబు చౌదరి, వజ్రపుకొత్తూరు మండల నాయకులు కర్ని రమణ,బుల్లోజు శశిభూషణ్ తో పాటు డాక్టర్ లీలా కుమారి,పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు,వజ్రపుకొత్తూరు, మందస ఎస్సైలు,పోలీసు సిబ్బంది, విద్యార్థులు,స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా విభాగం ఆధ్వర్యంలో చైతన్య పుట్టినరోజు వేడుకలు



**నరసన్నపేట, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని మహిళా విభాగము ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఆలయాల్లో వైయస్సార్సీపి మహిళ విభాగం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరము వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, కేక్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలోపుట్టా ఆదిలక్ష్మి, జిల్లా అంగన్వాడీ అధ్యక్షులు సవర శైలజ,జిల్లా కార్యదర్శి మహిళ విభాగం.శ్రీమతి పాగోటి ధనలక్ష్మి,జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జి.వెంకటరమణి , నాలుగు మండలాల మహిళ అధ్యక్షులు అంపోలు సునీత,కైబాడ వాణి, తర్ర మాధవి ఇతర సభ్యులు పాల్గొన్నారు. నాలుగు మండలాల్లోని అన్ని గ్రామాలలో సాయంత్రం పెద్ద ఎత్తున చైతన్య బర్త్డే వేడుకలు నిర్వహించారు. కేకులు కట్ చేసి సందడి చేశారు. నియోజకవర్గమంతా పండగ వాతావరణం నెలకొంది.

## ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరం

**– 43 పశువులకు చికిత్స**



**కోటబొమ్మాళి, డిసెంబరు 26, మేజర్‌న్యూస్:** పశుగణాభివృద్ధి సంఘం, రిలయెన్స్ ఫౌండేషన్ సౌజన్యముతో తిలారు పశు వైద్యాధికారి అధ్యక్షతన డా.మెండ ప్రజ్ఞ చెఎతన్య ఆధ్వర్యంలో అక్కయ్యవలస గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నిమ్మాడ పశు వైద్యాధికారి డా.లఖినేని కిరణ్ కుమార్, పశుగణాభివృద్ధి సంఘం పశు వైద్యాధికారి డా.పేడాడ పద్మావతి ఆధ్వర్యంలో 24 దూడలకు నట్టల నివారణ మందులు, 43 పశువులలో గర్భకోశవ్యాధులకు చికిత్సను అందించడం జరిగింది. 600 గొర్రెలు, మేకలకు గొర్రెలకు నట్టల మందులు, లివర్ టానిక్ మందులు, చిన్న పిల్లలకు దగ్గులకు, పారుడుకు మందులు ఇవ్వడం జరిగినది, అలాగే 124 పశువులకు గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. అలాగే ఇంటాస్, డాక్టర్స్ వెట్, జెనెక్స్ వంటి మందుల కంపెనీల నుండి ప్రతినిధులు వచ్చి ఉచితంగా పాడి రైతులకు మందులను అందజేశారు. కిరణ్ కుమార్ మాట్లాడుతూలేగ దూడలు పెంపకం వాటి ప్రాముఖ్యతను పాడి రైతులను వివరించారు. నేటి లేగ దూడలే రేపటి పాడి పశువులుగా ఎదిగే పద్ధతిని వివరించారు. దూడలకు క్రమపద్ధతిలో నట్టల నివారణ మందులు వేయడం, వాటి పెంపకం, పశువుల గర్భస్థ వ్యాధి నివారణ చర్యలు గురించి, పాల ఉత్పత్తిని పెంచడం వంటివి రైతులకు తెలియజేశారు. కృత్రిమ గర్భధారణలో భాగంగా ఆడ దూడలు పుట్టు వీర్య నాళికలు ప్రతీ రైతు భరోసాలో అందుబాటులో ఉన్నాయని, 1800 రూపాయలు విలువ చేసే ఈ వీర్య నాళిక కేవలం 150 రూపాయలకే రైతుకు ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు జి. తిరుమలరావు, బి. లక్ష్మణరావులు, ప్రజాప్రతినిధుల ఇట్రాజుల అసిరితాత, కర్రెన్న, సోములు, భాస్కరరావు, సింహాలు, గంగులు, సూర్యనారాయణ, ఆనంద్, గడ్డెన్న మరియు పాడి రైతులు మొదలగు హాజరయ్యారు. పాల్గొన్నారు. ఫోటో: 2. పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్.

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సింహాద్రమ్మ

**– తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిగా నియామకం**



**కోటబొమ్మాళి, డిసెంబరు 26, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిగా కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రమ్మను నియమించడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని నిమ్మాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. సింహాద్రమ్మను మంత్రి శాలువాతో సత్కరించి, అప్పగించిన పదవితో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి సూచించారు. సింహాద్రమ్మతోపాటు రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, మండల టిడిపి అధ్యక్షుడు బోయిన రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ ఎస్. రాంకుమార్ తదితరులు ఉన్నారు.

## పాతపట్నంలో వివేకనంద ఆటో యూనియన్ బాడీ మీటింగ్



**పాతపట్నం, డిసెంబరు 26, మేజర్‌న్యూస్:**పాతపట్నం పట్టణంలోని అక్షర స్కూల్ ఎదుట వివేకనంద ఆటో యూనియన్ బాడీ మీటింగ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ మండల అధ్యక్షులు ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి తీసుకువస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో పాతపట్నం ఆటో యూనియన్ ప్రెసిడెంట్ బి. చంద్రశేఖర్, నాయకులు ఎల్. సతీష్ కుమార్, పి. ప్రకాశరావు తదితరులు పాల్గొని కార్మికుల హక్కులు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## సంక్షోభంలో సాగు – టీడీపీ నిర్లక్ష్యానికి ఇది నిలువుటద్దం

**– సాగు భారమై.. బతుకు భయమై.. కుదేలవుతున్న వ్యవసాయం!**




**పాతపట్నం, డిసెంబరు 26, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వ పాలనలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలక్షేపం చేస్తున్నారని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదు. రైతుల సమస్యలను పరిష్కరించడం చేతగాక, ప్రజల దృష్టిని మళ్లించేందుకు చంద్రబాబు ఎప్పుడూ కుట్రలు, డైవర్షన్ రాజకీయాలే చేస్తున్నారని మండిపడ్డారు.“వ్యవసాయం దండగ“ అన్న తన పాత నైజాన్ని చంద్రబాబు మరోసారి రుజువు చేసుకుంటున్నారని, ఆయన హయాంలో రైతులు ఎప్పుడూ ఇబ్బందుల పాలవుతూనే ఉన్నారని విమర్శించారు. నమ్మించి వంచించడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య అని ధ్వజమెత్తారు.పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర రాక, ప్రభుత్వ సహాయం అందక రాష్ట్రంలో రైతు ఆత్మహత్యల పరంపర కొనసాగుతుండటం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 62 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు.ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, తుఫాన్ల వల్ల నష్టపోయిన రైతులకు నేటికీ నష్టపరిహారం అందలేదని గుర్తు చేశారు. ఒకపక్క ప్రకృతి వైపరీత్యాలు, మరోపక్క ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నా.. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వెల్లువెత్తుతోందన్నారు.

# సిపి ఆకస్మిక తనిఖీలు..

- మూడు పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన సిపి
- పోలీసు సిబ్బంది పని తీరు పరిశీలన
- సిపి ఏ నిర్ణయం తీసుకుంటారో అని సిబ్బంది ఆందోళన






**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి దూకుడు కొనసాగుతుంది. ఆయన తీసుకుంటున్న నిర?యాలు కొందరు అధికారులకు ప్రాణ సంకటంగా మారింది. సిపి ఎప్పుడు ఏ విషయానికి ఎలా స్పందిస్తారో అనే ఆందోళన మొదలైంది. విశాఖ పోలీసు శాఖను ప్రక్షాళన చేసే దిశగా సిపి అడుగులు వేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసు సిబ్బంది ద ృష్టి సారించి పని చేయాల్సిన ఆవశ్యకత ఉందని సిపి చాలాసార్లు నొక్కి చెప్పారు. విధి నిర్వహణలో అలసత్వం



వహించకుండా, అవినీతికి పాల్పడకుండా, క్రమశిక్షణ పనిచేయాలని సూచించారు. హద్దు మీరి వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పు అని సిపి ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే కొందరు పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవడం జరిగింది. సిపి కి పోలీస్ స్టేషన్ కేనా వెళ్తున్నారంటే అక్కడ పని చేసే సిబ్బంది ఏమవుతుందో అని భయపడుతున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో నగరంలో లా అండ్ ఆర్డర్ అదుపులో ఉంచుతూ నగరం మొత్తం ప్రశాంతముగా ఉండేలా నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల లో రెండవ విడత ఇన్ స్పెక్షన్ చేపట్టడం జరిగింది.పోలీసు స్టేషన్ పరిసరాలను సందర్శించిన సీపీ అధికారులు, సిబ్బంది విధులను సమీక్షించి, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులు అన్నీ సక్రమముగా ఉన్నదీ లేనిదీ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు. రాత్రి సమయంలో కూడా సిపి పోలీసుల పనితీరును పరిశీలించేందుకు ఆకస్మికంగా పోలీస్ స్టేషన్లకు వెళ్తూ ఉండటం ఆయా స్టేషన్లలో పనిచేసే సిబ్బందికి మాత్రం ఇది ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఈ సందరరేగా సిపి ద ృష్టిలో ఏ సమస్య వచ్చినా ఆయన తీసుకునే నిర?యం ఎలా ఉంటుందో అందరికీ తెలుసు. అందుకే పోలీసు సిబ్బంది సిపి తమ పోలీస్ స్టేషన్కు వస్తున్నారంటే భయపడే



పరిస్థితులు ఏర్పడ్డాయి. శుక్రవారం రాత్రి మాత్రం వన్ టౌన్ పోలీస్ స్టేషన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్, ఎం.వి.పి పోలీస్ స్టేషన్లను ఆయన ఆకస్మికంగా సందర్శించి స్టేషన్కు సంబంధించిన పూర్తి వివరాలను సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి పెండింగ్ కేసులు లేకుండా సత్వరమే వాటిని పరిష్కరించాలని సిపి తెలియజేసినట్లు తెలుస్తుంది. అలాగే శాంతి భద్రతల విషయంలో పోలీసులు తగు జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉంటూ నేరాల నియంత్రణకు క ృషి చేయాలని, విశాఖ ప్రశాంత వాతావరణ నెలకొన్న విధంగా ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సిపి పేర్కొన్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో డి.సి.పి-1 మణికంఠ చెందోలు పాటుగా ఈస్ట్ ఏ.సి.పి, స్టేషన్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# బ్లడ్ క్యాంపు విజయవంతం

**ఆనందపురం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** శొంత్యాం లో గల నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( ఎన్ ఎస్ ఆర్ ఐ టి ) కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్, ఎన్. టీ.ఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 26, వ తేదీన (శుక్రవారం) బ్లడ్ క్యాంపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సీ. ఏం.వో మాట్లాడుతు ఒక వ్యక్తి రక్తదానం అనేది ముగ్గురు వ్యక్తులకు ప్రాణదానం చేయడానికి ఉపయోగపడుతుంది అని విద్యార్థులకు తెలియ జేశారు మరియు రక్త దానంచేసిన వాళ్ళను అభినందించారు. 95 యూనిట్స్ బ్లడ్ ను స్టూడెంట్స్ %డ% స్టాఫ్ డొనేట్ చేయడం జరిగింది. కళాశాల యాజమాన్యం , ఎస్ శంభు ప్రసాద్( ప్రిన్సిపల్), డాక్టర్.సుబ్బరాజు(సి. ఏమ్. ఓ), ఎన్ ఎస్ ఎస్ పి ఓ హరగోపాల్ మరియు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ మరియు స్టూడెంట్ వాలంటీర్స్ ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యల పరిష్కార వేదికలో గంటా



**పద్మనాభం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ప్రజాసమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున ప్రజలు హాజరై వినతి పత్రాలు అందజేశారు. రెవిన్యూ, పెన్షన్లు, ఇళ్ల పట్టాలు తదితర అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ప్రతి ఫిర్యాదు సమాచారాన్ని ఎమ్మెల్యే తె ల ు స ు క ు న్నా ర ు . ఆమోదయోగ్యమైన ఫిర్యాదులు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మరీ ముఖ్యంగా పెంట గ్రామం లో ఒకే



కుటుంబానికి చెందినటువంటి కరిమిరెడ్డి సింహాచలం(47), కరిమిరెడ్డి సాయికుమార్ (27) 2008వ సంవత్సరం నుండి పెన్షన్ తీసుకుంటున్నారు. అయితే సింహాచలం కేజీబీవీ విద్యాలయంలో రూ.13,000 జీతంతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలో 2022వ సంవత్సరం నవంబర్ నెల నుండి అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నారనే కారణంతో సింహాచలం, ఆమె కుమారుడైనటువంటి సాయి కుమార్ కు పెన్షన్ నిలిపివేశారు. ఇదే విషయాన్ని కరిమిరెడ్డి సింహాచలం తన కుమారుడితో పాటు గంటా శ్రీనివాస రావు ని కలిసి, పూర్తిగా 100% అంగవైకల్యంతో ఉన్నటువంటి తన బిడ్డకు, కేజీబీవీ పాఠశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నాననే కారణంతో నాకు పెన్షన్ నిలిపివేశారని చెప్పడంతో, వెంటనే స్పందించిన గంటా 100% అంగవైకల్యం ఇంత స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ఎలా పెన్షన్ నిలిపివేస్తారని, వీళ్ల పెన్షన్ కు ఉన్న అడ్డంకులను తొలగించి, వీలైనంత త్వరగా పెన్షన్ ను పునరుద్ధించాలని అధికారులను గంటా ఆదేశించారు. అంతేకాకుండా కృష్ణాపురం పంచాయతీ లో ఇసుక అక్రమ వ్యాపారానికి సహకరించటం లేదనే కారణంతో, పంచాయతీలో అభివృద్ధి పనులకు తీర్మానం చేయడానికి సహకరించటం లేదని పంచాయతీ వైస్ ప్రెసిడెంట్, కొంతమంది వార్డు నెంబర్ లపై కృష్ణాపురం సర్పంచ్ మొకర లక్ష్మీ భవానీ గంటాకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన గంటా పంచాయతీ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న వైస్ ప్రెసిడెంట్,వార్డు నెంబర్ లపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### అంగన్ వాడీ వర్కర్లకు సెల్ ఫోన్లు

మండలంలోని 60 మంది అంగన్ వాడీ వర్కర్లకు సెల్ ఫోన్లను ఎమ్మెల్యే శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు. గతంలో అందించిన 4 జీ ఫోన్లు సరిగా పని చేయక పోవడంతో తాజాగా 5 జీ ఫోన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీదేవి పాల్గొన్నారు.

### ఎం.ఎస్.ఎం.ఈ. పార్కును సందర్శించిన గంటా

ఎం.ఎస్.ఎం.ఈ. పార్కును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. మౌలిక సౌకర్యాల కల్పన పనులు వేగంగా జరగాలని ఆదేశించారు. శంకుస్థాపన చేసి ఆర్నెల్లు పూర్తవుతున్నా ఆశించిన స్థాయిలో పనుల పురోగతి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ సరఫరా వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనకు 3 - 4 నెలలు పడుతుందని ఏపీఐసీసీ ప్రతినిధులు తెలియజేశారు. ఇప్పటికే ఆలస్యమైనదున,యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని గంటా చెప్పారు.ఎం.ఎస్.ఎం.ఈ పార్కు శిలాఫలకాన్ని ధ్వంసం చేసినటువంటి వ్యక్తులు, ఏ స్థాయిలో ఉన్నప్పటికీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను గంటా ఆదేశించారు. జోనల్ మేనేజర్ సహా సంబంధిత అధికారులతో సమావేశమై త్వరితగతిన పార్కు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. పద్మనాభం తహశీల్దార్ కాకర ఆనందరావు, ఇంచార్జి ఎంపీడీఓ నగేష్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, మజ్జి నందీష్, కంటుబోతు లక్ష్మీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే గంటాను కలిసిన

## జోన్ టూ జోనల్ కమిషనర్



**మధురవాడ, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** మధురవాడ జివిఎంసి టూ జోనల్ కమిషనర్ గా నియమితులైన వి. అయ్యప్ప నాయుడు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను ఎంవీపీ కాలనీలోని ఆయన నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ స్థానంలో పని చేసిన కనక మహాలక్ష్మి గత నెలలో పదవీ విరమణ చేయడంతో భీమిలి జోనల్ కమిషనర్ గా ఉన్న అయ్యప్ప నాయుడికి ఇంచార్జ్ గా అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. అయ్యప్ప నాయుడిని మధురవాడ జోనల్ కమిషనర్ గా నియమిస్తూ పురపాలక శాఖ నుంచి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వేగంగా అభివ ృద్ధి చెందుతున్న మధురవాడ ప్రాంతంలో సమస్యల పరిష్కారం ద్వారా ప్రజలకు చేరువ కావాలని జోనల్ కమిషనర్ కు గంటా సూచించారు. ప్రజా సమస్యల పై ఎటువంటి రాజీ లేకుండా ప్రతి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే గంటా జోనల్ కమిషనర్ ను కోరారు. విధి నిర్వహణలో ప్రజల కు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు.

## హిందూ సమ్మేళనం సభకు కె రామరాజు ఆర్థిక సహాయం



**పద్మనాభం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ లో పద్మనాభం మండల టీడీపీ క్లస్టర్ వన్ ఇన్చార్జి కుచ్చర్లపాటి రామరాజు ఆర్ఎస్ఎస్ సంస్థ స్థాపించి 100 సంవత్సరాల అయిన సందరరేగా, ఆ సంస్థ లింగన్నపేటలో నిర్వహించనున్న భారీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మరియు అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయంగా రూ.50,000 లను రామరాజు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పాండ్రంగి పిఏసిఎస్ చైర్మన్ బర్నాల శ్రీనివాసరావు, జనసేన విశాఖ జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ వి బి నాయుడు, మహంతి శ్రీనివాస్, బూర్లే చిరంజీవి, తీవనాని ఎల్లయ్య, తోగురోతు గిదర్ల, స్థానిక కూటమి నేతలు, ఆర్ఎస్ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి రంగా విగ్రహానికి పాలాభిషేకం

### - కాపు నాయకులు సేనాపతి వెంకటేష్, ఏడువాక సన్యాసిరావు



**ఆరిలోవ, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజాసేవకే తన ప్రాణాల సైతం ఫణంగా పెట్టిన మహోన్నతమైన వ్యక్తి వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతిని పురస్కరించుకొని 13 వ వార్డు ,ఆరిలోవ కాలనీ లో ఉన్న రంగా విగ్రహానికి కాపు యువసే అధ్యక్షులు సేనాపతి వెంకటేష్, ఏడువాక సన్యాసిరావు నేత ృత్యంలో విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మోహన రంగా ను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు టిడిపి ఇన్చార్జి రాగతి అచ్యుత రావు, 13వ టిడిపి అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు, ధర్మారావు, కాపు యువసేన అధ్యక్షులు సేనాపతి వెంకటేష్, అన్నం రెడ్డి తిరుపతిరావు, ఎర్ర సైమన్, సబ్బవరం అప్పలనాయుడు, నిమిష కవి ఇమాన్యుల్, కుందిరి కృష?, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ క్రైం రికవరీ మేళా..

● నేరగాళ్ల నుండి కోట్లాది రూపాయల ప్రాపర్టీ రికవరీ ● 53 కేసుల్లో 65 మంది నిందితులు అరెస్టు ● రూ:75,30,000..విలువైన 508 సెల్ ఫోన్లు స్వాధీనం ● బాధితుల కు అప్పగింత ● నవంబర్ నెలల్లో క్రైం రికవరీ చోరీ సొత్తు విలువ రూ.. 1,01,97,550








**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

విశాఖ పోలీసు కమిషనరేట్ పరిధిలో నవంబర్ నెలలో జరిగిన వివిధ కేసులకు సంబంధించి నమోదైన కేసుల్లో రికవరీ మేళా విజయవంతం గా నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో మొత్తం 53 కేసులను పోలీసులు చేధించారు. ఈ కేసులకు సంబంధించిన సొత్తును రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. రికవరీ చేసిన సొత్తులో 355 గ్రాముల బంగారం, 2 కేజీలు 164 గ్రాముల వెండి, రూ. 2,26,320 నగదు, ఐదు మోటార్ సైకిళ్లు ఉన్నాయి. అలాగే, మొత్తం రూ. 75,30,000 విలువైన 509 మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు రికవరీ చేసినట్లు సీపీ తెలిపారు. నేరాల నియంత్రణ, బాధితులకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా విశాఖ నగర పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని ఈ సందర్భంగా సీపీ పేర్కొన్నారు. నగరంలో చోరీలు, మోసాలపై కఠిన చర్యలు తీసుకుంటూ, కోల్పోయిన సొత్తును తిరిగి బాధితులకు అందజేయడంలో విశాఖ పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. అప్రమత్తంగా ఉండాలి..నేరస్థుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించిన దానిని నేరస్తులు తమకు అనుకూలంగా చేసుకుని పలు నేరాలకు పాల్పడతారని పేర్కొన్నారు. అనుమానితుల పట్ల నేరస్తులు పట్ల వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని ఆయన తెలిపారు. ఇటీవల సైబర్ నేరగాళ్లు కూడా రెచ్చిపోతున్నారని చెప్పారు. వారి ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి లేదా 112 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని వెల్లడించారు.

# ప్రజా సేవలో పోలీసులు భాగస్వాములు కావాలి

● చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు నిబద్ధత తో అధికారులు పని చేయాలి
● పోలీసు అంటేనే నిత్యం ప్రజా సేవ
- పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి







**జగదాంబ, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్:** పోలీసులు విధి నిర్వహణతో పాటు సామాజిక సేవలో కూడా భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ మానవసేవే మాధవసేవ అని భావించి ఉన్నంతలో తోటివారికి సహాయం చేయాలని విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన టూటౌన్ లా అండ్ ఆర్డర్, క్రైం, స్టేషన్ లను సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ 01 మణికంఠ చందోలు, ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ కే.లక్ష్మణమూర్తి, ఇంచార్జ్ క్రైం ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, టూటౌన్ సీఐ వీ.వీ.సీ.ఎం.ఎర్రం నాయుడు, ఈస్ట్ సబ్ డివిజన్ క్రైం సీఐ సీహెచ్.రాజుల నాయుడు, సీసీఎస్ సీఐ కోరాడ రామారావు ఇతర అధికారులు, పండితుల వేదమంత్రోచ్చరణల నడుమ పూర్ణ కుంభంతో సీపీ ఘన స్వాగతం పలికారు. అనంతరం సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అలాగే సిబ్బంది పని తీరు పై ఆరా తీశారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, మొక్కలను నాటారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు నిబద్ధత తో పని చేయాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అధికారులకు ఆదేశించారు. సమర్థవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరుగకుండా చూసుకోవాలని, విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కరించాలన్నారు. 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, 33వ వార్డు కార్పొరేటర్ బీశెట్టి వసంత లక్ష్మి, ఇతర ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాలలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, నిరుపేదలకు పండ్లు ఫలాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు సతీష్, మన్మధరావు, లక్ష్మి, సంధ్య, రమేష్, క్రైం ఎస్ఐ నాయుడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.